Bhavani Publication Trust https://prajatheerpudaily.com

# ప్రజాతీర్పు

The people's Verdict

తెలుగు జాతీయ దినపత్రిక

రిపోర్టర్లు కావలెను
అధునాతన సాంకేతికతతో..
ఎప్పటి వార్తలు అప్పుడు అందించేందేందుకు
మీ ముందుకు వచ్చిన
ప్రజా టెలివిజన్
యూట్యూబ్ చానల్‌లో పని చేయుటకు
రిపోర్టర్లు కావలెను. ఎలాంటి టార్గెట్లు ఉండవు.
నిత్యనూతనంగా వార్తలు, లైవ్‌లు అందించడమే మీ పని..
సంప్రదించండి: 8309979541, 9494659622
PRAJA TELEVISION The People's Favour
మా యూట్యూబ్ చానల్‌ను సపోర్ట్ చేయండి 8309979541
ప్రజా టెలివిజన్ తాజా వార్తలు, అప్‌డేట్, లైవ్ ప్రోగ్రామ్‌ల కోసం లైక్, షేర్, సబ్‌స్క్రైబ్

సంపుటి : 26 | సంచిక : 199 | హైదరాబాద్ | శుక్రవారం 12 జూన్ 2026 | పేజీలు : 8 | వెల : రూ. 1/-

Cerculated From : KARIMNGAR, HYDERABAD, WARAGAL, RANGAREDDY, MAHABOOBNAGAR, THIRUPATI, GUNTUR, KURNOOL, ANATAPUR, VISAKAPATNAM, CHENNAI, BANGALOOOR



# వ్యూహం మార్చిన రేవంత్!

తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ప్లాన్ మార్చారు. గత అసెంబ్లీ ఎన్నికల కంటే ముందు నాటి నుంచి నిన్నటి వరకు బీఆర్ఎస్‌ను ముఖ్యంగా ఆ పార్టీ అధినేత కేసీఆర్.. అగ్రనేతలు కేటీఆర్.. హరీశ్‌లపై విమర్శల వర్షం కురిపించిన ఆయన ఇప్పుడు కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డిని టార్గెట్ చేశారు. ఇటీవల ఎక్కడ ఏ సభ జరిగినా.. మీడియాతో ఇష్టాగోష్టిగా మాట్లాడినా తెలంగాణ అభివృద్ధిని కిషన్‌రెడ్డి అడ్డుకుంటున్నారని తీవ్ర ఆరోపణలు చేస్తున్నారు. 'నేను ఢిల్లీ వెళ్లి కేంద్ర ప్రభుత్వం వద్ద అభివృద్ధికి ప్రతిపాదనలు చేస్తే.. నా వెనుకే ఢిల్లీ వెళ్తున్న కిషన్‌రెడ్డి ఏం అవసరం లేద'ంటున్నాడంటూ సంచనాలనికి తెరలేపారు.

## బీఆర్ఎస్ టార్గెట్‌గా మైండ్‌గేమ్

అందుకే.. కిషన్‌రెడ్డిపై విమర్శలు

గులాబీపార్టీ పోటీలో లేదని చెప్పే యత్నం

మూడో స్థానానికి పరిమితం చేయాలనే..

ఒక్కదెబ్బకు 2 పిట్టలు వ్యూహం అమలు

(ప్రజాతీర్పు ప్రతినిధి, హైదరాబాద్)

అయితే, ఇదంతా రేవంత్‌రెడ్డి మైండ్ గేమ్‌గా రాజకీయ పరిశీలకులు భావిస్తున్నారు. తన ప్రధాన ప్రత్యర్థి బీఆర్ఎస్‌ను విమర్శించడం ద్వారా ఆ పార్టీకి మైలేజీ ఇచ్చినట్లు అవుతుందని, రాష్ట్రంలో బీజేపీ.. కాంగ్రెస్ మధ్యే పోటీ ఉందని.. బీఆర్ఎస్‌ది మూడో స్థానం అని చెప్పేందుకు కమలంపై ఫోకస్ పెట్టారని భావిస్తున్నారు. నెక్ట్ టార్గెట్ తెలంగాణ అంటూ ఏకంగా ప్రధాని నరేంద్రమోదీ ట్వీట్ తర్వాత సీఎం రేవంత్‌రెడ్డి వ్యూహం మార్చినట్లు తెలుస్తోంది. శత్రువును కొట్టాలంటే మరో శత్రువు బలం పెంచితే మొదటి శత్రువు బలహీనుడు అవుతాడని సీఎం రేవంత్‌రెడ్డి నమ్ముతున్నారు. తెలంగాణలో రేపు కాంగ్రెస్ అధికారంలోకి రాకుండా అడ్డుకునే బలమున్న పార్టీ బీఆర్ఎస్. అయితే, ఆ పార్టీని టార్గెట్ చేస్తే దాని బలం పెంచినట్లే అవుతుందని సీఎం భావిస్తున్నట్లు సమాచారం. ఈ క్రమంలో తెలంగాణలో బీఆర్ఎస్ లేదని.. అది ఉనికి కోసం పాకులాడుతోందని.. తెలంగాణలో బీజేపీ వర్సెస్ కాంగ్రెస్ యుద్ధం జరుగుతుందన్న భావన కల్పించే లక్ష్యంతో రేవంత్‌రెడ్డి కమలంపై విమర్శలు ఎక్కుపెడుతున్నట్లు సమాచారం. ఈ రెండు పార్టీల

- మిగతా 2వ పేజీలో



# కోల్ గ్యాసిఫికేషన్‌తో రూ.3 లక్షల కోట్ల పెట్టుబడులు

వేలాది ప్రత్యక్ష, పరోక్షఉద్యోగ, ఉపాధి అవకాశాలు...

కోల్ గ్యాసిఫికేషన్ ప్రయాణానికి హైదరాబాద్ ఒక మూలాధారం

రోడ్‌షో టు ప్రమోట్ సర్ఫేస్ కోల్/లిగ్నేట్ గ్యాసిఫికేషన్'లో కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి

హైదరాబాద్, జూన్ 11 (ప్రజాతీర్పు) :

కోల్ గ్యాసిఫికేషన్ ద్వారా ఉత్పత్తి అయ్యే మిథనాల్, అమ్మోనియా, హైడ్రోజన్, ఇతర ఉత్పత్తులకు ఫార్మా రాజధాని హైదరాబాద్ అద్భుతమైన మార్కెట్ అని కేంద్ర బొగ్గు,గనుల శాఖ మంత్రి జి.కిషన్‌రెడ్డి తెలిపారు. 'ఇటీవల ఆమోదం పొందిన రూ.37,500 కోట్ల కోల్ గ్యాసిఫికేషన్ స్కీం, కోల్ గ్యాసిఫికేషన్ ప్రాజెక్టులు మరింత వేగంగా ముందుకు సాగుతాయి. దేశవ్యాప్తంగా

- మిగతా 2వ పేజీలో



# ఏఐపై పట్టుసాధించండి

సైబర్ నేరాలను అరికట్టండి

మాదకద్రవ్యాల పీచమణచండి

ఎల్‌నినోను ఎదుర్కొనేలా సన్నద్ధమవ్వండి

నీతి ఆయోగ్ భేటీలో ప్రధాని దిశానిర్దేశం

న్యూఢిల్లీ: నీతి ఆయోగ్ 11వ పాలకవర్గ సమాశంలో రాష్ట్రాలకు దేశం ఎదుర్కొంటున్న పలు సవాళ్లు, రాబోయే సువర్ణావకాశాలపై ప్రధాని మోదీ దిశానిర్దేశంచేశారు. 28 రాష్ట్రాలు, ఐదు కేంద్ర పాలిత ప్రాంతాల ముఖ్యమంత్రులతో గంటల తరబడి సుదీర్ఘంగా మోదీ సమావేశమై పలు అంశాలపై విస్తృతస్థాయిలో చర్చించి ఫిర్యాదులు, అభిప్రాయాలను స్వీకరించి తగు సూచనలు, సలహాలు ఇచ్చారు. వార్షిక సమావేశంలో 28 రాష్ట్రాల ముఖ్యమంత్రులంతా పాల్గొనడం ఇదే తొలిసారి. ఈ సందర్భంగా సీఎంలనుద్దేశించి ఆయా రాష్ట్రాల్లో చేపట్టాల్సిన చర్యలు, అనుసరించాల్సిన విధానాలపై మోదీ ప్రసంగించారు. "గోప్యత, పారదర్శకత, సామాజిక విలువలను పాటిస్తూనే కృత్రిమ మేధను విరివిగా ఉపయోగించండి. ఏఐతో అందివచ్చే

- మిగతా 2వ పేజీలో

# అండగా నిలవండి

## ప్రధాని మోదీతో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి

హైదరాబాద్ సహా 6 మహానగరాలకు రూ. 6 లక్షల కోట్లతో ప్రత్యేక నిధి

ప్రధాని మోదీకి ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి విజ్ఞప్తి.. వినతిపత్రం సమర్పణ

రూ. 38,595 కోట్లతో మెట్రో రెండో దశ నిర్మాణంలో భాగం పంచుకోండి

మూసీ పునరుజ్జీవం, ఫ్యూచర్ సిటీ, ఆర్ఆర్ఆర్ ప్రాజెక్టులకు సహకరించండి

'ప్రాణహిత'ను ఆమోదించండి..

తుమ్మిడిహెట్టిపై మహారాష్ట్రతో చర్చలకు చొరవ చూపండి

**రాష్ట్రంలో చేపట్టనున్న కీలక ప్రాజెక్టులకు పూర్తిస్థాయిలో అండగా నిలవాలని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ప్రధాని మోదీని కోరారు. ఆర్థిక వృద్ధికి ఇంజిన్లలా పనిచేస్తున్న ఆరు ప్రధాన నగరాలైన ఢిల్లీ, ముంబై, కోల్‌కతా, చెన్నై, హైదరాబాద్, బెంగళూరుల అభివృద్ధికి ప్రధాని నేతృత్వంలో ఈ టాస్క్‌ఫోర్స్‌ను ఏర్పాటు చేయాలని సూచించారు. ఒక్కో నగరానికి రూ. లక్ష కోట్ల చొప్పున మొత్తం రూ. 6 లక్షల కోట్లతో ప్రత్యేక నిధిని ఏర్పాటు చేయాలని సీఎం విజ్ఞప్తి చేశారు.**



న్యూఢిల్లీ: తెలంగాణ సమగ్ర అభివృద్ధి, మౌలిక వసతుల కల్పనతోపాటు రాష్ట్రంలో చేపట్టనున్న కీలక ప్రాజెక్టులకు పూర్తిస్థాయిలో అండగా నిలవాలని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ప్రధాని నరేంద్ర మోదీని కోరారు. గురువారం ఢిల్లీలో ప్రధానితో సమావేశమైన సీఎం రేవంత్.. రాష్ట్రానికి సంబంధించిన ప్రాజెక్టులు, నిధుల కేటాయింపులపై సమగ్రమైన వినతిపత్రాన్ని సమర్పించారు. వికసిత్ భారత్–2047 లక్ష్య సాధనలో తెలంగాణ కీలకపాత్ర పోషిస్తుందని ఆయన స్పష్టం చేశారు.

తెలంగాణ రైజింగ్ దార్శనికతను ప్రధానికి వివరించిన రేవంత్‌రెడ్డి.. 2034 నాటికి వన్ ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా, 2047 నాటికి 3 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా తెలంగాణను మార్చే లక్ష్యంతో పనిచేస్తున్నామని తెలిపారు. నీతి ఆయోగ్ 11వ పాలక మండలి సమావేశంలో తాను చేసిన ఎం–6 టాస్క్‌ఫోర్స్ ప్రతిపాదనను ఈ సందర్భంగా సీఎం ప్రస్తావించారు. దేశంలో ఆర్థిక వృద్ధికి ఇంజిన్లలా పనిచేస్తున్న ఆరు ప్రధాన నగరాలైన ఢిల్లీ, ముంబై, కోల్‌కతా, చెన్నై, హైదరాబాద్, బెంగళూరుల అభివృద్ధికి ప్రధాని నేతృత్వంలో ఈ టాస్క్‌ఫోర్స్‌ను ఏర్పాటు చేయాలని సూచించారు. ఒక్కో నగరానికి రూ. లక్ష కోట్ల చొప్పున మొత్తం రూ. 6 లక్షల కోట్లతో ప్రత్యేక నిధిని ఏర్పాటు

- మిగతా 2వ పేజీలో




# హైదరాబాద్‌కు రూ.లక్ష కోట్లివ్వండి

హైదరాబాద్ సహా ఆరు మెట్రో నగరాల అభివృద్ధికి ఎం–6 టాస్క్ ఫోర్స్ ఏర్పాటు చేయండి

నీతి ఆయోగ్ ముందు ప్రతిపాదించిన రేవంత్‌రెడ్డి

ట్రిపుల్ ఆర్, మెట్రో విస్తరణ, మూసీ పునరుజ్జీవానికి సహకరించాలని వినతులు

-2లో

విద్యారంగంలో విప్లవాత్మక మార్పులు, నైపుణ్యాభివృద్ధికి ప్రాధాన్యం ఇస్తున్నట్లు వెల్లడి



# విద్యార్థుల జీవితాలతో చెలగాటం

నీట్ లీక్‌తో విద్యావ్యవస్థపై నమ్మకం పోయింది

ఆందోళనలో విద్యార్థులు, తల్లిదండ్రులు

ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే ఫైర్

కేంద్ర విద్యాశాఖ మంత్రి రాజీనామా చేయాలని డిమాండ్

న్యూఢిల్లీ, జూన్ 11: విద్యార్థుల జీవితాలతో కేంద్రం చెలగాటమాడుతున్నదని ఏఐ సీసీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే మండిపడ్డారు. నేషనల్ ఎలిజిబిలిటీ కమ్ ఎంట్రన్స్ టెస్ట్ (నీట్) లీక్ కారణంగా దేశవ్యాప్తంగా లక్షలాది మంది విద్యార్థులు, వారి తల్లిదండ్రులు తీవ్ర ఆందోళనకు గురవుతున్నారని వాపోయారు. వారికి విద్యావ్యవస్థపై నమ్మ కం కోల్పోయేలా కేంద్ర విద్యాశాఖ వ్యవహారం ఉందని ఆక్షేపించారు. పేపర్ లీక్‌కు బాధ్యత వహించి కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ వెంటనే

- మిగతా 2వ పేజీలో



# ఎన్ఎస్‌పీ ఎడమ కాల్వకి గోదావరి: మంత్రి ఉత్తమ్

- సీతారామ ద్వారా జలాల మళ్లింపు
- పర్యావరణ అనుమతుల కోసం కృషి చేయాలి
- ఉమ్మడి ఖమ్మం జిల్లా ప్రాజెక్టులపై సమీక్ష

హైదరాబాద్: సీతారామ ఎత్తిపోతల పథకంలో భాగంగా నిర్మించిన దుమ్ముగూడెం ఆనకట్ట నుంచి గోదావరి జలాలను సాగర్ ఎడమ కాల్వ వ్యవస్థకు తరలించి అక్కడి నుంచి పాలేరు బ్యాలెన్సింగ్ రిజర్వాయర్‌కు మళ్లించడానికే తొలి ప్రాధాన్యత ఇవ్వాలని రాష్ట్ర నీటిపారుదల శాఖ మంత్రి

- మిగతా 2వ పేజీలో

# అప్పుల కోసం వందల కోట్ల కమీషన్లు



ఆ కమీషన్లతోనే ముంబై బ్రోకర్ ఏకంగా విమానం కొన్నాడు

అన్నీ బయటపెడ్తాం: హరీశ్‌రావు

లిడ్‌క్యాప్, చేనేత సంస్థను కాదని గుజరాత్‌లోని మార్వాడీకి రూ. 2,000 కోట్ల కాంట్రాక్టు

కమీషన్ల అంశం తేలకపోవడంతోనే బడుల ప్రారంభం వాయిదా

మీనాక్షి నటరాజన్ కేసుకు సంబంధించి బీజేపీకి సమాచారం ఇచ్చిందే రేవంత్‌రెడ్డి సన్నిహితుడు

ఫ్యూచర్ సిటీని రద్దు చేస్తాం

జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు ఇస్తే వ్యతిరేకించం

హైదరాబాద్, జూన్ 11 (ప్రజాతీర్పు) :

రాష్ట్ర చరిత్రలో ఎన్నడూ లేని విధంగా రేవంత్‌రెడ్డి ప్రభుత్వం అప్పుల కోసం ముంబైలోని బ్రోకర్‌కు వందల కోట్ల కమీషన్లు ముట్టచెప్పిందని బీఆర్ఎస్ఎల్‌పీ ఉప నాయకుడు హరీశ్‌రావు తీవ్రస్థాయిలో ఆరోపించారు. రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన కమీషన్లతోనే ఆ బ్రోకర్ ఏకంగా విమానం కొన్నా రని ఆయన స్పష్టం చేశారు. తాము కేంద్ర కార్పొరేషన్ల నుంచి రుణాలు తెస్తే రేవంత్ సర్కార్ మాత్రం రుణాలు తెచ్చుకోవడానికి కొత్తగా కమీషన్లు ఇచ్చే సంస్కృతి మొదలెట్టిందన్నారు. ఇందుకు సంబంధించిన ఆధారాలతో

- మిగతా 2వ పేజీలో

# వ్యూహం మార్చిన రేవంత్!

(మొదటి పేజీ తరువాయి)

మధ్య వార్ కొనసాగితే వచ్చే ఎన్నికల నాటికి బీఆర్ఎస్ మూడోస్థానానికి పరిమితం అవుతుందని రేవంత్ పక్కా ప్లాన్‌తో ముందుకు సాగుతున్నట్లు తెలుస్తోంది. రాష్ట్రంలో ప్రధాన పోటీ కేవలం జాతీయ పార్టీలైన కాంగ్రెస్, బీజేపీల మధ్యే ఉందనే వాతావరణాన్ని కల్పించడం ద్వారా, వచ్చే ఎన్నికల నాటికి ద్విముఖ పోరు జరిగేలా రేవంత్ రెడ్డి పావులు కదుపుతున్నారని అనుకోవచ్చు. బీఆర్ఎస్ పార్టీ గత అసెంబ్లీ ఎన్నికల్లో ఓడిపోవడం, ఆ తర్వాత పార్లమెంట్ ఎన్నికల్లో రాణించలేకపోవడంతో ఆ పార్టీ క్యాడర్, ఓటు బ్యాంక్ బలహీనపడింది. ఈ తరుణంలో బీఆర్ఎస్‌ను ఇంకా టార్గెట్ చేయడం వల్ల ఆ పార్టీకి అనవసర మైలేజ్ ఇచ్చినట్లవుతుందని రేవంత్ భావిస్తున్నారు. అందుకే, క్షేత్రస్థాయిలో బలపడుతున్నట్లు కనిపిస్తున్న బీజేపీని ప్రధాన ప్రత్యర్థిగా నిలబెట్టడం ద్వారా, యాంటీ-బీజేపీ ఓట్లన్నీ ముఖ్యంగా మైనారిటీలు, దళితులు, వెనుకబడిన వర్గాల ఓట్లు సహజంగానే కాంగ్రెస్ వైపు ఏకీకృతం అవుతాయని రేవంత్ రెడ్డి అంచనా వేస్తున్నారు.

**బీజేపీని ఢీ కొట్టే యత్నం..**

రాష్ట్రంలో బలం పెంచుకోవాలని చూస్తున్న బీజేపీని అడ్డుకునేందుకు కూడా ఈ వ్యూహాన్ని సీఎం రేవంత్‌రెడ్డి వినియోగించుకుంటున్నారు. సీఎం రేవంత్ రెడ్డి అనుసరిస్తున్న ఈ సరికొత్త రాజకీయ వ్యూహం తెలంగాణను భవిష్యత్తులో కేవలం రెండు జాతీయ పార్టీల రణరంగంగా మార్చబోతోంది. రాబోయే 24 నెలల కాలం అభివృద్ధిపైనే దృష్టి పెడతామని చెబుతూనే, రాజకీయంగా ప్రత్యర్థులను కోలుకోకుండా చేయడం రేవంత్ మార్క్ పాలిటిక్స్‌గా చెబుతున్నారు.

## కోల్ గ్యాసిఫికేషన్‌తో రూ.3 లక్షల కోట్ల పెట్టుబడులు

(మొదటి పేజీ తరువాయి)

మెగా గ్యాసిఫికేషన్ ప్రాజెక్టుల స్థాపనలో ఈ స్కీం కీలకపాత్ర పోషిస్తుంది. ఈ పథకం ద్వారా సుమారు రూ.3 లక్షల కోట్ల పెట్టుబడులు వస్తాయి. వేలాది ప్రత్యక్ష, పరోక్ష ఉద్యోగ, ఉపాధి అవకాశాలు వస్తాయి'అని వెల్లడించారు. 'ప్రతి ఏడాది రూ.3 లక్షల కోట్లు విదేశీ మారకద్రవ్యాన్ని దిగుమతుల కోసం వినియోగిస్తున్నాం. కోల్ గ్యాసిఫికేషన్ ద్వారా విదేశీ మారక ద్రవ్యాన్ని కాపాడుకోవచ్చు. ఫెర్టిలైజర్, స్టీల్, ఎనర్జీ వంటి రంగాల్లో కోల్ గ్యాసిఫికేషన్ ప్రముఖపాత్ర పోషిస్తుంది'అని చెప్పారు. హైదరాబాద్‌లోని మన శాస్త్రవేత్తలు ఇక్కడ లభ్యమయ్యే బొగ్గును గ్యాసిఫికేషన్ చేసే సాంకేతికతను అభివృద్ధి చేశారన్నారు. ఇక్కడి బీహెచ్ఈఎల్, ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ కెమికల్ టెక్నాలజీతోపాటు అనేక పరిశోధన సంస్థలు ఇందులో భాగస్వామ్యం అయ్యాయని చెప్పారు. తెలంగాణలో సింగరేణి వద్ద అపారమైన బొగ్గు నిల్వలు ఉన్నాయని గుర్తు చేశారు. గురువారం హెచ్ఐసీసీలో చేపట్టిన 'రోడ్‌షో టు ప్రమోట్ సర్ఫేస్ కోల్/ లిగ్నేట్ గ్యాసిఫికేషన్'లో ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా కిషన్‌రెడ్డి మాట్లాడుతూ 'హైదరాబాద్‌లో రెండో కోల్ గ్యాసిఫికేషన్ రోడ్ షో నిర్వహించడం ఆనందంగా ఉంది. గత నెల 28న ఢిల్లీలో నిర్వహించిన తొలి రోడ్‌షోకు పరిశ్రమలు, సాంకేతిక సంస్థలు, ఆర్థిక సంస్థలు, పరిశోధకులు, ప్రాజెక్టు అభివృద్ధి సంస్థల నుంచి విశేష స్పందన లభించింది. హైదరాబాద్ రోడ్ షో కోల్ గ్యాసిఫికేషన్ ప్రయాణానికి కొత్త ఉత్సాహాన్ని అందిస్తుందని నాకు పూర్తి నమ్మకం ఉంది. కోల్ గ్యాసిఫికేషన్ ప్రయాణానికి హైదరాబాద్ ఒక మూలాధారం అని చెప్పొచ్చు. ఒకప్పుడు మన దేశంలోని బూడిద శాతం ఎక్కువగా ఉన్న బొగ్గుతో గ్యాసిఫికేషన్ సాధ్యం కాదనే అభిప్రాయం ఉండేది. అయితే మన సైంటిస్ట్‌లు ఈ బొగ్గును గ్యాసిఫికేషన్ చేసే సాంకేతికతను అభివృద్ధి చేశారు'అని చెప్పారు. ఈ కార్యక్రమంలో కేంద్ర బొగ్గు గనులు శాఖ సహాయ మంత్రి సతీశ్‌చంద్ర దూబే, సింగరేణి కాలరీస్ సీఎండీ జ్యోతి బుద్ధప్రకాశ్, పరిశ్రమ ప్రతినిధులు, పెట్టుబడిదారులు, ఇతర స్టేక్ హోల్డర్లు పాల్గొన్నారు.

## అప్పుల కోసం వందల కోట్ల కమీషన్లు

(మొదటి పేజీ తరువాయి)

సహా త్వరలోనే బయటపెడతామని ఆయన స్పష్టం చేశారు. గురువారం తెలంగాణ భవన్‌లో ఆయన మీడియాతో చిట్‌చాట్ చేశారు. కేసీఆర్ ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు ప్రగతి భవన్ నిర్మించి అక్కడ ప్రజలను కలిసేవారని, దానిని కూడా రాజకీయం చేసిన రేవంత్‌రెడ్డి ఇప్పుడు వీవీఐపీ గెస్ట్ హౌస్ పేరిట రూ. 7 కోట్లకు జీవో ఇస్తే ఇప్పటికే దానికి రూ.70 కోట్ల వ్యయం అయిందన్నారు. దాని చుట్టూ రక్షణ కోసం 17 కోట్లతో ఇనుప కంచె వేశారని, మరో 10 కోట్లతో ఫుట్‌బాల్ స్టేడియం నిర్మించుకుని బోధి పెవిలియన్ అని పేరు పెట్టుకున్నారని విమర్శించారు. సిటీ పోలీసు కమిషనర్ కార్యాలయం, ఫ్యూచర్‌సిటీ, సచివాలయం, ఎంసీఆర్ హెచ్‌ఆర్‌డీలో క్యాంపు కార్యాల యాలు ఉన్నా మరొకటి ఎందుకని విమ ర్శించారు. సీఎం ప్రతీనెలా హెలికాప్టర్‌కు రూ. 2 కోట్లు వ్యయం చేస్తున్నారని, అదీ చాలదని ఇప్పుడు రూ.5 కోట్లకు మరింత అధునాతన హెలికాప్టర్‌ను అద్దెకు తీసుకోవాలని నిర్ణయించారన్నారు.

**రూ. 2,000 కోట్ల కుంభకోణం..**

పాఠశాల, గురుకుల విద్యార్థులకు అవసర మైన దుస్తులు, బూట్లు, బెల్ట్ వంటివి చేనేత సహకార సంస్థ, లిడ్‌క్యాప్ నుంచి తమ ప్రభుత్వ హయాంలో ఇచ్చేవారని, సీఎం రేవంత్‌రెడ్డి మాత్రం కమీషన్లకు కక్కుర్తిపడి దాదాపు రూ. 2,000 కోట్ల కాంట్రాక్టును గుజరాత్‌కు చెందిన మార్వాడీకి కట్టబెట్టారని ఆరోపించారు. విద్యార్థుల కు పాఠశాల తెరిచే నాటికి దుస్తులు ఇవ్వాల్సి ఉన్నా ఇప్పటి వరకు కనీసం వస్త్రం రానేలేదని, అందుకే సాధారణంగా జూన్ 12న ప్రారంభం కావాల్సిన పాఠశాలలు వాయి దా వేశారని ఆరోపించారు. కాంట్రాక్టు పొందిన సంస్థతో కమీషన్లకు సంబంధించి తుది నిర్ణయం కాకపోవడంతో ఆలస్యమవుతోందని ఆరోపించారు. గురుకులాల విద్యార్థుల కు పాఠ్యపుస్తకాలు, నోట్‌బుక్‌లు, దుస్తులు కూడా రాలేదని దుయ్యబట్టారు.

**మీనాక్షి కేసు లీక్‌పై విచారణ జరపండి.**

మధ్యప్రదేశ్ నుంచి రాజ్యసభకు మీనాక్షి నటరాజన్ వేసిన నామినేషన్ తిరస్కరించడానికి సీఎం రేవంత్‌రెడ్డి సన్నిహితుడే బీజేపీ నేతలకు కేసు వివరాలను అందించారని హరీశ్‌రావు స్పష్టం చేశారు. ప్రతీ దానికి సిట్, న్యాయ విచారణ, సీబీఐ, సీఐడీ విచారణ అనే సీఎం రేవంత్‌రెడ్డి మీనాక్షి కేసు సమాచారం లీక్ చేసిన ఘటనపై విచారణ జరిపించి నిగ్గుదేల్చాలన్నారు. ఫార్మాసిటీ రద్దుతో రూ. 70 వేల కోట్ల పెట్టుబడులు రాష్ట్రం నుంచి తరలిపోయాయన్నారు.

తాము అధికారంలోకి వచ్చాక ఫ్యూచర్ సిటీ ని రద్దు చేస్తామని, జర్నలిస్టులకు ఇళ్ల స్థలా లు ఇస్తే తాము వ్యతిరేకించమని, అయితే వివాదాలు లేని స్థలాలు ఇవ్వాలని కోరారు. ఔటర్ రింగ్ రోడ్డు లోపల జీవో 111ను ఎత్తేసేందుకు ప్రభుత్వం కుట్ర చేస్తోందని ఆరోపించారు. తమ పార్టీ గురించి పదేపదే సీఎం మాట్లాడుతున్నారంటేనే.. తమ పార్టీ బలంగా ఉన్నట్లు లెక్క అని అన్నారు. ప్రతీరోజు కేసీఆర్, బీఆర్ఎస్ పార్టీ పేరెత్తకుండా సీఎం ఉండలేరని వ్యాఖ్యానించారు.

# అండగా నిలవండి

(మొదటి పేజీ తరువాయి)

చేయాలని సీఎం విజ్ఞప్తి చేశారు.

**మెట్రో రెండో దశకు చేయూతనివ్వండి**

రూ. 38,595 కోట్ల అంచనా వ్యయంతో 122.9 కిలోమీటర్ల మేర 7 కారిడార్లలో చేపట్టనున్న హైదరాబాద్ మెట్రో రైల్ రెండో దశకు కేంద్రం ఆమోదం తెలపాలని సీఎం రేవంత్‌రెడ్డి ప్రధానిని కోరారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల జాయింట్ వెంచర్ (జేవీ) ప్రాజెక్టుగా దీన్ని చేపట్టనున్నట్లు తెలిపారు. ప్రతిష్ఠాత్మక మూసీ నది పునరుజ్జీవ ప్రాజెక్టుతోపాటు సస్టెయినబుల్ అర్బన్ హబ్‌గా నిర్మిస్తున్న భారత్ ఫ్యూచర్ సిటీ అభివృద్ధికి మద్దతు ఇవ్వాలని కోరారు.

**రోడ్లు, రైల్వేల విస్తరణకు ఊతం**

హైదరాబాద్ రీజనల్ రింగ్‌రోడ్డు (ఉత్తర, దక్షిణ కారిడార్లు), ప్రతిపాదిత హైదరాబాద్-అమరావతి-బందరు పోర్టు ఎక్స్‌ప్రెస్ వే, మన్ననూర్--శ్రీశైలం (ఎన్‌హెచ్-765) మధ్య నాలుగు వరుసల ఎలివేటెడ్ కారిడార్ ప్రాజెక్టులకు త్వరితగతిన ఆమోదం తెలిపి అమలు చేయాలని సీఎం రేవంత్‌రెడ్డి ప్రధాని మోదీకి విజ్ఞప్తి చేశారు. అలాగే రీజనల్ రింగ్‌రైల్ ప్రాజెక్టుకు ఆమోదం తెలపడంతోపాటు శంషాబాద్‌లో సెంట్రల్ హైస్పీడ్ రైల్ హబ్ ఏర్పాటు చేయాలన్నారు. హైదరాబాద్‌ను చెన్నై, బెంగళూరు, పుణే నగరాలతో అనుసంధానిస్తూ హైస్పీడ్ రైల్ కనెక్టివిటీని అభివద్ధి చేయాలని కోరారు. అలాగే హైదరాబాద్‌లో ఐఐఎం ఏర్పాటుకు కేంద్రం సహకరించాలని.. ఇందుకోసం హైదరాబాద్ పరిధిలో 200 ఎకరాల వివాదరహిత భూమిని ఇచ్చేందుకు సిద్ధంగా ఉన్నట్లు సీఎం రేవంత్‌రెడ్డి స్పష్టం చేశారు.

**టెక్నాలజీ, సాగునీటి ప్రాజెక్టులకు దన్నుగా నిలవండి**

టెక్నాలజీ, మాన్యుఫ్యాక్చరింగ్ రంగాల్లో గమ్యస్థానంగా తెలంగాణ దూసుకుపోతోందని సీఎం రేవంత్‌రెడ్డి తెలిపారు. ఇండియా సెమీకండక్టర్ మిషన్ 2.0 కింద రాష్ట్రానికి ప్రాజెక్టులు కేటాయించాలని ప్రధానిని కోరారు. ఫ్యూచర్ సిటీలో ఎలక్ట్రానిక్స్ మ్యానుఫ్యాక్చరింగ్ క్లస్టర్ (ఈఎంసీ 2.0) ఏర్పాటుకు గ్రాంట్-ఇన్-ఎయిడ్ కింద కేంద్రం మద్దతివ్వాలని కోరారు. సాగునీటి రంగంలో పాలమూరు--రంగారెడ్డి ఎత్తిపోతల పథకానికి ఆమోదం తెలపాలని విజ్ఞప్తి చేశారు. ప్రాణహిత-చేవెళ్ల ప్రాజెక్టులో కీలకమైన తుమ్మిడిహట్టి బ్యారేజీ నిర్మాణానికి సంబంధించి మహారాష్ట్రతో నెలకొన్న అడ్డంకులను తొలగించేందుకు ఆ రాష్ట్ర ప్రభుత్వంతో చర్చలు జరిపేలా ప్రధాని చొరవ తీసుకోవాలని ప్రధానిని సీఎం కోరారు.

**విద్య, వైద్యమే పునాదిగా..**

రాష్ట్రంలో చేపట్టిన సామాజిక, ఆర్థిక, విద్య, ఉపాధి, రాజకీయ, కులగణన సర్వే అంశాలను సీఎం రేవంత్‌రెడ్డి ఈ భేటీలో ప్రధాని మోదీ దృష్టికి తీసుకెళ్లారు. దేశాభివృద్ధి వ్యూహంలో నాణ్యమైన విద్య, వైద్యం పునాదిగా ఉండాలని సీఎం నొక్కిచెప్పారు. యంగ్ ఇండియా రెసిడెన్షియల్ స్కూల్స్, స్కిల్స్ యూనివర్సిటీ, టాటా టెక్నాలజీస్ భాగస్వామ్యంతో ఐటీఐల ఆధునీకరణ వంటి రాష్ట్ర ప్రభుత్వ కార్యక్రమాలను మోదీకి వివరించారు.

**మెట్రో రెండో దశకు సత్వరమే అనుమతులివ్వండి**

హైదరాబాద్ మెట్రో ఫేజ్-2 ప్రాజెక్టుకు సత్వరమే అనుమతులు మంజూరు చేయాలని కేంద్ర పట్టణ వ్యవహారాల శాఖ మంత్రి మనోహర్ లాల్ ఖట్టర్‌ను ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి కోరారు. గురువారం ఢిల్లీలో ఖట్టర్‌తో సీఎం సమావేశమయ్యారు. మెట్రో ఫేజ్--2 ఆవశ్యకతను ఆయన కేంద్ర మంత్రికి వివరించారు. మెట్రో ఫేజ్-2 డీపీఆర్‌లో కేంద్ర పట్టణ వ్యవహారాల శాఖ గతంలో చేసిన సూచనల మేరకు మార్పులు చేసి ఇప్పటికే సమర్పించామని ముఖ్యమంత్రి గుర్తుచేశారు. ఈ ప్రాజెక్టు ఆవశ్యకతను దృష్టిలో ఉంచుకొని ఇతర శాఖల నుంచి కూడా త్వరితగతిన అనుమతులు ఇప్పించాలని విజ్ఞప్తి చేశారు. ఈ సమావేశంలో సీఎస్ రామకృష్ణారావు, సీఎంవో కార్యదర్శి మాణిక్‌రాజ్, ఆర్థిక, ప్రణాళిక శాఖ కార్యదర్శి గౌరవ్ ఉప్పల్, హెచ్‌ఎంఆర్ఎల్ ఎండీ సర్ఫరాజ్ అహ్మద్, ప్రత్యేక కార్యదర్శి (సమన్వయం) అద్వైత్‌కుమార్ సింగ్ తదితరులు పాల్గొన్నారు.

# హైదరాబాద్‌కు రూ.లక్ష కోట్లివ్వండి

### హైదరాబాద్ సహా 6 మెట్రోల అభివృద్ధికి ఎం-6 టాస్క్‌ఫోర్స్ ఏర్పాటు చేయండి

### నీతి ఆయోగ్ ముందు ప్రతిపాదించిన రేవంత్‌రెడ్డి

### ట్రిపుల్ ఆర్, మెట్రో విస్తరణ, మూసీ పునరుజ్జీవానికి సహకరించాలని వినతులు

### విద్యారంగంలో విప్లవాత్మక మార్పులు, నైపుణ్యాభివృద్ధికి ప్రాధాన్యం ఇస్తున్నట్లు వెల్లడి

న్యూఢిల్లీ: దేశ ఆర్థికాభివృద్ధికి ప్రధాన చోదకశక్తులుగా నిలుస్తున్న ఆరు మెట్రో నగరాల సమగ్ర అభివృద్ధికి ఎం--6 టాస్క్‌ఫోర్స్ పేరుతో ప్రధానమంత్రి కార్యాలయం ఆధ్వర్యంలో జాతీయ టాస్క్ ఫోర్స్‌ను ఏర్పాటు చేయాలని తెలంగాణ ప్రభుత్వం కేంద్రాన్ని కోరింది. ఈ నగరాలను ప్రపంచ ప్రమాణాలకు తీసుకెళ్లేందుకు ఒక్కో మెట్రో నగరానికి రూ. లక్ష కోట్ల చొప్పున మొత్తం రూ. 6 లక్షల కోట్లు కేటాయించాలని నీతి ఆయోగ్ సమావేశంలో ప్రతిపాదించింది. ఇందులో భాగంగా హైదరాబాద్ నగరాభివృద్ధికి రూ. లక్ష కోట్లివ్వాలని కోరింది. ఈ మేరకు ప్రధాని మోదీ అధ్యక్షతన జరిగిన నీతి ఆయోగ్ పాలకమండలి భేటీలో పాల్గొన్న ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి కీలక ప్రతిపాదనలు చేశారు. దేశ జనాభాలో దాదాపు 10 శాతం మంది హైదరాబాద్, ఢిల్లీ, ముంబై, కోల్‌కతా, చెన్నై, బెంగళూరు నగరాల్లో నివసిస్తుండగా దేశ స్థూల జాతీయోత్పత్తి (జీడీపీ)లో సుమారు పావు వంతు (25 శాతం) వాటాను ఇవే సమకూరుస్తున్నాయని.. అందువల్ల ఈ నగరాల అభివృద్ధిని సాధారణ వ్యయంగా కాకుండా, అభివృద్ధి చెందిన భారత నిర్మాణానికి అవసరమైన వ్యూహాత్మక పెట్టుబడిగా చూడాలని రేవంత్‌రెడ్డి సూచించారు. అదే సమయంలో రాష్ట్రంలోని పలు అభివృద్ధి ప్రాజెక్టులకు కేంద్రం నుంచి ఆర్థిక, పరిపాలనా సహకారం అందించాలని విజ్ఞప్తి చేశారు.

**2047 నాటికి 3 ట్రిలియన్‌ల ఆర్థిక వ్యవస్థ..**

కేంద్ర ప్రభుత్వ వికసిత్ భారత్--2047 లక్ష్యాలకు అనుగుణంగా తెలంగాణ ముందుకెళ్తోందని రేవంత్‌రెడ్డి వివరించారు. '2034 నాటికి తెలంగాణను ఒక ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా, 2047 నాటికి 3 ట్రిలియన్ డాలర్ల ఎస్‌జీడీపీ సాధించే రాష్ట్రంగా తీర్చిదిద్దడమే లక్ష్యం'అని ఆయన పేర్కొన్నారు. ఇందుకోసం పట్టణ, పారిశ్రామిక, గ్రామీణ ప్రాంతాల సమగ్ర అభివృద్ధికి ప్రాధాన్యం ఇవ్వనున్నట్లు వెల్లడించారు.

**రాష్ట్రంలో విద్య, నైపుణ్యాభివృద్ధి విప్లవం...**

విద్యారంగంలో విప్లవాత్మక మార్పులు చేపట్టామని.. తెలంగాణ పబ్లిక్ స్కూల్స్ ద్వారా ప్రీ--ప్రైమరీ నుంచి ఇంటర్ వరకు ఒకే క్యాంపస్‌లో విద్య, భోజనం, రవాణా, డిజిటల్ లెర్నింగ్ వంటి సదుపాయాలు కల్పించనున్నట్లు సీఎం రేవంత్ చెప్పారు. 105 నియోజకవర్గాల్లో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్స్ ఏర్పాటు కోసం సుమా రు రూ. 24,000 కోట్ల వ్యయంతో ప్రణాళిక రూపొందించామన్నారు. పరిశ్రమల అవసరాలకు అనుగుణంగా యువతకు శిక్షణ ఇచ్చేందుకు యంగ్ ఇండియా స్కిల్స్ యూనివర్సిటీని ఏర్పాటు చేశామని వివరించారు. 65 ఐటీఐలను ఆధునిక అడ్వాన్స్‌డ్ టెక్నాలజీ సెంటర్లుగా అభివృద్ధి చేస్తూ రోబోటిక్స్, ఎలక్ట్రిక్ వెహికల్స్ వంటి కోర్సులు అందిస్తున్నామన్నారు. 26 వేలకుపైగా విద్యాసంస్థలకు ఉచిత విద్యుత్ అందించామని.. ఉపాధ్యాయుల కొరత తీ ర్చేందుకు 11 వేలకుపైగా ఉపాధ్యాయ పోస్టుల భర్తీకి నోటిఫికేషన్లు జారీ చేసినట్లు సీఎం వివరించారు. హైదరాబాద్‌ను ప్రపంచ స్థాయి నాలెడ్జ్ హబ్ గా తీర్చిదిద్దేందుకు హార్వర్డ్, స్టాన్‌ఫర్డ్, ఆక్స్‌ఫర్డ్ వంటి అంతర్జాతీయ విద్యాసంస్థలను రాష్ట్రానికి తీసుకురావడానికి ప్రయత్నాలు జరుగుతున్నాయని, యూనివర్సిటీ ఆఫ్ లండన్ హైదరాబాద్‌లో ఆఫ్‌షోర్ క్యాంపస్ ఏర్పాటు చేయనుందని తెలిపారు.

**యంగ్ ఇండియా స్కూళ్లు చూపిస్తాం..**

ఏ రాష్ట్రానికి చెందిన ముఖ్యమంత్రి లేదా అధికారులైనా తెలంగాణలోని యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూళ్లను చూడాలనుకుంటే సంతోషంగా చూపిస్తామని సీఎం చెప్పారు. రాష్ట్రంలోని అన్ని ఐటీఐలను ఆధునిక సాంకేతిక శిక్షణ కేంద్రాలుగా మార్చేందుకు టాటా గ్రూప్‌తో భాగస్వామ్యం కుదుర్చుకున్నామని సీఎం తెలిపారు. ఈ ప్రాజెక్టులో టాటా రూ. 2,100 కోట్ల పెట్టుబడి పెడుతోందన్నారు.

**నీతి ఆయోగ్‌కు సీఎం చేసిన వినతులు ఇవీ..**

తెలంగాణ విద్యార్థుల దీర్ఘకాలిక ఆకాంక్ష అయిన ఐఐఎంను హైదరాబాద్‌లో ఏర్పాటు చేయాలి.

హైదరాబాద్ విస్తరణకు వెన్నెముకగా భావిస్తున్న రీజినల్ రింగ్‌రోడ్డు ప్రాజెక్టు వేగవంతానికి సహకరించాలి. భారత్ ఫ్యూచర్ సిటీని ఏపీలోని మచిలీపట్నం పోర్టుతో అనుసంధానించే 12 లేన్ల ఎక్స్‌ప్రెస్ వే నిర్మాణానికి ఆర్థిక తోడ్పాటు అందించాలి. హైదరాబాద్ మెట్రో రైలు ఫేజ్-2 విస్తరణకు సహకారం అందించాలి. హైదరాబాద్ చారిత్రక జీవనాడి అయిన మూసీ నదిని ప్రపంచస్థాయి రివర్‌ఫ్రంట్‌గా అభివృద్ధి చేసేందుకు నిధులివ్వాలి. 30వేల ఎకరాల్లో ప్రతిపాదించిన గ్రీన్‌ఫీల్డ్, నెట్ జీరో 'భారత్ ఫ్యూచర్ సిటీ'కి ప్రత్యేక గుర్తింపు, ఆర్థిక మద్దతు ఇవ్వాలి. పాలమూరు-రంగారెడ్డి ప్రాజెక్టుకు సీడబ్ల్యూసీ అనుమతులు, పీఎంకేఎస్‌వై సాయం మంజూరు చేయాలి. సెమీకండక్టర్ మిషన్‌లో తెలంగాణకు ప్రాధాన్యమిచ్చి ఎలక్ట్రానిక్స్ రంగాన్ని బలోపేతం చేసేందుకు ఏపీఎంపీ, ఓసాట్ క్లస్టర్లు, మైక్రో ఎల్ఈడీ ఫ్యాబ్రికేషన్ యూనిట్లు ఏర్పాటు చేయాలి.



# ఏఐపై పట్టుసాధించండి

(మొదటి పేజీ తరువాయి)

అవకాశాలను ఒడిసిపట్టండి. అత్యంత తీవ్రమైన ఎల్ నినో వాతావరణ ఉపద్రవాన్ని తట్టుకునేలా విధానపర నిర్ణయాలు తీసుకోండి. నీటి సంరక్షణ చర్యలు చేపట్టండి. అంతర్జాతీయ ప్రమాణాలను పాటిస్తూనే పలు రంగాల్లో దేశం ఆత్మనిర్భరత సాధించేందుకు కృషిచేయండి. ముఖ్యంగా పునరుత్పాదక ఇంధన రంగంలో స్వావలంబనకు బాటలువేయండి. పలు దేశాలతో భారత్ కొత్త వాణిజ్య ఒడంబడికలు చేసుకుంది. ఈ మేరకు యువతకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించేలా సూక్ష్మ,చిన్న,మధ్యతరహా పరిశ్రమల పునరుజ్జీవ నానికి పాటుపడండి. తద్వారా ఆయా రంగాల భాగస్వామ్యంతో విదేశీ పెట్టుబడులను ఆకర్షించండి. సమాఖ్య స్ఫూర్తిని మరోసారి చాటండి. కేంద్ర, రాష్ట్రాల మధ్య సమన్వయానికి పాటుపడండి. అప్పుడే రాష్ట్రాలన్నీ అభివృద్ధి చెంది అభివృద్ధి చెందిన దేశంగా సాకారమవుతుంది. 'వికసిత్ భారత్' ఆవిర్భావం కోసం అన్ని రాష్ట్రాలు, జిల్లాలు, బ్లాక్‌లు, గ్రామాల సంకల్పం తీసుకోవాలి. పౌర అవగాహన, సుపరిపాలన ద్వారా మాదకద్రవ్యాల వినియోగం, సైబర్ నేరాలు వంటి వాటిని కట్టడిచేయండి. చక్కటి పరిపాలన, పారదర్శకత, మౌలిక వసతుల కల్పనతో పెట్టుబడులను ఆకర్షించవచ్చు. స్థానిక వస్తూత్పత్తుల బ్రాండింగ్‌పై దృష్టిపెట్టండి. సులభతర వాణిజ్యానికి తగ్గట్లు విధానపర నిర్ణయాలు తీసుకోండి. డేటా సెంటర్లు, కృత్రిమ మేధ వంటి రంగాల్లో కొత్త అవకాశాలను ఒడిసిపట్టండి. నవతరం ఉత్పత్తుల తయారీకి ప్రాధాన్యతనివ్వండి. భవిష్యత్ ఆర్థికవ్యవస్థకు నిపుణ మానవవనరుల అవసరం అత్యావశ్యకం. ఏఐను ఆ కోణంలో అవకాశాల గనిగా భావించండి. మన 70 కోట్ల యువత మనకు అతిపెద్ద ఆస్తి. ఇంతపెద్ద ఆస్తిని దేశాభివృద్ధి ఫలాలిచ్చే ఆదాయ వృక్షాలుగా మార్చండి. దేశంలో రక్షణరంగ ఉపకరణాల తయారీ రంగం వేగంగా విస్తరిస్తోంది. తగు మౌలికవసతుల్ని కల్పించి ఈ రంగంలో ప్రైవేట్ భాగస్వామ్యాన్ని పెంచండి. జిల్లాకో విభిన్న ఉత్పత్తి తరహాలో ఎగుమతులే లక్ష్యంగా వ్యూహాలు రచించండి"అని రాష్ట్రాలకు మోదీ సూచించారు. సమ్మిళిత మానవాభివృద్ధి ఇతివృత్తంతో సమావేశం జరిగిందని తర్వాత నీతి ఆయోగ్ ఉపాధ్యక్షుడు అశోక్ లాహిరి తెలిపారు. "ప్రాథమిక మానవ వనరులు, నవ్యనూతన నైపుణ్యాలు, ఫలవంతమైన ఉపాధి, పరిశ్రమలను స్థాపించే సత్తా, వికేంద్రీకరణ అభివృద్ధి, ఆరోగ్యం, పోషణ, సమానత్వం, అందరికీ గౌరవమర్యాదలు లక్ష్యసాధనగా ఈ సమావేశం జరిగిందని లాహిరి తెలిపారు. ఉత్తర ప్రదేశ్, తమిళనాడు, కర్ణాటక, తెలంగాణ, జమ్మూకశ?మర్ ముఖ్యమంత్రులతో మోదీ విడివిడిగా భేటీ అయ్యారు. ఆయా రాష్ట్రాల సమస్యలపై ఆయా రాష్ట్రాల సీఎంలు చెప్పిన విషయాలను మోదీ విన్నారు.

## ఎన్ఎస్‌పీ ఎడమ కాల్వకి గోదావరి: మంత్రి ఉత్తమ్

(మొదటి పేజీ తరువాయి)

ఉత్తమ్‌కుమార్ రెడ్డి ఆదేశించారు. ఉమ్మడి ఖమ్మం జిల్లా సాగునీటి ప్రాజెక్టులపై గురువారం జలసౌధలో ఉపముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క, ఇతర జిల్లా మంత్రులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి, తుమ్మల నాగేశ్వరరావు, జిల్లా ఇన్‌చార్జ్ మంత్రి వాకిటి శ్రీహరి, జిల్లా ఎంపీలు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలతో కలిసి ఉత్తమ్ సమీక్ష నిర్వహించారు. సీతారామ ప్రాజెక్టుకి పర్యావరణ అనుమతుల కోసం తీవ్ర కృషి చేయాలని, ప్రాజెక్టుకు కేంద్ర జల సంఘం(సీడబ్ల్యూసీ)లోని టెక్నికల్ అడ్వైజరీ కమిటీ(టీఏసీ) క్లియరెన్స్ ఇప్పటికే లభించిందని, విధానపర జాప్యాలతో రైతులకు సాగునీటి ప్రయోజనాలు దూరం కాకూడదని స్పష్టం చేశారు. పెండింగ్ కేసులపై ప్రత్యేక దృష్టి : ప్రాజెక్టుకి సంబంధించి సుప్రీంకోర్టు, ఇతర న్యాయస్థానాల్లో పెండింగ్‌లో ఉన్న కేసులపై ప్రత్యేక దృష్టిసారించాలని, సుప్రీం కోర్టులో సమర్థవంతంగా వాదనలు వినిపించేందుకు అడిషనల్ అడ్వకేట్ జనరల్‌ను న్యూఢిల్లీకి పంపాలని ఆయన సూచించారు. ప్రాజెక్టు భూసేకరణ చాలా వరకు పూర్తైందని, కొన్ని అటవీ అనుమతులు రావాల్సి ఉందని అధికారులు వివరించారు. జూలై నాటికి అటవీ అనుమతులను సాధించాలని, భూసేకరణను సాకుగా చూపి పనులు ఆలస్యం చేయకుండా కాంట్రాక్టర్లపై ఒత్తిడి పెంచాలని ఉత్తమ్ ఆదేశించారు. గత ప్రభుత్వం చేసిన అప్పులతో ఆర్థిక ఇబ్బందులున్నప్పటికీ, వనరులను సమీకరించి సాధ్యమైనన్ని ప్రాజెక్టులను పూర్తి చేయడానికి ప్రభుత్వం కట్టుబడి ఉందని చెప్పారు.

**త్వరలో నిధుల విడుదల**

జిల్లాలోని ప్రాజెక్టుల భూసేకరణకి రూ.200 కోట్లు అవసరమని, త్వరలో విడుదల చేస్తామన్నారు. అలాగే, మున్నేరు--పాలేరు లింక్ కెనాల్ భూసేకరణను కూడా వేగవంతం చేయాలని మంత్రి ఉత్తమ్ ఆదేశించారు. సీతారామ ప్రాజెక్టు ప్యాకేజీ--1 ద్వారా ఇల్లందు అసెంబ్లీ నియోజకవర్గంలోని బయ్యారం ఎగువ గిరిజన ప్రాంతాలకు నీటిని ఎత్తిపోయాలనే మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి చేసిన ప్రతిపాదనకు మంత్రి ఉత్తమ్ సూత్రప్రాయంగా ఆమోదం తెలిపారు. తక్కువ ఖర్చుతో కూడిన ప్రతిపాదనను సిద్ధం చేయాలని అధికారులను ఆదేశించారు.

**పోలవరం అథారిటీతో సమావేశం**

పోలవరం ప్రాజెక్టు బ్యాక్‌వాటర్స్‌తో భద్రాచలం డివిజన్‌లో ముంపు సమస్యపై మంత్రి స్పందిస్తూ.. త్వరలోనే పోలవరం ప్రాజెక్ట్ అథారిటీతో సమావేశాన్ని ఏర్పాటు చేస్తామని ప్రజాప్రతినిధులకు హామీ ఇచ్చారు. పక్షం రోజుల్లో ఉమ్మడి ఖమ్మం జిల్లాలోని నీటిపారుదల ప్రాజెక్టులను స్వయంగా సందర్శించి, క్షేత్రస్థాయిలో పనుల పురోగతిని సమీక్షిస్తానని మంత్రి ఉత్తమ్ ప్రకటించారు. మరోవైపు సీతమ్మసాగర్ బరాజ్ నిర్మాణానికి అడ్డంకిగా మారిన ఎన్‌జీటీ కేసులు, ఇతర న్యాయపర అడ్డంకులను తొలగించడానికి అడ్వకేట్ జనరల్‌తో నిరంతరం సంప్రదింపులు జరుపుతున్నామని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క అన్నారు.

# విద్యార్థుల జీవితాలతో చెలగాటం

(మొదటి పేజీ తరువాయి)

రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. న్యూఢిల్లీలోని ఇందిరా భవన్‌లో గురువారం నిర్వహించిన ఏఐసీసీ అత్యవసర సమావేశంలో ఆయన కేంద్ర ప్రభుత్వంపై నిప్పులు చెరిగారు. నీట్ తో పాటు అనేక పేపర్ లీక్‌లు యువత మనసులను తీవ్రంగా గాయపరిచాయని వెల్లడించారు. ఏఐసీసీ అగ్రనేత రాహుల్‌గాంధీ స్వయంగా నీట్ విద్యార్థులతో మాట్లాడరని, వారు అనుభవిస్తున్న క్షోభను తెలుసుకుని ఓదార్చారని గుర్తుచేశారు. దేశాన్ని ద్రవ్యోల్బణం, నిరుద్యోగం, ప్రశ్నాపత్రాల లీక్‌లు, సీబీఎస్ఈ మూల్యాంకన లోపాలు, సామాజిక అసమానతల వంటి సమస్యలు పట్టి పీడిస్తున్నాయని, కేంద్రం వాటిని పరిష్కరించడంలో పూర్తిగా విఫలమైందని విమర్శించారు. కాంగ్రెస్ పార్టీ తన దశాబ్దాల పాలనలో నిర్మించిన విద్యాసంస్థలు, వ్యవస్థలు బీజేపీ అధికారంలోకి వచ్చాక బలహీన పడ్డాయని తెలిపారు. భారత రాజ్యాంగాన్ని, ప్రజాస్వామ్యాన్ని, సామాజిక న్యాయాన్ని కాపాడటమే ప్రస్తుతం కాంగ్రెస్ ముందున్న లక్ష్యమని స్పష్టం చేశారు. ఓట్ చోరీ, సర్ అంశాలపై ఇండియా కూటమి సీజేఐకి లేఖ రాయాలని నిర్ణయించామని, ఆ లేఖను స్వయంగా సీజేఐని కలిసి అందజేస్తామని వెల్లడించారు. సమావేశంలో ఏఐసీసీ అగ్రనేతలు రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీ, సీనియర్ నేత జైరాం రమేష్, ప్రధాన కార్యదర్శి కేసీ వేణుగోపాల్ పాల్గొన్నారు. తెలం గాణ పీసీసీ మహేశ్‌కుమార్ గౌడ్, అసోం పీసీసీ చీఫ్ గౌరవ్ గొగోయ్ తదితరులు పాల్గొన్నారు.



## చివరి దశ ధాన్యం కొనుగోళ్లను త్వరగా పూర్తి చేయాలి

### జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్...

**( గుండేటి రాజు ప్రజాతీర్పు జగిత్యాల స్టాఫ్ రిపోర్టర్ ) జూన్ 11.**

జిల్లాలో చివరి దశలో ఉన్న వరి ధాన్యం కొనుగోళ్ల సేకరణ ప్రక్రియ పర్యవేక్షణలో భాగంగా బీర్ పూర్ మండల కేంద్రం, నరసింహుల పల్లి గ్రామాల్లో వరి ధాన్య కొనుగోలు కేంద్రాలను గురువారం పరిశీలించిన జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ మాట్లాడుతూ కొనుగోలు కేంద్రాలకు వచ్చిన వరి ధాన్యాన్ని వెంటనే ఆలస్యం లేకుండా తూకం వేసి మిల్లులకు తరలించాలని అధికారులను ఆదేశించారు. రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా, సకాలంలో ధాన్యం కొనుగోలు ప్రక్రియను పారదర్శకంగా, వేగంగా నిర్వహించాలని సూచించారు. ధాన్యం తూకం, నిల్వ మరియు రవాణా ప్రక్రియల్లో ఎటువంటి నిర్లక్ష్యం ఉండకూడదని, రైతులకు సమగ్ర సేవలు అందేలా చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులకు తెలిపారు. అదేవిధంగా ధాన్యం కొనుగోలు చేసిన వెంటనే డాటా ఎంట్రీ ఆన్లైన్ చేసి రైతులకు ఖాతాలో డబ్బులు జమ అయ్యే విధంగా చుడాలని అన్నారు. అదేవిధంగా మిల్లుల వద్ద త్వరగా అన్లోడింగ్ చేసుకునే విధంగా చర్యలు తీసుకోవాలని అన్నారు. జిల్లాలో వరి ధాన్యం కొనుగోలు ప్రక్రియను త్వరగా పూర్తి చేయడంతో పాటు రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ అధికారులను ఆదేశించారు. అలాగే రైతులు విక్రయించిన ధాన్యం సకాలంలో మిల్లులకు చేరేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. అకాల వర్షాలు ఉన్నందున కొనుగోలు కేంద్రాలకు వచ్చిన ధాన్యం కొనుగోలు చేసి వెను వెంటనే రైస్ మిల్లులకు తరలించాలని అన్నారు. వర్షాలకు కొనుగోలు చేసిన ధాన్యం తడవకుండా తగిన చర్యలు తీసుకోవాలని టార్పాలిన్ కవర్లు అందుబాటులో ఉంచుకోవాలని సూచించారు. ఈ పరిశీలనలో జగిత్యాల ఆర్.డి.వో మధుసూదన్, తహసిల్దార్, ఎంపిడివో, ఎంపివో, సివిల్ సప్లై అధికారులు, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## ఎం. వి. ఎన్. ఆర్ సాహిత్య సేవలు చిరస్మరణీయం

### ప్రముఖ కవయిత్రి డా. చిందం సునీత...

**( గుండేటి రాజు ప్రజాతీర్పు జగిత్యాల స్టాఫ్ రిపోర్టర్ ) జూన్ 11.**



జగిత్యాలకు చెందిన ప్రముఖ విద్యా వేత్త, సాహితీ శిఖరం స్వర్గీయ ఎం.వి. నర్సింహారెడ్డి సాహిత్య సేవలు చిరస్మరణీయంగా ఉండి పోతాయని, ఆయన రచించిన గ్రంధాలు ముందు తరాలకు ఆదర్శంగా నిలుస్తాయని రుద్రమ సాహితీ స్రవంతి రాష్ట్ర అధ్యక్షురాలు డాక్టర్ చిందం సునీత , కళాశ్రీ ఈశ్వరమ్మ సాహిత్య పీఠం అధినేత గుండేటి రాజు అన్నారు. ఇటీవల అనారోగ్యంతో ఆయన మృతి చెందడం బాధాకరం, ఆయన రచించిన గ్రంధాలను కౌసల్య తెలుగు పండిత శిక్షణాలయంలో గ్రంధాలయంగా ఏర్పాటు చేయాలని పలువురు సూచించారు. గురువారం ఆయన చిత్ర పటానికి పూలమాలలు వేసి, రెండు నిమిషాలు మౌనం వహించి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో కవయిత్రులు అయిత అనిత, మద్దెల సరోజన, లక్కరాజు శ్రీలక్ష్మి, కటుకం కవిత, ములస్తం లావణ్య, ఓదెల గంగాధర్, మాడిశెట్టి శ్రీనివాస్, డాక్టర్ శ్యామ్ సుందర్ తదితరులు సంతాపం తెలియజేశారు.



## కమ్యూనికేషన్ ప్లాన్ పై ప్రత్యేక సభ

**(వి వెంకటేష్ ప్రజాతీర్పు మంచిర్యాల స్టాప్ రిపోర్టర్) జూన్ 10**

మంచిర్యాల జిల్లా బెల్లంపల్లి మండలం చాకేపల్లి గ్రామ పంచాయతీ కార్యాలయంలో సర్పంచ్ శ్రీమతి జంబి మౌనిక అధ్యక్షతన ప్రత్యేక అతిథిగా డివిజనల్ పంచాయతీ అధికారి కొమ్మెర సతీష్ కుమార్,ప్రత్యేక అధికారిగా వేదాల శ్రీనివాస్, ఆధ్వర్యంలో ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక (99 రోజుల్లో భాగంగా కార్యాచరణ సమాచార వ్యాప్తి ప్రణాళికలు యాక్షన్ కమ్యూనికేషన్ ప్లాన్స్ పైన ప్రత్యేక గ్రామ సభ నిర్వహించడం జరిగింది.

**ఇందులో భాగంగా 1.వర్షాకాల సన్నద్ధత**

2.డివిజనల్ పంచాయతీ అధికారి మాట్లాడుతూ నీటి వృధా ని అరికట్టి, ప్లాస్టిక్ వాడకాని తగ్గిస్తూ ప్రతి ఒక్క పౌరుడు సామాజిక బాధ్యతని కల్గి ఉండాలని, సురక్షిత తాగు నీరు 3. ఘన వ్యర్థాల నిర్వహణ ఎస్ డబ్ల్యూ ఎం, అవగాహన కల్పించడం మరియు నాలుగు రకాల చెత్త సేకరణ గురించి ప్లాస్టిక్ రహిత గ్రామంగా చేయుట కొరకై ప్రజల చేత ప్రతిజ్ఞ నిర్వహించడం జరిగింది

4.జల సంరక్షణ మన సంరక్షణ. 5.మొక్కల పెంపకం - వన మహోత్సవం 6.ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ సార్. 7.వరద నిర్వహణ - భద్రత అంశాల పైన అవగాహన మరియు చర్చడం జరిగింది. ఎర్రివ్ అండ్ అలివే లో భాగంగా రోడ్డు ప్రమాదాల నివారణ కి నిబంధనలు పాటిస్తూ అమలుకి కృషి చేయాలని, సైబర్ నేరాల పట్ల అప్రమత్తం గా ఉడాలని.. ఖాతా లలో డబ్బులు చోరికి గురయిన వెంటనే 1930 నెంబర్ కి కాల్ చేసి తెలపాలని సబ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ తాళ్ల గురజాల బండారి రామకృష్ణ, తెలియజేశారు,అలాగే వ్యవసాయ శాఖ అగ్రికల్చర్ ఎక్స్టెన్షన్ ఆఫీసర్ శ్రీ తిరుపతి గారు వ్యవసాయ సంబంధమైన విషయాలను తెలియపరిచి రైతులను అప్రమత్తం చేశారు. ఈ సమావేశం లో పంచాయతి కార్యదర్శి వనమహోత్సవం సంబంధించిన అంశాలపై తెలియజేశారు. ఈ కార్యక్రమంలో చాకెపల్లి సర్పంచ్ శ్రీమతి జంబి మౌనిక మరియు డివిజనల్ పంచాయతీ అధికారి కొమ్మెర సతీష్ కుమార్, మండల పంచాయతీ అధికారి మరియు స్పెషల్ ఆఫీసర్ వేదాల శ్రీనివాస్, పంచాయతీ కార్యదర్శి, సబ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ బండారి రామకృష్ణ , అసిస్టెంట్ ఎక్స్టెన్షన్ ఆఫీసర్ తిరుపతి మెడికల్ సిబ్బంది ఏఎన్ఎం, మరియు ఆశా వర్కర్లు అంగన్వాడీ సిబ్బంది అధికారులు మరియు అనధికారులు గ్రామ ప్రజలు పాల్గొన్నారు

# ఇతర రాష్ట్రాల డ్రైవర్లకు రాజన్న సిరిసిల్ల జిల్లాలో అంతర్జాతీయ స్థాయి శిక్షణ

- నైపుణ్యాలను మెరుగుపరచుకోవాలి.
- జిల్లా రవాణా శాఖ అధికారి దేవునూరి శ్రీనివాస్.

**(పాష సయ్యద్, ప్రజాతీర్పు వేములవాడ) జూన్ 11**



రహదారి భద్రతపై ఒరిస్సా కర్ణాటక గుజరాత్ తమిళనాడు నుండి వచ్చిన డ్రైవర్లకు అవగాహన శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. రహదారి నిబంధనలు పాటిస్తూ అప్రమత్తతతో కూడిన డ్రైవింగ్ చేయడం ద్వారానే రోడ్డు ప్రమాదాలను నివారించవచ్చని రాజన్న సిరిసిల్ల జిల్లా రవాణా శాఖ అధికారి దేవునూరి శ్రీనివాస్ అన్నారు. రాజన్న సిరిసిల్ల జిల్లాలో తంగళ్ళపల్లి మండలం బద్దెనపల్లి గ్రామంలో గల అంతర్జాతీయ డ్రైవింగ్ స్కూల్ కి ఒరిస్సా, గుజరాత్, తమిళనాడు,కర్ణాటక,మహారాష్ట్ర, వంటి వివిధ రాష్ట్రాల నుండి "స్కిల్ డెవలప్మెంట్ "డ్రైవింగ్ శిక్షణ నిమిత్తం వచ్చిన డ్రైవర్లను ఉద్దేశించి ఆయన మాట్లాడారు. ఈ సందర్భంగా డ్రైవర్లకు డ్రైవింగ్ లో పాటించాల్సిన మెలకువలు నైపుణ్యాలు పై ప్రత్యేక అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా జిల్లా రవాణా శాఖ అధికారి దేవుని శ్రీనివాస్ మాట్లాడుతూ డ్రైవింగ్ అనేది కేవలం వృత్తి మాత్రమే కాదని, అది కోట్లాది మంది ప్రాణాలతో కూడుకున్న బాధ్యత అని గుర్తు చేశారు వివిధ రాష్ట్రాల నుండి వచ్చిన డ్రైవర్లకు ఇక్కడి అంతర్జాతీయ స్థాయి డ్రైవింగ్ స్కూల్లో అధునాతన సాంకేతికత తోకూడిన శిక్షణ పొందడం అభినందనీయం అన్నారు. డ్రైవర్లు తీసుకోవలసిన ముఖ్యమైన జాగ్రత్తల గురించి అవగాహన కల్పించారు. ఈ సందర్బంగా మాట్లాడుతూ సుధీర ప్రయాణాలు చేసినప్పుడు డ్రైవర్లు శారీరక మానసిక అలసట లేకుండా చూసుకోవాలని నిద్ర మత్తు అనిపిస్తే వాహనాన్ని సరైన చోటు చూసుకుని పక్కకు ఆపి విశ్రాంతి తీసుకోవాలి. వేగ నియంత్రణ : "అతివేగం ప్రమాదకరం" అనే విషయాన్ని ప్రతి ఒక్కరూ గుర్తుంచుకోవాలని రహదారి పరిమితులను బట్టి వాహన వేగాన్ని నియంత్రించుకోవాలని, సిగ్నల్ పాటించడం జాతీయ రహదారుల మలుపుల వద్ద రోడ్డు సంకేతాలను కచ్చితంగా గమనిస్తూ డ్రైవింగ్ చేయాలని అన్నారు. అలాగే వాహన ఫిట్నెస్ ప్రయాణానికి ముందే బ్రేకులు టైర్లు లైట్లు హారన్ వంటి వాహన కండిషన్ను తనిఖీ చేసుకోవడం తప్పనిసరని డిఫెన్స్ డ్రైవింగ్ ఎదుటి వాహనదారుడు తప్పు చేసిన ప్రమాదం జరగకుండా మనల్ని మనం కాపాడుకునే మెలుకువలను అరవర్చుకోవాలి. డ్రంక్ అండ్ డ్రైవ్, మొబైల్ వాడుతూ డ్రైవింగ్,ఎట్టి పరిస్థితుల్లో చేయరాదన్నారు. ఇతర రాష్ట్రాల నుండి వచ్చిన డ్రైవర్లు ఇక్కడ నేర్చుకున్న నైపుణ్యాలను, రక్షణ సూత్రాలను తమ దైనందిన డ్రైవింగ్లో ఉపయోగించి సురక్షిత ప్రయాణాలకు మార్గదర్శకులుగా నిలవాలని శ్రీనివాస్ ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మోటారు వాహనముల తనిఖీ అధికారి వంశీధర్,సహాయక మోటార్ వాహనముల తనిఖీ అధికారి పృథ్వీరాజ్ వర్మ,డ్రైవింగ్ స్కూల్ నిర్వాహకులు ప్రిన్సిపల్ దురై మురుగన్, సిబ్బంది పాల్గొన్నారు.

## కల్తీ విత్తనాల పట్ల రైతులు అప్రమత్తంగా ఉండాలి

- జాతీయ మానవ హక్కుల కమిటీ వరంగల్ జిల్లా ప్రధాన కార్యదర్శి సంఘం రమేష్.

**చెన్నరావుపేట, జూన్11, ప్రజాతీర్పు ప్రతినిధి:**



వర్షాకాలం ప్రారంభమైన నేపథ్యంలో రైతులు పంట సాగు కోసం విత్తనాలు ఎరువులు కొనుగోలు చేస్తున్న తరుణంలో కల్తీ విత్తనాలు నకిలీ ఎరువులు పురుగు మందుల పట్ల అప్రమత్తంగా ఉండాలని జాతీయ మానవ హక్కుల కమిటీ వరంగల్ జిల్లా ప్రధాన కార్యదర్శి సంఘం రమేష్ కోరారు. అతను చెన్నారావుపేట మాట్లాడుతూ నకిలీ విత్తనాలు నకిలీ ఎరువులు, రైతుల జీవితాలను నాశనం చేస్తున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు నాణ్యతలేని విత్తనాలు వేసి రైతులు పెట్టుబడి పెట్టిన నష్టపోతున్న సంఘటనలు రాష్ట్ర వ్యాప్తంగా చోటు చేసుకుంటున్నయని తెలిపారు. వ్యవసాయ అధికారులు ప్రతిరోజు విత్తన ఎరువులు పురుగుమందుల దుకాణాలను ఆకస్మికతనిఖీలు చేసి శాంపూలు సేకరించి ల్యాబ్ కు పంపించాలని సూచించారు అనుమతి లేని కల్తి విత్తనాలు విక్రయించే దుకాణాలపై సిడి ఆక్ట్ ఫర్టిలైజర్ అండ్ కంట్రోల్ అండ్ ఆర్డర్ కింద కేసు నమోదు చేసి లైసెన్సు రద్దు చేయాలని డిమాండ్ చేశారు రైతులు కూడా బిల్లులు తీసుకొని విత్తనాల ప్యాకెట్లపై ప్లాట్ నెంబరు ఉత్పత్తి తేదీ గడువు తేదీ ట్యాగ్ ఉన్నదా లేదని పరిశీలించి కొనుగోలు చేయాలని అతను చూపించారు కల్తీ విత్తనాల పట్ల పంట నష్టం వాటిల్తే రైతు భరోసా కేంద్రాలు వ్యవసాయ అధికారులను వెంటనే ఫిర్యాదు చేయాలని మానవ హక్కుల కమిటీ ఎప్పుడు రైతులకు అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. ప్రభుత్వం కల్తికి పాల్పడే వ్యాపారులపై ఉక్కు పాదము మోపాలని ప్రభుత్వాన్ని కోరారు రైతులకు నాణ్యమైన విత్తనాలు ఎరువులు అందేలా చర్యలు తీసుకోవాలని ఆయన ప్రభుత్వాన్ని కోరారు.

## ప్రైవేట్ స్కూల్లో పై చర్యలు తీసుకోవాలి ఏబీవీపీ విద్యార్థి సంఘం డిమాండ్

**(కపిల్ వాగ్మారే సీఆర్ కే,ప్రజా తీర్పు భైంసా) జూన్ 11**




నిర్మల్ జిల్లా భైంసా పట్టణంలో ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా పుస్తకాలు విక్రయిస్తున్న, ప్రైవేట్ స్కూల్ లపై చర్యలు తీసుకోవాలని ఏబీవీపీ రాష్ట్ర కో కన్వీనర్ గంగా ప్రసాద్ డిమాండ్ చేశారు. వారం భైంసాలోని చైతన్య స్కూల్ తో పాటు స్కూళ్లలలో పుస్తకాల పంపిన పై ఆందోళన చేశారు. విద్యార్థుల తల్లిదండ్రుల నుంచి పుస్తకాల పేరిట అడ్డగోలుగా వసూలు చేస్తున్నారని, ఆర్థికంగా ఇబ్బందులకు గురి చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.



## క్రీడలతో భవిష్యత్తు కు బంగారు బాట

- భాస్కర సేవా సమితి ఆధ్వర్యంలో క్రీడాకారులకు ఘన సన్మానం

**కురవి జూన్ 11 (ప్రజా తీర్పు)**

భాస్కర సేవాసమితి వ్యవస్థాపకఅధ్యక్షులు, టీయూడబ్ల్యూజే(ఐజేయు) జిల్లా అధ్యక్షులు సిహెచ్ శ్రీనివాస్ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో కురవి ఎస్ఐ సతీష్ క్రీడాకారులను సన్మానించారు.ఛత్తీస్ గడ్ రాష్ట్రంలోని రాయపూర్ లో జరిగిన ఖేలో ఇండియా జాతీయస్థాయి క్రీడోత్సవాలలో 800 మీటర్ల పరుగుపందెంలో విజయం సాధించిన కురవి మండల లోని ఇస్లావత్ తండ గ్రామ పంచాయతి కి చెందిన బి నందిని,ఈత పోటీల విభాగంలో విజేతగా నిలిచిన రేకులతండ గ్రామ పంచాయతీకి చెందిన బానోత్ కావేరి లను కురవి ఎస్ఐ బి. సతీష్,భాస్కర సేవా సమితి వ్యవస్థాపక అధ్యక్షులు సిహెచ్ శ్రీనివాస్ ఘనంగా సత్కరించారు.

**ఈ సందర్భంగా కురవి ఎస్ఐ బి.సతీష్ మాట్లాడుతూ...**

భవిష్యత్తులో క్రీడా పరంగా , విద్యా పరంగా ఎలాంటి అవసరం వచ్చినా మహబూబాబాద్ జిల్లా పోలీసు శాఖ పక్షాన తమ వంతు సహకారం లభిస్తుందని, అలాగే మరింత పట్టుదలతో ఆడి జిల్లా కీర్తిని పెంచే విధంగా విజయాలు సాధించాలని విద్యార్థులను ఆశీర్వదించారు.ఈ కార్యక్రమంలో భాస్కర సేవా సమితి గౌరవ సలహాదారు కొణతం విజయ్,ఇమామ్,విద్యార్థినుల కుటుంబ సభ్యులు,వారి గ్రామాలకు చెందిన పెద్దలు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## ఇంద్రమ్మ చీరలు అర్హులందరికీ చేరాలి

### సామాజిక కార్యకర్త కుండలిక్ రావు పటేల్

**(కపిల్ వాగ్మారే సీఆర్ కే,ప్రజా తీర్పు భైంసా) జూన్ 11**



నిర్మల్ జిల్లా భైంసా పట్టణంలో లో శుక్రవారం ఆయన మాట్లాడుతూ, రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న ఈ పథకం విజయవంతం కావడానికి ఉన్నతాధికారులు పర్యవేక్షణ చేపట్టాలని అన్నారు. నిరక్షరాస్యులైన మహిళలకు పథకంపై అవగాహన కల్పించాల్సిన అవసరం ఉందని, అర్హుల జాబితాను స్పష్టంగా ప్రకటించాలని ఆయన సూచించారు. పంపిణీ కేంద్రాలకు రాలేని వారికి ప్రత్యేక ఏర్పాట్లు చేయాలని, తద్వారా పథకం లక్ష్యం నెరవేరుతుందని పుండలిక్ రావు పాటిల్ అభిప్రాయపడ్డారు.ఈ పథకంపై ప్రజల్లో మరింత అవగాహన పెంచడం ద్వారా, అర్హులైన ప్రతి ఒక్కరూ లబ్ధి పొందేలా చూడాలని ఆయన అధికారులకు విజ్ఞప్తి చేశారు.

## మోదుగులగూడెం గ్రామంలో పలువురిని పరామర్శించి,ఆర్థిక సహాయం అందించిన మాజీ మంత్రి సత్యవతి రాథోడ్...

**కురవి జూన్ 11 (ప్రజా తీర్పు)**



డోర్నకల్ నియోజకవర్గంలోని కురవి మండలం మోదుగులగూడెం గ్రామంలో పలు కుటుంబాలను పరామర్శించిన మాజీ మంత్రివర్యులు సత్యవతి రాథోడ్ ఇటీవల శస్త్ర చికిత్స చేయించుకొని విశ్రాంతి తీసుకుంటున్న నాయిని దేవేందర్ రెడ్డి ని వారి నివాసంలో పరామర్శించి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకొని, మీరు త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు.అనంతరం కరెంట్ షాక్కు గురైన వల్లపు లింగమ్మ వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు.అలాగే వారి కుటుంబానికి ఐదు వేల రూపాయలు ఆర్థిక సహాయం అందజేశారు.అలాగే ఇటీవల మరణించిన అక్కినపల్లి సారమ్మ చిత్రపటానికి పూలమాల వేసి నివాళు లర్పించి,వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ధైర్యం చెప్పి ఆ కుటుంబానికి కూడా ఐదు వేల రూపాయలు ఆర్థిక సహాయం అందించారు.తదుపరి ఇటీవల మరణించిన ఎస్.కే. యాకుబ్ చిత్రపటానికి నివాళు లర్పించి,వారి కుటుంబ సభ్యులను పరామర్శించి సానుభూతి తెలిపారు.వారి కుటుంబానికి కూడా ఐదు వేల రూపాయలు ఆర్థిక సహాయం అందజేశారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర బీఆర్ఎస్ యువ నాయకులు గుగులోత్ శ్రీరాం నాయక్, ఐలి నరహరి గౌడ్,బోడ శ్రీను నాయక్, గుగులోత్ నెహ్రూ నాయక్,గాడిపల్లి రాములు,నాయిని వెంకటరెడ్డి,గండు ఉప్పలయ్య,కందిపాటి వెంకన్న,రాసాల రమేష్,వల్లపు నాగేష్,గండి వెంకటమల్లు, మల్లేష్, గునిగంటి సాయిలు,బొంపల్లి ఉప్పలయ్య, హెల్డి అర్జున్,కందిపాటి వెంకటయ్య, బొంపల్లి వీరన్న,గుండెబోయిన ఉప్పలయ్య, కొత్త రవి, ప్రవీణ్, కుంట బాబు,యాకన్న,మాధ వెంకన్న,రాగం రామచంద్రు, వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

# అక్రమ షెడ్లు తొలగించాలి మునిసిపల్ కమిషనర్ కు వినతిపత్రం

**( గుండేటి రాజు ప్రజాతీర్పు జగిత్యాల స్టాఫ్ రిపోర్టర్ ) జూన్ 11.**



ఈరోజు భారతీయ జనతా పార్టీ జగిత్యాల పట్టణ శాఖ ఆధ్వర్యంలో జగిత్యాల మున్సిపల్ కార్యాలయంలో మున్సిపల్ కమిషనర్ గారికి జగిత్యాల పట్టణంలో అక్రమంగా నిర్మించిన షెడ్లను తొలగించాలని వినతిపత్రాన్ని అందించిన బిజెపి జగిత్యాల పట్టణ అధ్యక్షులు కొక్కు గంగాధర్ ఈ సందర్భంగా మాట్లాడుతూ... జగిత్యాల పట్టణంలోని కొత్త బస్టాండ్ నుండి పాత బస్టాండ్ వరకు అలాగే పాత బస్టాండ్ నుండి గొల్లపల్లి రోడ్డు వరకు ప్రధాన రహదారులకు ఇరువైపులా విచ్చలవిడిగా అక్రమ షెడ్లు వెలిశాయి. వ్యాపారస్తులు తమకు కేటాయించిన స్థలాల కంటే చాలా ముందుకు వచ్చి (ఎంక్రోచ్‌మెంట్) వ్యాపారాలు నిర్వహిస్తున్నారు. దీనివల్ల నిత్యం రాకపోకలు సాగించే పట్టణ ప్రజలు, వాహనదారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఈ అక్రమ ఆక్రమణల కారణంగా నిత్యం ట్రాఫిక్ నిలిచిపోవడమే కాకుండా, పెద్ద ఎత్తున రోడ్డు ప్రమాదాలు జరిగే అవకాశం కూడా పొంచి ఉంది. అయితే, రెండు రోజుల క్రితం మున్సిపల్ సిబ్బంది యావర్ రోడ్‌లో కేవలం కొన్ని దుకాణాలను మాత్రమే కూల్చివేసి, మిగతా ఆక్రమణలను అలాగే వదిలేయడం పట్టణ ప్రజలను ఆశ్చర్యానికి గురిచేసింది. మున్సిపల్ యంత్రాంగం నిష్పక్షపాతంగా వ్యవహరించాల్సింది పోయి, ఒకే వర్గానికి కొమ్ముకాస్తున్నట్లుగా, కేవలం ఒక వర్గానికి చెందిన షెడ్లను మాత్రమే తొలగించి మిగతా వాటిని వదిలివేయడం అత్యంత విచారకరం. కావున, భారతీయ జనతా పార్టీ (బి జె పి) జగిత్యాల పట్టణ శాఖ తరపున మేము తమరికి విజ్ఞప్తి చేయునది ఏమనగా---ఈ ఆక్రమణలపై తక్షణమే సమగ్రమైన పరిశీలన జరపాలి. ఎలాంటి పక్షపాతం లేకుండా, రాజకీయ/వ్యక్తిగత ఒత్తిళ్లకు లొంగకుండా రోడ్డుకు ఇరువైపులా ఉన్న అన్ని అక్రమ నిర్మాణాలను తక్షణమే తొలగించాలి. పట్టణ ప్రజలకు, వాహనదారులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా శాశ్వత పరిష్కారం చూపాలని కోరుతున్నాము. ఒకవేళ మున్సిపల్ యంత్రాంగం ఏకపక్షంగా వ్యవహరిస్తే, పట్టణ ప్రజల పక్షాన భారతీయ జనతా పార్టీ పెద్ద ఎత్తున ఆందోళనలు చేపట్టాల్సి వస్తుందని ఈ లేఖ ద్వారా తెలియజేస్తున్నాము. ఇట్టి కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు కొక్కు గంగాధర్ పట్టణ ప్రధాన కార్యదర్శి ఆముదరాజు. బిజెపి మున్సిపల్ ఫ్లోర్ లీడర్ వేముల శ్రీనివాస్. బిజెపి మున్సిపల్ కౌన్సిలర్లు మిమ్మల నాగరాజు. సిరిపురం శ్రీలత శ్రీనివాస్. గట్టుపల్లి మానస జ్ఞానేశ్వర్. బిజెపి పట్టణ ఉపాధ్యక్షులు ఇట్యాల రాము. గ్యాదాసు రాజేందర్. పవన్ సింగ్. కొప్పు భాస్కర్. బిజెపి కార్యదర్శి మేడిపల్లి పుష్ప రెడ్డి. కాశెట్టి తిరుపతి. తదితరులు పాల్గొన్నారు



## ఖమ్మంలో మైనర్ బాలికపై అత్యాచారం చేసిన నిందితుడు డ్రైవర్ గౌస్ ను కఠినంగా శిక్షించాలి

- బాధితురాలు కుటుంబానికి 50 లక్షల ఎక్స్గ్రేషియా చెల్లించాలి
- ప్రగతిశీల మహిళా సంఘం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షురాలు్ .సావిత్రి

**(పొనకంటి ఉపేందర్ రావు ప్రజాతీర్పు ఇల్లందు) జూన్ 11**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఇల్లందు మండలం బోయి తండాలో ప్రగతిశీల మహిళా(పూూఔ )సంఘం ప్రగతిశీలయువజన.సంఘం(్పూ )ఆధ్వర్యంలో కామాంధుడు ఎస్కే గౌస్ దిష్టిబొమ్మను దగ్ధం చేశారు తదనంతరం జరిగిన సభకు ్పూ గ్రామ అధ్యక్షులు బానోత్ బావ సింగ్ అధ్యక్షతన జరిగిన సభలో ూఔ జిల్లా అధ్యక్షురాలు్. సావిత్రి. ఇల్లందు మండల కార్యదర్శి కోరం ముత్తక్క. గూగుల్ బద్రు. అజ్మీర రాంజీ. ధరావత్ హరిలాల్ మాట్లాడుతూఖమ్మంలో కామంతో కండ్లు మూసుకుపోయి అభం శు భం తెలియని 12 సంవత్సరాల బాలికపై అత్యాచారానికి పాలు బడి అపార్ట్మెంట్ నాలుగు అంతస్తు నుండి కిందికి తోసి వేసిన మానవ మృగాన్ని కఠినంగా శిక్షించాలి సమాజంలో రోజురోజుకు స్త్రీలపై అత్యాచారాలు మానభంగాలు జరుగుతున్నాయి పిల్లలనుండి పండు ముసలి వారి దాకా చిన్న పెద్ద తేడా లేకుండా అత్యాచారాలు జరుగుతున్నాయి ఇలాంటి వాళ్ళను ప్రభుత్వం కఠినంగా శిక్షించాలి ఎన్ని చట్టాలు వచ్చినా స్త్రీలకు రక్షణ లేకుండా పోతుంది ప్రభుత్వం స్త్రీలకు రక్షణ కల్పించాలి అత్యాచారం జరిగిన బాలిక కుటుంబానికి 50 లక్షల ఎక్స్గ్రేషియా ప్రభుత్వం చెల్లించాలని వారు డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో ప్రగతిశీల మహిళా సంఘం గ్రామ కార్యదర్శి బానోత్ రామక్క. అధ్యక్షులు ఇస్లావత్ బుజ్జి. అజ్మీర సిరి. జరపల మీరి. బానోత్ మాలి. బానోత్ సరోజ. అజ్మీర పాపన్న. తదితరులు పాల్గొన్నారు



## శాంతిఖని బొగ్గు గనిని సందర్శించిన ఆస్ట్రేలియా ప్రతినిధి బృందం

**(వి వెంకటేష్ ప్రజాతీర్పు మంచిర్యాల స్టాప్ రిపోర్టర్) జూన్ 10**

మంచిర్యాల జిల్లా బెల్లంపల్లి పట్టణం లోని శాంతిఖని బొగ్గు గనిని బుధవారం నలుగురు సభ్యుల తో కూడిన ఆస్ట్రేలియా ప్రతినిధి బృందం సందర్శించింది. ఈ బొగ్గు గని లో ఇంకా అపార మైన బొగ్గు నిక్షేపాలున్నందున ఈ నిని నడిపించాలని సింగరేణి సంస్థ తీసుకున్న నిర్ణయం లో భాగంగా ఆస్ట్రేలియా సాంకేతిక పరిజ్ఞానం తో బొగ్గు ఉత్పత్తి ని సాధించేందుకు ఉన్న అవకాశాలు,అవసరమయ్యే తగు సాంకేతిక పరిజ్ఞానం ఆవశ్యకత పై గని లోని పని స్థలాల ను ప్రతినిధి బృందం పరిశీలించింది.గనిలోసాలార్జింగ్ సీమ్, సౌత్, నార్త్, ఈస్ట్ బొగ్గు నిక్షేపాలు ఉన్న స్థలాలను ప్రతినిధి బృందం పరిశీలించింది. గనిని సందర్శించిన ప్రతినిధి బృందంలో ఆస్ట్రేలియా కు చెందిన బ్రిస్బేన్ నగరం లో ని టాలి యామన్ అనే కన్సల్ టెన్సీ కంపెనీ మైనింగ్ ఎక్యూప్ మెంట్ సర్వీసెస్ కంపెనీ డైరెక్టర్ గ్రాంట్ పోల్డ్, జీ ఎం జెరార్డ్ మిల్లర్ అహ్మదాబాద్ మైనింగ్ కన్సల్ టెన్సీ నందన్,దన్బాద్ కుంచెందిన మైనింగ్ ప్రొఫెసర్ సిన్హా లు ఉన్నారు.కాగా ఈ ప్రతి నిధి బృందం జీఎం ఇతర అధికారులతో క్షుణ్ణంగా చర్చించి తగు నివేదికను రూపొందించనున్నారు. నివేదికను నేడు హైదరాబాదులో ని సింగరేణి భవన్ లో సీ అండ్ ఎం డీ తో జరిగే సమావేశంలో ఆస్ట్రేలియా ప్రతినిధి బృందం పాల్గొని తగు నివేదికను సీ అండ్ ఎం డీ కి అందజేస్తారు. అంతకు ముందు ఆస్ట్రేలియా ప్రతినిధి బృందానికి జీఎం రాధాకృష్ణ, గని మేనేజర్ సంజయ్ కుమార్ సిన్హా, గని ప్రాజెక్టు అధికారి మొహమ్మద్ అబ్దుల్ ఖదీర్,కొత్త ప్రాజెక్ట్ అధికారి ఎస్ సంతోష్ కుమార్, శాంతిఖని గ్రూప్ ఇంజనీర్ బసవరాజ్ లు ఆస్ట్రేలియా ప్రతినిధి బృందానికి స్వాగతం పలికారు. గని మేనేజర్ కార్యాలయంలో శాంతిఖని బొగ్గు గని స్థితిగతులను అధికారులు ప్రతినిధి బృందానికి వివరించారు.

# ఈ నెలాఖరులో కరీంనగర్ నూతన కలెక్టరేట్ సీఎం చేతుల మీదుగా ప్రారంభం

రాష్ట్ర రవాణా బీసీ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ వెల్లడి

**(హరి కృష్ణ, ప్రజాతీర్పు, కరీంనగర్ సిటీ కరెస్పాండెంట్ ) జూన్ 11**



జూన్ 11 : కరీంనగర్ జిల్లా ప్రజలు ఎంతోకాలంగా ఎదురుచూస్తున్న నూతన కలెక్టరేట్ భవనాన్ని ఈ నెలాఖరులో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేతుల మీదుగా ప్రారంభించనున్నట్లు రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ వెల్లడించారు. ముఖ్యమంత్రి పర్యటనలో భాగంగా మున్సిపల్ శాఖకు సంబంధించిన పలు అభివృద్ధి కార్యక్రమాలతో పాటు శాతవాహన విశ్వవిద్యాలయంలో చేపట్టిన అభివృద్ధి పనులను కూడా ప్రారంభించనున్నట్లు తెలిపారు. గురువారం కరీంనగర్ జిల్లా కేంద్రంలో నిర్మితమైన నూతన కలెక్టరేట్ భవనాన్ని జిల్లా కలెక్టర్ చిత్రా మిశ్రాతో కలిసి పరిశీలించిన మంత్రి, భవనంలోని వివిధ విభాగాలను సందర్శించి అధికారులకు పలు సూచనలు చేశారు. అనంతరం మీడియాతో మంత్రి మాట్లాడుతూ నూతన కలెక్టరేట్ జిల్లా అభివృద్ధికి పరిపాలనా కేంద్ర బిందువుగా నిలుస్తుందని పేర్కొన్నారు. గతంలో ప్రారంభమైన కలెక్టరేట్ నిర్మాణ పనులు వివిధ కారణాలతో పూర్తికాక నిలిచిపోయాయని, జిల్లా కలెక్టర్ చిత్రా మిశ్రా బాధ్యతలు స్వీకరించిన అనంతరం ప్రత్యేక చొరవ తీసుకుని మిగిలిన పనులను వేగవంతం చేసి పూర్తిచేయించారని మంత్రి తెలిపారు. ప్రభుత్వం సహకారంతో అన్ని ఆధునిక సౌకర్యాలు, సాంకేతిక వసతులు, పౌరులకు అనుకూలమైన సేవా వ్యవస్థతో కూడిన కలెక్టరేట్‌ను సిద్ధం చేసినట్లు చెప్పారు. ప్రారంభోత్సవ కార్యక్రమంలో ముఖ్యమంత్రి తెలంగాణ తల్లి విగ్రహాన్ని ఆవిష్కరించడంతో పాటు జాతీయ పతాకాన్ని ఎగురవేస్తారని వెల్లడించారు. కలెక్టరేట్ ప్రారంభం అనంతరం జిల్లా కేంద్రంలోని పలు ప్రభుత్వ కార్యాలయాలను ఒకే ప్రాంగణంలోకి తీసుకువచ్చి ప్రజలకు మరింత సులభంగా సేవలు అందించేలా చర్యలు చేపడతామని పేర్కొన్నారు. సుడా ఆధ్వర్యంలో కలెక్టరేట్ ప్రాంగణంలో విస్తృత స్థాయిలో గ్రీనరీ, ల్యాండ్‌స్కేపింగ్ అభివృద్ధి పనులు చేపట్టినట్లు మంత్రి తెలిపారు. పర్యావరణ హిత వాతావరణం, విశాలమైన కార్యాలయాలు, ప్రజలకు అందుబాటులో ఉండే సేవా వ్యవస్థతో ఈ కలెక్టరేట్ రాష్ట్రంలోనే ఆదర్శవంతమైన ప్రభుత్వ కార్యాలయ సముదాయంగా నిలుస్తుందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలకు మరింత సమర్థవంతంగా చేరవేయడంలో నూతన కలెక్టరేట్ కీలక పాత్ర పోషిస్తుందని మంత్రి పేర్కొన్నారు. కరీంనగర్‌ను రాజకీయాలకు అతీతంగా అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్తామని స్పష్టం చేశారు. జిల్లాను పరిశ్రమలు, పర్యాటకం, విద్య, వైద్య రంగాల్లో మరింత ముందుకు తీసుకెళ్లేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. సహచర మంత్రులు శ్రీధర్ బాబు, అడ్లూరి లక్ష్మణ్ కుమార్, స్థానిక ఎమ్మెల్యేలు, ప్రజాప్రతినిధుల సహకారంతో కరీంనగర్‌ను రాష్ట్రంలోనే ఆదర్శ జిల్లాగా తీర్చిదిద్దేందుకు సమష్టిగా కృషి చేస్తున్నట్లు తెలిపారు.శాతవాహన విశ్వవిద్యాలయం అభివృద్ధికి ప్రభుత్వం ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తోందని, లా కాలేజీ, ఫార్మసీ కాలేజీ ఏర్పాటు ద్వారా ఉన్నత విద్యా అవకాశాలు విస్తరించాయని చెప్పారు. గతంలో నిలిచిపోయిన విద్యా అభివృద్ధి కార్యక్రమాలకు కొత్త ఊపునిస్తూ మరిన్ని కోర్సులు, సౌకర్యాల కల్పనకు చర్యలు తీసుకుంటున్నట్లు పేర్కొన్నారు. ఆరోగ్య రంగంలో కరీంనగర్‌ను హెల్త్ హబ్‌గా తీర్చిదిద్దే దిశగా ప్రభుత్వం చర్యలు చేపట్టిందని, మెడికల్ కాలేజీని టీచింగ్ హాస్పిటల్‌గా అప్‌గ్రేడ్ చేసినట్లు తెలిపారు. నూతన కలెక్టరేట్ ప్రాంగణంలోని హెలిప్యాడ్‌ను కూడా త్వరలో వినియోగంలోకి తీసుకురానున్నట్లు వెల్లడించారు. మానేరు రివర్‌ఫ్రంట్ రెండో దశ అభివృద్ధి పనులను వేగవంతం చేస్తున్నామని, డంప్‌యార్డు తరలింపునకు కేంద్ర ప్రభుత్వ సహకారం కోరినట్లు మంత్రి తెలిపారు. జిల్లాలో చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాలన్నీ ప్రజల జీవన ప్రమాణాలను మెరుగుపరిచే లక్ష్యంతో ముందుకు సాగుతున్నాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మున్నూరు కాపు కార్పొరేషన్ చైర్మన్ బొమ్మ శ్రీరామ్ చక్రవర్తి, సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి, జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) డి. శ్రీనివాస్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే ఆరెపల్లి మోహన్, ఆర్టీఏ సభ్యుడు పడాల రాహుల్, మార్కెట్ కమిటీ చైర్మన్ ఆకుల నర్సన్న, ఆర్డీవో షర్మిల, అర్బన్ బ్యాంక్ చైర్మన్ కర్ర రాజశేఖర్, కార్పొరేటర్లు, వివిధ శాఖల అధికారులు, ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.



## ఉపాధి హామీ కూలీలకు మజ్జిగ, బిస్కెట్, మినరల్ వాటర్ పంపిణీ

**( ఎలుక భగవాన్ యాదవ్, ప్రజాతీర్పు, ఎండపల్లి) జూన్ 11:**

తెలంగాణ రాష్ట్ర ఆర్యవైశ్య ప్రక్షాళన కమిటీ చైర్మన్ మిడిదొడ్డి శ్యాంసుందర్ జన్మదిన సందర్భంగా జగిత్యాల జిల్లా ఎండపల్లి మండలంలోని అంబారిపేటలో తెలంగాణ ఆర్యవైశ్య పేద కుటుంబాల సంక్షేమ సంఘం రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షుడు సముద్రాల రమేష్ గుప్తా ఆధ్వర్యంలో కేకు కట్ చేసి, ఉపాధి హామీ కూలీలకు బిస్కెట్ ప్యాకెట్స్, మజ్జిగ, మినరల్ కూల్ వాటర్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మిడిదొడ్డి శ్యాంసుందర్ నిండు నూరేళ్ల ఆయురారోగ్యాలతో ఉండి మరిన్ని ఉన్నత పదవులు అధిరోహించాలని సముద్రాల రమేష్ గుప్తా తో పాటు ఉపాధి హామీ కూలీలు ఆకాంక్షించారు.



## సాగులో ఆధునిక సాంకేతిక యాంత్రికరణను ప్రోత్సహించాలి

- నూతన జిల్లా వ్యవసాయ అధికారికి ఆత్మ కమిటి చైర్మన్ నల్లు సుధాకర్ రెడ్డి వినతి...

**కురవి జూన్ 11 (ప్రజా తీర్పు)**

సాగులో ఆధునిక సాంకేతిక యాంత్రీకరణ ప్రోత్సహించే విధంగా చర్యలు తీసుకోవాలని నూతన జిల్లా వ్యవసాయ అధికారి విజయ చంద్ర ని ఆత్మ కమిటీ చైర్మన్ నల్లు సుధాకర్ రెడ్డి కోరారు.మహబూబాబాద్ జిల్లా వ్యవసాయ అధికారిగా నూతనంగా బాధ్యతలు చేపట్టి కురవి కి వచ్చిన విజయచంద్ర ని ఆత్మ కమిటీ చైర్మన్ నల్లు సుధాకర్ రెడ్డి మర్యాద పూర్వకంగా కలిసి శాలువాతో సన్మానం చేసి అభినందనలు తెలియజేశారు.ఈ సందర్భంగా జిల్లా అధికారితో మాట్లాడుతూ రైతులు నకిలీ విత్తనాల బారిన పడకుండా కఠినమైన విధానాలను పాటించాలని,సాగులో ఆధునిక,సాంకేతిక పద్ధతుల అవలంబించే విధంగా, పంట మార్పిడి విధానం,ఉద్యానవన పంటల సాగుపై రైతులను మళ్లించి అధిక ఆదాయం పొందే విధంగా విధానాలను రూపొందించి జిల్లాను అగ్రగామిగా ఉండేటట్టుగా తీర్చిదిద్దాలని వారు కోరారు.ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి జి.నరసింహారావు,ఏ ఏ ఓ లు రాజేశ్వరి,విజేయేందర్,జితేందర్, తదితరులు పాల్గొన్నారు.



## సూపరింటెండెంట్ డాక్టర్ శ్రీధర్‌కు శుభాకాంక్షలు

**(దుర్గం నగేష్, ప్రజా తీర్పు పెద్దపల్లి జిల్లా స్టాఫ్ రిపోర్టర్), జూన్ 11:**

పెద్దపల్లి జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ ప్రధాన ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ శ్రీధర్ బదిలీలలో భాగంగా కమలాపూర్‌కు బదిలీ కావడం జరిగింది. పెద్దపల్లి ప్రజల కోరిక మేరకు ఎమ్మెల్యే విజయ రమణారావు చొరవతో ఆ బదిలీ ఉత్తర్వులను రద్దు చేస్తూ, సుల్తానాబాద్ ప్రభుత్వ ఆసుపత్రికి అదనపు బాధ్యతలతో పాటు పెద్దపల్లి ప్రభుత్వ ప్రధాన ఆసుపత్రి సూపరింటెండెంట్‌గా యథాతథంగా కొనసాగించేలా ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. ఈ సందర్భంగా మాదిగ శక్తి వ్యవస్థాపకులు బొంకూరి సురేందర్ సన్ని, డాక్టర్ శ్రీధర్‌ను మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు. ప్రజలకు మరింత మెరుగైన వైద్య సేవలు అందించాలని ఆకాంక్షిస్తూ ఆయనకు అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బీఎస్పీ పెద్దపల్లి నియోజకవర్గ ఇన్‌చార్జి బొంకూరి రమేష్, మాదిగ శక్తి జిల్లా అధ్యక్షుడు కల్లేపల్లి రవి, బొల్లు సాధనందం తదితరులు పాల్గొన్నారు.

## అధికారుల పైన, అధికార పార్టీ మట్టి మాఫియా దాడిని తీవ్రంగా ఖండిస్తున్నాం

- మాదన్నపేట జిపిఓ నరసింహా స్వామి పైన దాడి చేసిన వారిని కఠినంగా శిక్షించాలి
- తక్కల్లపల్లి రవీందర్ రావు బిఆర్ఎస్ పార్టీ నర్సంపేట నియోజకవర్గ కోఆర్డినేటర్..

**నర్సంపేట, జూన్ 11, ప్రజా తీర్పు ప్రతినిధి:**



ఉన్నతస్థాయిప్రజాప్రతినిధులు ఉన్నత స్థాయి అధికారులు కుమ్మక్కై నిబంధనలకు విరుద్ధంగా అక్రమ దందాలను ప్రోత్సహిస్తూ కిందిస్థాయి ఉద్యోగులను బలి చేస్తున్నారు.నియోజకవర్గ వ్యాప్తంగా అధికార పార్టీ నాయకులు నిబంధనలకు విరుద్ధంగా అధికారులను బెదిరించి అనుమతుల పేరుతో మట్టి దంద కొనసాగిస్తున్నారు. అధికార కాంగ్రెస్ పార్టీ నాయకులు ఇరిగేషన్ మరియు రెవెన్యూ అధికారులను బెదిరించి భయభ్రాంతులకు గురిచేసి అక్రమంగా అనుమతులను పొంది మట్టి దందా చేస్తున్నారు. నిబంధనలు పాటించాలని అడిగిన అధికారుల పైన ఈ రకంగా విచ్చలవిడిగా దాడు లు చేస్తున్నారూ, ఈ ప్రభుత్వంలో అధికారులకే రక్షణ లేదు సాధారణ ప్రజల పరిస్థితి ఏమిటని ఈ సందర్భంగా ప్రశ్నిస్తున్నాము.నిన్న మాదన్నపేట గ్రామ జిపిఓ అధికారి నరసింహ స్వామి పైన విచక్షణ రహితంగా దాడి చేసిన మట్టి మాఫియా బాధ్యులను తక్షణమే శిక్షించాలని ఈ సందర్భంగా డిమాండ్ చేస్తున్నాము. జిల్లా కలెక్టర్,రెవిన్యూ , ఇంజనీరింగ్ మరియు పోలీస్, ఉన్నత స్థాయి అధికారులు నిన్న జరిగిన సంఘటన పైన విచారణ జరిపించి భవిష్యత్తులో అధికారులకు భద్రత కలిగించే విధంగా చర్యలు తీసుకోవాలని కోరుతున్నాము.నర్సంపేట నియోజకవర్గం లో రోజురోజుకు మితిమీరుతున్న మట్టి మాఫియా ఆగడాలను అరికట్టకపోతే భవిష్యత్తులో బిఆర్ఎస్ పార్టీ ప్రత్యక్షంగా పోరాటాలు నిర్వహిస్తుందని ఈ సందర్భంగా తెలియజేస్తున్నాము.

# సి సి కెమెరాల ద్వారా ప్రమాదాలు, నేరాల నియంత్రణ

- రాష్ట్ర కార్మిక, ఉపాధి శిక్షణ, కర్మాగార, గనులు భూగర్భ శాఖ మంత్రి గడ్డం వివేకానంద

**(వి వెంకటేష్ ప్రజా తీర్పు మంచిర్యాల స్టాఫ్ రిపోర్టర్) జూన్ 10**

సి సి కెమెరాల ఏర్పాటు ద్వారా ప్రమాదాలు, నేరాలను నియంత్రించవచ్చని రాష్ట్ర కార్మిక, ఉపాధి శిక్షణ, కర్మాగార, గనులు భూగర్భ శాఖ మంత్రి గడ్డం వివేకానంద అన్నారు. బుధవారం మంచిర్యాల జిల్లాలోని భీమారం మండల పోలీస్ స్టేషన్ పరిధిలో ఏర్పాటు చేసిన సి సి కెమెరాలను రామగుండం కమిషనర్ ఆఫ్ పోలీస్ అంబర్ కిషోర్ ఝా, డి సి పి ఎ.భాస్కర్, జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) పి.చంద్రయ్య, జైపూర్ ఎ సి పి వెంకటేశ్వర్లు, అధికారులతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా రాష్ట్ర మంత్రి మాట్లాడుతూ ఒక సి సి కెమెరా 100 పోలీసులతో సమానంగా విషయాలను గ్రహిస్తుందని, ప్రతి అంశాన్ని భద్రపరుస్తుందని తెలిపారు. రోడ్డు ప్రమాదాల నివారణలో, నేరాల నియంత్రణలో సి సి కెమెరాలు ప్రధాన పాత్ర పోషిస్తాయని తెలిపారు. ప్రతి ఒక్కరూ రహదారి నిబంధనలను ఖచ్చితంగా పాటించాలని, హెల్మెట్/ సీట్ బెల్ట్ ధరించడం ద్వారా ప్రాణాలను రక్షించుకోవడమే కాకుండా ప్రమాదాలను నివారించవచ్చని తెలిపారు. రహదారి ప్రమాదాల నియంత్రణ ప్రతి ఒక్కరూ బాధ్యతగా తీసుకోవాలని, స్వచ్ఛందంగా నిబంధనలు పాటిస్తూ ఇతరులకు ఆదర్శంగా నిలవాలని, రక్షణ సూత్రాలు పాటించాలని తెలిపారు. భీమారంలో మాత్రమే కాకుండా చెన్నూర్ నియోజకవర్గ పరిధిలో సి సి కెమెరాల ఏర్పాటు దిశగా చర్యలు తీసుకోవాలని తెలిపారు. అంతకుముందు పోలీస్ స్టేషన్ ఆవరణలో గంజాయి, మత్తు పదార్థాల నియంత్రణలో భాగంగా మొక్కలు నాటారు. మొక్కలు నాటి ఆరోగ్యకరమైన సమాజాన్ని నిర్మించాలని, మాదకద్రవ్యాల విక్రయం, రవాణా, వినియోగంపై కఠిన చర్యలు తీసుకుని యువత భవిష్యత్తును కాపాడేందుకు అందరూ ముందుకు రావాలని తెలిపారు. అనంతరం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన గ్రామసభ కార్యక్రమానికి రామగుండం కమిషనర్ ఆఫ్ పోలీస్ అంబర్ కిషోర్ ఝా, డి సి పి ఎ.భాస్కర్, జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) పి.చంద్రయ్య, గ్రామ సర్పంచ్ విజయలక్ష్మిలతో కలిసి హాజరయ్యారు. ఈ సందర్భంగా రాష్ట్ర మంత్రి మాట్లాడుతూ ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణలో భాగంగా ప్రభుత్వం గ్రామ సభలు నిర్వహించి ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ అభివృద్ధి పథకాల అమలు, ప్రజా సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకోవడం



జరుగుతుందని తెలిపారు. మహిళలను కోటీశ్వరులను చేయడమే లక్ష్యంగా ప్రభుత్వం పనిచేస్తుందని, మహిళల సంక్షేమం, ఆర్థిక అభివృద్ధి దిశగా ప్రభుత్వం వివిధ వ్యాపార రంగాలలో మహిళల భాగస్వామ్యాన్ని ప్రోత్సహించడం జరుగుతుందని, ఈ క్రమంలో మహిళా సమాఖ్య సభ్యులకు మండలానికి ఒకటి చొప్పున ఆర్ టి సి బస్సులు అందజేయడం జరిగిందని తెలిపారు. వ్యాపార అభివృద్ధి కొరకు వడ్డీ లేని రుణాలు, బ్యాంకు లింకేజీ రుణాలు అందించి తోడ్పాటు అందించడం జరుగుతుందని తెలిపారు. మహిళను ఇంటి పెద్దగా గుర్తిస్తూ ఇందిరమ్మ ఇండ్లు అందించడం జరుగుతుందని, మొదటి విడతలో చెన్నూర్ నియోజకవర్గానికి 3 వేల 500 ఇండ్లు కేటాయించడం జరిగిందని, 2వ విడతలో 2వేల ఇండ్లు కేటాయించడం జరుగుతుందని తెలిపారు. రేషన్ కార్డుల ద్వారా ప్రతి ఒక్కరికి సన్న బియ్యం, అర్హులకు 200 యూనిట్ల ఉచిత విద్యుత్ అందించడం జరుగుతుందని, రాష్ట్ర వ్యాప్తంగా 2 లక్షల మందికి పెన్షన్లు అందించేందుకు కార్యచరణ రూపొందించడం జరుగుతుందని తెలిపారు. విద్యావ్యవస్థను మరింత బలోపేతం చేసే దిశగా నియోజకవర్గానికి ఒకటి చొప్పున యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూళ్లు, అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ ఆధ్వర్యంలో ప్రభుత్వ పాఠశాలలను మౌలిక వసతుల సదుపాయాల కల్పనకు చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. అడ్వాన్సుడ్ టెక్నాలజీ సెంటర్ల ద్వారా యువతకు వివిధ వృత్తి విద్య కోర్సులలో నైపుణ్యాలు పెంపొందించి ఉద్యోగ అవకాశాలు కల్పించడం జరుగుతుందని తెలిపారు. వైద్య రంగాన్ని అభివృద్ధి చేస్తూ ప్రజల సంక్షేమం దిశగా చర్యలు తీసుకుంటున్నామని, ఈ క్రమంలో చెన్నూర్ లో 100 పడకల ఆసుపత్రి త్వరలో ప్రారంభించబోతున్నామని తెలిపారు. ఎలాంటి ఇబ్బందులు ఎదురైనా చెన్నూర్ నియోజకవర్గంలో వరి ధాన్యం కొనుగోలు ప్రక్రియ రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా విజయవంతంగా పూర్తి చేయడం జరిగిందని తెలిపారు. చెన్నూర్ నియోజకవర్గంలో త్వరలో స్టేడియం, నర్సింగ్ కాలేజ్ మంజూరుకు కృషి చేస్తామని తెలిపారు. మద్యం సేవించి వాహనాలు నడపకూడదని,, ప్రతి ఒక్కరూ చట్టాన్ని గౌరవించాలని, సి సి కెమెరాలు ఏర్పాటు చేయడం జరిగిందని, ప్రతి ఒక్కరు జాగ్రత్తగా వ్యవహరించాలని, పోలీసు శాఖ వారికి సహకరించాలని తెలిపారు. అనంతరం రోడ్డు భద్రత నియమాలపై కార్యక్రమానికి హాజరైన ప్రజలచే ప్రతిజ్ఞ చేయించారు. రామగుండం కమిషనర్ ఆఫ్ పోలీస్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ తప్పకుండా హెల్మెట్ ధరించాలని, మద్యం సేవించి వాహనాలు నడపకూడదని, రోడ్డు భద్రత నియమాలు తప్పనిసరిగా పాటించాలని, మైనర్లు వాహనాల నడపకూడదని తెలిపారు. జిల్లా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా 99 రోజుల ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. పారిశుధ్య కార్యక్రమాలలో ప్రజలు భాగస్వాములై పారిశుధ్య నిర్వహణకు సహకరించాలని తెలిపారు. ప్రభుత్వం ప్రజల సంక్షేమం కోసం అనేక పథకాలను అమలు చేస్తుందని, ఇందిరమ్మ ఇండ్లు, రేషన్ కార్డు, సన్న బియ్యం, మహిళా సంఘాలకు ఆర్ టి సి బస్సులు అందించడంతో పాటు రైతుల సంక్షేమంలో భాగంగా ధాన్యం కొనుగోలు ప్రక్రియను వేగంగా చేపట్టడం జరిగిందని తెలిపారు. అనంతరం మండలానికి చెందిన 28 మంది లబ్ధిదారులకు కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ చెక్కులు అందజేశారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు పాల్గొన్నారు.



## ఉప సర్పంచుల ఫోరమ్ మండల అధ్యక్షుడు గా బండి హరీష్

**చెన్నారావు పేట, జూన్ 11, ప్రజా తీర్పు ప్రతినిధి:**

చెన్నరావుపేట మండల ఉప సర్పంచుల ఫోరమ్ అధ్యక్షుడి గా అమీనాబాద్ గ్రామ ఉప సర్పంచ్ యువజన కాంగ్రెస్ మండల అస్యక్షుడు బండి హరీష్ ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్టు ఉప సర్పంచుల ఫోరమ్ జిల్లా అధ్యక్షుడు దండా నరేష్ పేర్కొన్నారు.ఈ రోజు నర్సంపేటనియోజకవర్గంలోనీ చెన్నరావుపేట మండల కేంద్రంలో ఉప సర్పంచ్ల ఫోరం జిల్లా అధ్యక్షులు దండా నరేష్ అధ్యక్షతన ఉప సర్పంచుల ఫోరమ్ మండల కమిటీ ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.ఈ సందర్భంగా ఉప సర్పంచ్ల ఫోరం మండల అధ్యక్షుడుగా బండి హరీష్ ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా ఉప సర్పంచుల ఫోరమ్ మండల అధ్యక్షుడు హరీష్ మాట్లాడుతూ గౌరవ ఎమ్మెల్యే దొంతి మాధవ రెడ్డి సహకారంతో ఉప సర్పంచ్ సమస్యలను ప్రభుత్వం దృష్టికితీసుకెళ్లిపరిష్కరిస్తానని ఫోరమ్ అధ్యక్షుడు గా ఎన్నిక కావడానికి సహకరించిన కాంగ్రెస్ మండల కమిటీకి ఆయా గ్రామాల ఉప సర్పంచులకు ధన్యవాదాలు తెలిపారు. వర్కింగ్ ప్రెసిడెంట్ గా మంతుర్తి అన్వేష్ ప్రధాన కార్యదర్శిగా మెరుగు బాబు, అధికార ప్రతినిధిగా కక్కర్ల రజిత, కోశాధికారిగా దొంతి శ్రీనివాస్, ఉపాధ్యక్షులుగా చాపల మధుకర్, లింగాల సారంగం, సహాయ కార్యదర్శులుగా బానోతు రవి, కార్యదర్శులుగా భూక్య హరీష్, బాదావత్ బిక్షపతి, ధారావత్ కవిత లు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు ఉప్పు రాజు బోడ సంపత్ ఉపాధ్యక్షులు మరియు చెన్నరావుపేట మండలంలోని ఆయా గ్రామాల ఉప సర్పంచులు పాల్గొన్నారు.



## నిషేధిత గంజాయి, మాదకద్రవ్యాలకు యువత దూరంగా ఉండాలి

- వెల్గటూర్ ఎస్సై పి. ఉదయ్ కుమార్
- రాజారాంపల్లిలో బాంబు, డాగ్ స్క్వాడ్ లతో తనిఖీలు

**( ఎలుక భగవాన్ యాదవ్, ప్రజాతీర్పు, ఎండపల్లి) జూన్ 11::**

యువత నిషేధిత గంజాయి, మాదకద్రవ్యాలకు దూరంగా ఉండాలని, వాటికి బానిసై భవిష్యత్తు నాశనం చేసుకోవద్దని వెల్గటూర్ ఎస్సై పి.ఉదయ్ కుమార్ సూచించారు. జగిత్యాల జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ ఆదేశాల మేరకు, డీఎస్పీ పురుషోత్తం రెడ్డి సూచన లతో , ధర్మపురి సిఐ రాం నర్సింహారెడ్డి నేతృత్వంలో ఎండపల్లి మండలంలోని రాజారాంపల్లి లో యాంటి డ్రగ్స్, నారకోటిక్ టీం వారి ట్రెయిన్డ్ డాగ్ స్క్వాడ్ తో ప్రధాన ప్రాంతాలలో,పలు పాన్ షాప్ లలో, హోటళ్లలో, కిరాణా దుకాణాల్లో గంజాయి, ఇతర నిషేధిత మాదక ద్రవ్యాల కోసం విస్తృత తనిఖీలు చేపట్టారు. ఈ సందర్భంగా ఎస్సై ఉదయ్ కుమార్ మాట్లాడుతూ ఎవరైనా గంజాయి విక్రయాలు లేదా వినియోగం నిర్వహిస్తున్నట్లు తెలిసిన వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని, జిల్లాలో మాదక ద్రవ్యాల నిర్మూలన కోసం ప్రత్యేక నిఘా కొనసాగుతుందని, తనిఖీలు నిరంతరం కొనసాగుతాయని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో వెల్గటూర్ పోలీస్ స్టేషన్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.




## ప్రయివేట్ విద్యాసంస్థల్లో జర్నలిస్టుల పిల్లలకు ఉచిత విద్యను అందించాలి

**నర్సంపేట జూన్ 11 (ప్రజా తీర్పు)**

జర్నలిస్టుల పిల్లలకు ప్రైవేటు, కార్పొరేట్ విద్యాసంస్థల్లో 100శాతం రాయితీతో ఉచిత విద్యావకాశాలను కల్పించాలని టీడబ్ల్యూజేఎఫ్ వరంగల్ జిల్లా నాయకులు వరంగల్ కలెక్టర్ డాక్టర్ సత్య శారదను ను కోరారు. బుధవారం కలెక్టరేట్ లో కలెక్టర్ కు వినతి పత్రం అందజేశారు. వరంగల్ డీ ఈ ఓ రంగయ్య నాయుడుకు వినతిపత్రం అందించారు. కార్యక్రమం లో టీ డబ్ల్యూజేఎఫ్ వరంగల్ జిల్లా అధ్యక్షుడు పొడేటి అశోక్, జిల్లా కార్యదర్శి చిలువేరు శ్రీకాంత్, రాష్ట్ర ఎగ్జిక్యూటివ్ కౌన్సిల్ మెంబర్ మచ్చిక వెంకటేశ్వర్లు, వరంగల్ జిల్లా కోశాధికారి గాయపు రాజు రెడ్డి, రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు ఈర్ల సురేందర్, జాతీయ కౌన్సిల్ సభ్యులు అనంతుల రమేష్ గౌడ్, నాయకులు బండారి బాబు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వరంగల్ జిల్లాలో దారిద్ర్య రేఖకు దిగువ (బి.పి.ఎల్.) ఉన్న జర్నలిస్టులు వివిధ ఛానళ్లు, పత్రికలలో పని చేస్తూ జీవనాన్ని సాగిస్తున్నారని వారు కలెక్టర్ కు తెలిపారు. ప్రభుత్వానికి, ప్రజలకు మధ్య వారధిగా ఉంటూ వృత్తి ధర్మాన్ని కొనసాగిస్తున్నారని చెప్పారు. కావున జర్నలిస్టుల పిల్లలకు జిల్లాలోని ప్రైవేట్, కార్పొరేట్ పాఠశాలల్లో, కళాశాలల్లో 100 శాతం ఫీజు రాయితీ ఇస్తూ ఉచిత విద్యను అందించాలని కోరారు. ఈ విషయం పై జిల్లా విద్యాశాఖ అధికారులకు తగు ఆదేశాలు జారీ చేయగలరని విజ్ఞప్తి చేశారు.

## పొలాలు.. చేలల్లో మద్యం సీసాలు వేయవద్దు...

### జాతీయ మానవత వెలుగు అవార్డు గ్రహీత దార మధు

**మంథని, జూన్ 11 (ప్రజాతీర్పు)**



వ్యవసాయ పొలాలు, చేలల్లో మద్యం సేవించి ఖాళీ సీసాలను నిర్లక్ష్యంగా పడేయవద్దని జాతీయ మానవత వెలుగు అవార్డు గ్రహీత దార మధు ప్రజలను కోరారు. పొలాల్లో, చేలల్లో పడేసిన గాజు సీసాలు పగిలి రైతులకు, వ్యవసాయ కూలీల కాళ్లకు గాయాలు అయ్యే ప్రమాదం ఉందన్నారు. ముఖ్యంగా పంట పనుల సమయంలో రైతులు, కూలీలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. మద్యం సేవించిన తర్వాత ఖాళీ సీసాలను ఎక్కడ పడితే అక్కడ వేయకుండా చెత్త సేకరణ కేంద్రాలకు లేదా తగిన ప్రదేశాల్లో వేయాలని సూచించారు. పొలాలు, చేలల్లో పడేసిన సీసాలు కేవలం రైతులకు, కూలీలకే కాకుండా పశువులకు కూడా హానికరంగా మారుతున్నాయని పేర్కొన్నారు. గ్రామాల పరిశుభ్రతతో పాటు రైతుల భద్రతను దృష్టిలో ఉంచుకుని ప్రతి ఒక్కరూ సామాజిక బాధ్యతతో వ్యవహరించాలని అన్నారు. రైతుల శ్రమను గౌరవిస్తూ పొలాలు, చేలల్లో మద్యం సీసాలు వేయకుండా సహకరించాలని, పరిశుభ్రమైన వాతావరణ పరిరక్షణకు అందరూ తమ వంతు బాధ్యతను నిర్వర్తించాలని దార మధు విజ్ఞప్తి చేశారు. రైతుల శ్రమను గౌరవిస్తూ పొలాలు, చేలల్లో మద్యం సీసాలు వేయకుండా సహకరించాలని ఆయన కోరారు.




## గోపా ఆధ్వర్యంలో పదోతరగతి విద్యార్థులకు ప్రతిభా పురస్కారాలు

### జూన్ 13 వరకు గౌడ విద్యార్థుల నుంచి దరఖాస్తుల స్వీకరణ

**(దుర్గం నగేష్ , ప్రజా తీర్పు పెద్దపల్లి జిల్లా స్టాఫ్ రిపోర్టర్), జూన్ 11 :**

పదో తరగతి పరీక్షల్లో ప్రతిభ కనబరిచిన గౌడ విద్యార్థులను ప్రోత్సహించేందుకు గౌడ అఫీషియల్స్ అండ్ ప్రొఫెషనల్స్ అసోసియేషన్ (గోపా) ముందుకొచ్చింది. పెద్దపల్లి జిల్లాకు చెందిన పదో తరగతి విద్యార్థుల్లో 500కు పైగా మార్కులు సాధించిన వారికి ప్రతిభా పురస్కారాలు అందజేయనున్నట్లు గోపా ప్రతినిధులు తెలిపారు. పురస్కారాలకు అర్హులైన విద్యార్థులు తమ పదో తరగతి మార్కుల మెమోలు, అవసరమైన వివరాలను జూన్ 13 మధ్యాహ్నం 12 గంటలలోపు మండ రమేష్‌గౌడ్ (9849309888), కొక్కిస దేవేందర్‌గౌడ్ (9989199842)లకు పంపించాలని సూచించారు. గడువులోగా అందిన దరఖాస్తులను మాత్రమే పరిశీలించి అర్హులను ఎంపిక చేయనున్నట్లు వెల్లడించారు. ఎంపికైన విద్యార్థులకు జూన్ 14న ఉదయం 10 గంటలకు గోదావరిఖనిలోని సాయిలీలా రెసిడెన్సీ ఫంక్షన్ హాల్‌లో నిర్వహించే ప్రత్యేక కార్యక్రమంలో ప్రతిభా పురస్కారాలు, షీల్డ్స్ ప్రదానం చేయనున్నట్లు నిర్వాహకులు తెలిపారు. విద్యార్థుల్లో విద్యాపట్ల ఆసక్తిని పెంపొందించడం, ప్రతిభను గుర్తించి ప్రోత్సహించడం లక్ష్యంగా ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు గోపా నాయకులు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు, తల్లిదండ్రులు, గౌడ సంఘ నాయకులు, రాష్ట్ర, జిల్లా కమిటీ సభ్యులు, పలువురు ప్రముఖులు పాల్గొననున్నట్లు తెలిపారు. ఈ సమావేశంలో గోపా జిల్లా అధ్యక్షుడు మండ రమేష్‌గౌడ్, ప్రధాన కార్యదర్శి బందారపు యాదగిరిగౌడ్, కోశాధికారి కొక్కిస దేవేందర్‌గౌడ్, జిల్లా ఉపాధ్యక్షుడు అడ్డగుంట రాజేందర్‌గౌడ్, కార్యనిర్వాహక కార్యదర్శి బుర్ర తిరుపతిగౌడ్, సంయుక్త కార్యదర్శి అంతటి చిరంజీవిగౌడ్, తిరుమల సురేందర్‌గౌడ్, కార్యవర్గ సభ్యులు బైరగోని రవీందర్‌గౌడ్, మండ శ్రీనివాస్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.



## చిన్నారులను ఆశీర్వదించిన మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి

**నర్సంపేట జూన్ 11 (ప్రజా తీర్పు)**

నెక్కొండ మండలం పెద్దకొర్పోల్ గ్రామ బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు మట్టే ప్రభాకర్ రవళి కుమార్తెల నూతన వస్త్ర ఫల పుష్పలంకరణ కార్యక్రమానికి హాజరై చిన్నారులను ఆశీర్వదించిన నర్సంపేట మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి ఈ కార్యక్రమంలో నెక్కొండ మండల టిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులుసంగని సూరయ్య, మండల ప్రధాన కార్యదర్శి తాటిపల్లి శివకుమార్, మాజీ జెడ్పిటిసి లావుడియా సరోజ హరికిషన్ నాయక్, మండల నాయకులు కట్కూరి నరేందర్ రెడ్డి, కారింగుల సురేష్ గౌడ్, పొడిసెట్టి సత్యం,దేవనబోయిన వీరభద్రం, ఈదునూరి వెంకన్న, గ్రామ మాజీ సర్పంచ్ పాషా, పార్టీ అధ్యక్షులు బాదావత్ శోభన్, ఉపసర్పంచ్ రాజ మహేందర్, కీర్తి నిత్యానందం, కోడూరు వీరస్వామి, జంపాల లక్ష్మణ్, బాదావత్ బద్య తదితరులు పాల్గొన్నారు.

## ఇథనాల్ పెట్రోల్‌పై ఎక్సైజ్ పన్ను మినహాయింపు

అధిక మొత్తంలో ఇథనాల్ కలిపిన పెట్రోల్ అమ్మకాల్ని ప్రోత్సహించే దిశగా కేంద్రం అడుగులు వేస్తున్నది. ఈ22, ఈ25, ఈ27, ఈ30 పెట్రోల్ అమ్మకాలపై ఎక్సైజ్ పన్నును మినహాయిస్తూ కేంద్రం నిర్ణయం తీసుకుంది. బ్యూరో ఆఫ్ ఇండియన్ స్టాండర్డ్స్ నిర్దేశించిన ప్రమాణాలకు అనుగుణంగా ఈ మిశ్రమాలు (ఈ22, ఈ25, ఈ27, ఈ30) ఉండాలని పేర్కొంటూ.. కేంద్రం తాజాగా నోటిఫికేషన్లను విడుదల చేసింది. వీటి అమ్మకాలపై ఎక్సైజ్ పన్నును మినహాయిస్తున్నట్టు పేర్కొన్నది. భారత్ ఈ20 (20శాతం ఇథనాల్) కార్యక్రమాన్ని నిర్దేశిత సమయం కన్నా ముందే సాధించింది. ముడి చమురు దిగుమతుల భారాన్ని, కార్బన్ ఉద్గారాలను తగ్గించటం, దేశీయంగా జీవ ఇంధనాలకు డిమాండ్‌ను పెంచటాన్ని కేంద్రం లక్ష్యంగా పెట్టుకుంది.

# కేంద్ర పథకాలు రాష్ట్రంలో అమలు చేయించాలి

- గవర్నర్‌ను కోరిన ఎమ్మెల్సీ మల్క కొమరయ్య
- 22 కేంద్ర సంక్షేమ పథకాల అమలుపై ప్రత్యేక విజ్ఞప్తి

**(దుర్గం నగేష్ ప్రజా తీర్పు పెద్దపల్లి జిల్లా స్టాఫ్ రిపోర్టర్), జూన్ 11 :**

కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలన్నీ తెలంగాణలో సమర్థవంతంగా అమలు అయ్యేలా రాష్ట్ర ప్రభుత్వాన్ని ఆదేశించాలని ఉపాధ్యాయ ఎమ్మెల్సీ మల్క కొమరయ్య రాష్ట్ర గవర్నర్ శివ్ ప్రతాప్ శుక్లాను కోరారు. ఈ మేరకు గురువారం లోక్ భవన్‌లో గవర్నర్‌ను కలిసి ప్రత్యేక విజ్ఞప్తి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ మల్క కొమరయ్య మాట్లాడుతూ, దేశ ప్రజల సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకుని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నేతృత్వంలోని కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న పలు పథకాలు తెలంగాణ రాష్ట్రంలో పూర్తిస్థాయిలో అమలు కావడం లేదని గవర్నర్ దృష్టికి తీసుకెళ్లినట్లు తెలిపారు. ముఖ్యంగా జల్ జీవన్ మిషన్, ప్రధాన్ మంత్రి



సురక్షా బీమా యోజన, ప్రధాన్ మంత్రి ఫసల్ బీమా యోజన, సాయిల్ హెల్త్ కార్డు తదితర మొత్తం 22 కేంద్ర పథకాల అమలులో రాష్ట్ర ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందని ఆరోపించారు. అతివృష్టి, అనావృష్టి వంటి ప్రకృతి వైపరీత్యాల కారణంగా పంటలు దెబ్బతిన్నప్పుడు రైతులకు ఆర్థిక భరోసా కల్పించేందుకు కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన ప్రధాన్ మంత్రి ఫసల్ బీమా యోజనను తెలంగాణలో అమలు చేయకపోవడం వల్ల రైతులు తీవ్రంగా నష్టపోతున్నారని ఆయన పేర్కొన్నారు. రైతుల సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకుని ఈ పథకాన్ని తక్షణమే అమలు చేయాల్సిన అవసరం ఉందని గవర్నర్‌కు వివరించినట్లు తెలిపారు. కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న ప్రజా సంక్షేమ పథకాల ప్రయోజనాలు రాష్ట్ర ప్రజలందరికీ అందేలా చర్యలు తీసుకోవాలని, సంబంధిత శాఖలకు తగిన ఆదేశాలు జారీ చేయాలని ఎమ్మెల్సీ మల్క కొమరయ్య గవర్నర్‌ను కోరారు. ఈ మేరకు కేంద్ర పథకాల అమలుకు సంబంధించిన వివరాలతో కూడిన ప్రతినిధి పత్రాన్ని సమర్పించినట్లు తెలిపారు.

# రైతుకు అండగా సూర్యాపేట పోలీస్

- రైతు బ్యాంక్ అకౌంట్ నుండి దొంగతనానికి గురైన రూ.1,80,000/- సొత్తు రికవరీ.
- మరో వ్యాపారి అకౌంట్ నుండి దొంగతనానికి గురైన రూ.90 వేల నగదు రికవరీ.

**(అనంతుల శ్రీనివాస్ గౌడ్, ప్రజా తీర్పు సూర్యాపేట జిల్లా ప్రతినిధి) జూన్ 11**



తుంగతుర్తి మండలం అన్నారం గ్రామానికి చెందిన రైతు ఉప్పల ఉప్పలయ్య గత నెల 22వ తేదీన సూర్యాపేట నుండి తుంగతుర్తి మీదుగా అన్నారం గ్రామానికి బస్సులో వెళ్లే సమయంలో మార్గం మధ్యలో సెల్ ఫోన్ దొంగతనానికి గురైంది, తుంగతుర్తి వచ్చిన తర్వాత ఫోన్ చూసుకుంటే కనిపించలేదు ఫోన్ పోయినది అని గుర్తించాడు. వరి ధాన్యం అమ్మగా వచ్చిన డబ్బులు బ్యాంక్ అకౌంట్ లో ఉన్నాయి, ఫోన్ దొంగిలించిన వ్యక్తులు అదే రోజు రైతు ఫోన్ లో ఉన్న మని యాప్ యూపిఐ ల పిన్ నంబర్ గుర్తించి, దాని ద్వారా దఫాల వారీగా 1 లక్ష 80 వేల రూపాయలు డబ్బులు నిందితుల తెలిసిన వారి వివిధ అకౌంట్ లలోకి పంపి డ్రా చేసినారు. దీనిపై తుంగతుర్తి పీస్ నందు బాధితుడు పిర్యాదు చేసినాడు. మరొక వ్యక్తి తుంగతుర్తి గ్రామానికి చెందిన వ్యాపారి దుగ్యాల వెంకటేశ్వరరావు తుంగతుర్తి నుండి సూర్యాపేటకు బస్సులో వెళ్లే క్రమంలో వేలుగుపల్లి గ్రామ శివారులో వెళ్ళేసరికి అతని ఫోన్ దొంగతనానికి గురైంది, ఇతని బ్యాంక్ లో ఉన్న డబ్బు రూ.97800/- మని యాప్ ల ద్వారా ఇతర అకౌంట్ లకు పంపి దొంగతనం చేసినారు. దీనిపై తుంగతుర్తి పీస్ నందు బాధితుడు పిర్యాదు చేయగా ఐటి చట్టాల ప్రకారం రెండు కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు. రైతుకు న్యాయం చేయాలి ఆరుగాలం కష్టపడి సంపాదించిన డబ్బులు రికవరీ రైతుకు ఇవ్వాలనే సంకల్పంతో కేసు దర్యాప్తు చేశాము. కేసు దర్యాప్తులో ఉండగా, పోలీస్ శాఖ సాంకేతికత ఆధారాలు ఇతర ఆధారాల ద్వారా ఈ రోజు అనగా తేదీ:11.06.2026 ఉదయం 09.30 గంటల సమయంలో తుంగతుర్తి సబ్-ఇన్స్పెక్టర్, జిల్లా సి.సి.ఎస్ సిబ్బంది కలిసి తుంగతుర్తి బస్టాండ్ వద్ద వాహన తనిఖీలు నిర్వహిస్తున్నారు. ఆ సమయంలో తుంగతుర్తి వైపు నుండి ఒక మారుతి స్విఫ్ట్ డిజైర్ కారు (నెంబర్: ూ12జుజీ9817) పై అనుమానం వచ్చి తనిఖీ చేయగా, అందులో ఉన్న ముగ్గురు (03) నిందితులను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రము నంద్యాల జిల్లా డ్రోన్ గ్రామానికి చెందిన సెంట్రింగ్ పని చేసే పాముల రాములు అలియాస్ ఎరుకల రాము గా గుర్తించడం జరిగినది. ఇతనితోపాటు కారులో మరో ఇద్దరు మైనర్లను గుర్తించడం జరిగినది. ఈ నిందితులు గ్రామాలకు వెళ్లే ప్రయాణికులు ఉండే బస్టాండ్ ల ప్రయాణికుల ను లక్ష్యంగా చేసుకుని మొబైల్ ఫోన్లను దొంగతనం చేస్తారు. బాధితులు తమ ఫోన్లకు సులభంగా ఊహించగలిగే స్క్రీన్ లాక్ పిన్ (ౄ×చీ) లేదా గూగుల్ పే (+శీశీస్త్రశ్రీవ ౌఖుఎ), ఫోన్ పే (ౄష్ట్రశీఅవూవ), పేటిఎం (ౌఖువ్ఎ) లాంటి యాప్‌లకు సులభమైన యూపీఐ పిన్ (ఖూ× ౄ×చీ) (ఉదాహరణకు: 0000, 1234, 123456, 2580, 1111) పెట్టుకుంటే, నిందితులు వాటిని తెరుస్తారు. ఆ యాప్స్ ద్వారా పెట్రోల్ బంకులు మరియు బట్టల దుకాణాలకు డబ్బులను బదిలీ (ౡతీుఅంటవతీ) చేసి, ఆయా వ్యాపార సంస్థల నుండి నగదును చేతికి తీసుకుంటారు. ఇదే పద్ధతిలో తుంగతుర్తి మండలం అన్నారం గ్రామానికి చెందిన రైతు ఉప్పల ఉప్పలయ్య యొక్క మొబైల్ ను దొంగలించి మొబైల్ ఫోన్ లో ఉన్న మని యాప్ పిన్ గు గుర్తించి దాని ద్వారా ?1,80,000/- దొంగిలించారు, తుంగతుర్తి కి చెందిన వ్యాపారి దుగ్యాల వెంకటేశ్వరరావు ఫోన్ దొంగిలించిన ఫోన్ ద్వారా ?97,000/- చొప్పున మోసపూరితంగా బదిలీ చేసి దొంగిలించారు. 2 లక్షల 70 వేల నగదు, 27 సెల్ ఫోన్లు, ఒక కారు స్వాధీనం చేసుకోవడం జరిగినది. బస్సులలో ప్రయాణం చేసే ప్రయాణికులను లక్ష్యంగా చేసుకుని మొబైల్ ఫోన్లను దొంగలించి ఆ ఫోన్లో ఉన్న మనీ యాప్ ల యొక్క పిన్ నెంబర్లను చేధించి తద్వారా తెలిసిన వారి అకౌంట్లకు డబ్బులు బదిలీ చేసి దొంగతనాలకు పాల్పడుతున్నారు. కావున ప్రజలు బ్యాంక్ ఖాతాలు ఉపయోగించే మొబైల్ లకు బలమైన సీక్రెట్ పాస్వర్డ్ ను పెట్టుకోవాలని, అలాగే మనీ యాప్లకు కూడా సాధారణ పిన్ నెంబర్లు 1234 లాంటివి, ఫోన్ నెంబర్లు, పుట్టిన తేదీలు కాకుండా బలమైన పిన్ నెంబర్లను పెట్టుకోవాలని ఈ సందర్భంగా ప్రజలకు తెలియజేస్తున్నాము. కేసు పర్యవేక్షణ చేసిన డిఎస్పీ ప్రసన్న కుమార్ ను, కేసు చేదనలో బాగా పని చేసిన సిసిఎస్ ఇన్స్పెక్టర్ శివకుమార్, ఎస్ఐ యాదవేందర్ రెడ్డి, హరికృష్ణ, తుంగతుర్తి ఎస్ఐ క్రాంతి కుమార్, పోలీస్ టెక్నికల్ టీం ఆర్ఎస్ఐ రాజశేఖర్, ఏఎస్ఐ వెంకన్న, హెడ్ కానిస్టేబుల్ సాగర్ రావు, కానిస్టేబుల్ మల్లేష్, ఆనంద్, శివ, సతీట్, ప్రభాకర్, మహేష్, సైదులు, రవి లను ఎస్పి గారు అభినందించి రికార్డ్స్ అందించారు జరిగినది.



## శ్రీరాంపూర్ సమావేశంలో సింగరేణి బకాయిల విడుదలపై స్పష్టత ఇవ్వాలి-CITU

**(దండే భూమన్న ప్రజా తీర్పు మంచిర్యాల జిల్లా ప్రతినిధి) జూన్ 11**

ఈనెల గోదావరిఖనిలో 13, 14 వ తేదీలలో జరుగు ఆలిండియా కోల్ వర్కర్ ప్రిపరేషన్ వర్కింగ్ కమిటీ సమావేశాల వాల్ పోస్టర్ను ఫిట్ కమిటీ ఆధ్వర్యంలో ఆవిష్కరించడం జరిగింది. అనంతరం ఆయన మాట్లాడుతూ కోల్ బెల్ట్ ప్రాంతానికి వస్తున్న ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క స్వంతింటి కల, అలవెన్సులపై ఐటి మాఫీ తో పాటు సింగరేణి బకాయిల చెల్లింపు తేదిని చెప్పాలని డిమాండ్ చేసారు.ప్రస్తుతం కేంద్ర రాష్ట్రాలు అవలంబిస్తున్న విధానాల దృష్ట్యా బిజెపి ప్రభుత్వం తీసుకువచ్చిన లేబర్ కోడలను అడ్డుపెట్టుకొని వేచిబోడును లేకుండా చేయాలని చూస్తున్నానని రేపు జరగబోయే సమావేశాల్లో అన్ని యూనియన్లను ఐక్యం చేసి మెరుగైన వేజ్ బోర్డు సాధనకు ఐక్య పోరాటాలకు రూపకల్పన చేస్తామని లేబర్ కోడలా రద్దునకు కూడా ఎనర్జీ సెక్టర్ ను ఏకం చేసే విషయంపై కూడా చర్చిస్తామని మరియు కోల్ ఇండియా సింగరేణి పరిరక్షణకు పలు కీలక తీర్మానాలు చేయబోతున్నామని తెలిపారు ప్రస్తుత సింగరేణిలో ఉన్న సమస్యలపై స్పందిస్తూ ఐక్య పోరాటాలతోనే కార్మిక సమస్యలన్నీ పరిష్కారమవుతాయని, కానీ కార్మికులను కార్మిక సంఘాలను మోసం చేసే విధంగా ఉన్నదని, లేబర్ కమిషనర్ నిర్వహించిన ఎన్నికల 2సం. రాల కాలపరిమితి ముగిసిన తర్వాత సమ్మె నోటీసు ఇవ్వడం చూస్తుంటే ఇన్ని రోజులు సమ్మె నోటీసు ఇవ్వక ఇప్పుడు ఒంటరిగా సమ్మె నోటీసు ఇవ్వడం ఐక్య పోరాటాల స్ఫూర్తిని దెబ్బతీయటమేనన్నారు. ప్రతి స్ట్రక్చర్ సమావేశాల అనంతరం యాజమాన్యం సానుకూలంగా స్పందించిందంటూ ప్రకటిస్తూనే ఎన్నికలు సమీపిస్తున్న తరుణంలో ఒంటరిగా సమ్మె నోటీసు ఇచ్చి లబ్ధి పొందాలని చేసే ప్రయత్నం సరికాదని అన్నారు. ౫జ లో ఇటీవల అన్ని కార్మిక సంఘాలు కలిసి చేసిన పోరాటం గుర్తు లేదా అని ప్రశ్నించారు. అగ్రిమెంట్ల ప్రకారం కార్మికులకు రావాల్సిన హక్కులను రాజకీయ జోక్యంతో తమ ఇష్టానుసారం చేస్తుంటే సర్కార్ సంఘం, యాజమాన్య అనుకూల సంఘాలు మా గొప్ప అంటే మా గొప్ప అంటూ పోటీపడి ప్రకటించుకోవడం విడ్డూరంగా ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఫిట్ సెక్రటరీ బద్రి.ఆదర్శ్ అసిస్టెంట్ సెక్రటరీ చీకటి.వంశీ, గని కార్మికులు పాల్గొన్నారు.

## ప్రమాదకర గర్భధారణకు విజయవంతమైన చికిత్స

### తల్లి, శిశువును కాపాడిన పెద్దపల్లి జిల్లా ఆసుపత్రి వైద్య బృందం

**(దుర్గం నగేష్, ప్రజా తీర్పు పెద్దపల్లి జిల్లా స్టాఫ్ రిపోర్టర్), జూన్ 11:**



ప్రమాదకర గర్భధారణ సమస్యతో బాధపడుతున్న ఓ గర్భిణికి పెద్దపల్లి జిల్లా ప్రభుత్వ ఆసుపత్రి వైద్యులు విజయవంతంగా శస్త్రచికిత్స నిర్వహించి తల్లి, శిశువును క్షేమంగా కాపాడారు. పెద్దపల్లి జిల్లా కాల్వ శ్రీరాంపూర్ మండలం పెద్దరాతుపల్లి గ్రామానికి చెందిన 27 ఏళ్ల గర్భిణి గత కొంతకాలంగా జిల్లా ఆసుపత్రిలో యాంటినేటల్ చెకప్‌లు చేయించుకుంటున్నారు. సాధారణ అల్ట్రాసౌండ్ పరీక్షలో ఆమెకు పూర్తి ప్లాసెంటా ప్రీవియా ఉన్నట్లు వైద్యులు గుర్తించారు. ప్లాసెంటా గర్భాశయ ద్వారాన్ని పూర్తిగా కప్పి ఉన్నట్లు తేలడంతో, తదుపరి నిర్వహించిన ఎంఆర్ఐ పరీక్షలో కూడా అదే నిర్ధారణ అయింది. ఇది ప్రసవ సమయంలో తీవ్రమైన రక్తస్రావానికి దారితీసే అత్యంత ప్రమాదకర పరిస్థితి కావడంతో ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ కె. శ్రీధర్ సూచనల మేరకు వైద్య బృందం అప్రమత్తమైంది. శస్త్రచికిత్స కోసం నాలుగు యూనిట్ల రక్తాన్ని ముందుగానే సిద్ధం చేసి, అన్ని జాగ్రత్తలతో సిజేరియన్ శస్త్రచికిత్స నిర్వహించారు. శస్త్రచికిత్స సమయంలో సంభవించిన రక్తస్రావాన్ని సమర్థవంతంగా నియంత్రించి, తల్లి మరియు శిశువును క్షేమంగా ఉంచడంలో వైద్యులు విజయవంతమయ్యారు. ప్రస్తుతం తల్లి, బిడ్డ ఇద్దరూ ఆరోగ్యంగా ఉన్నట్లు వైద్యులు తెలిపారు. తల్లి, శిశువు క్షేమంగా ఉండటంతో కుటుంబ సభ్యులు ఆనందం వ్యక్తం చేస్తూ ఆసుపత్రి సూపరింటెండెంట్‌తో పాటు వైద్య బృందానికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ శస్త్రచికిత్సలో గైనకాలజిస్టులు డాక్టర్ మంజుల, డాక్టర్ శ్రీదేవి పాల్గొనగా, అనస్థీషియా వైద్యులుగా డాక్టర్ చంద్రశేఖర్, డాక్టర్ కృష్ణవేణి సేవలందించారు. శస్త్రచికిత్సను విజయవంతంగా నిర్వహించిన వైద్య బృందాన్ని, ఆపరేషన్ థియేటర్ సిబ్బందిని ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ కె. శ్రీధర్ ప్రత్యేకంగా అభినందించారు.

# పెంబి మండలం గ్రామాల అభివృద్ధికి చర్యలు

### జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా

**నిర్మల్ జిల్లా ప్రతినిధి,జూన్ 11(ప్రజాతీర్పు ):**



పెంబి మండలంలోని పలు గ్రామాల్లో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా, ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్ తో కలిసి క్షేత్రస్థాయిలో పర్యటించి తెలుసుకున్నారు. ఇటిక్యాల తండా, కోలం గూడా, చాకిరేవు, గమ్మెన ఎంగ్లాపూర్, ధూందారి, చేర్యాల కడెం మండలంలోని మిద్దెచింతల, అల్లంపల్లి, ఇస్లాంపూర్, అడ్డాల తిమ్మాపూర్, తదితర గ్రామాల్లో పర్యటించారు. ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణంలో ఉన్న అడ్డంకులు తొలగించేలా తగు చర్యలు తీసుకునేలా సంబంధిత శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని అన్నారు. గ్రామాలకు కమ్యూనికేషన్ వ్యవస్థ మెరుగు పరిచేలా రెవెన్యూ భూమిలో సెల్ టవర్ ఏర్పాటు చేస్తామని పేర్కొన్నారు. ప్రజలకు సురక్షిత త్రాగునీరు అందించేలా చొరవ చూపుతామని చెప్పారు. నాణ్యమైన విద్యుత్ సౌకర్యం కల్పించేందుకు చర్యలు చేపట్టాలన్నారు. మెరుగైన రోడ్డు రవాణా కల్పించేందుకు అవసరమైన చోట ఐరన్ బ్రిడ్జిలు ఏర్పాటు చేసి ప్రజలకు ఇబ్బందులు తొలిగించాలని చెప్పారు. ఆయా గ్రామాలలో ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలని వివరించారు. ఎఎన్ఎం, ఆశాలు స్థానిక ప్రజలకు అందుబాటులో ఉండాలని తెలిపారు. నిరంతరం పరిశుధ్య పనులు కొనసాగించాలన్నారు. కోలం గూడాలో మొక్కలు నాటారు. అక్కడ నుంచి రోడ్డు సౌకర్యం లేని పలు గ్రామాలకు ఎమ్మెల్యే, కలెక్టర్ లు అధికారులతో కలిసి బైక్ పై పలు గ్రామాలు తిరిగారు. గమ్మెన ఎంగ్లాపూర్ గ్రామంలో బిఎస్ఎన్ఎల్ సెల్ టవర్ ఏర్పాటు చేయనున్న ప్రదేశాన్ని పరిశీలించారు. టవర్ ఏర్పాటుకు స్థలాన్ని ఇచ్చిన గ్రామ రైతు చిన్నయ్యను అభినందించారు. స్థలాన్ని వెంటనే బిఎస్ఎన్ఎల్ కు అప్పగించి, పనులు ప్రారంభం చేయించి, గ్రామస్తులకు మొబైల్ సిగ్నల్స్ సమస్యలు తీరుస్తామన్నారు. రాళ్ళవాగు పై ఐరన్ బ్రిడ్జి ఏర్పాటు చేస్తామని పేర్కొన్నారు.ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్ మాట్లాడుతూ పెంబి, కడెం మండలాలలోని పలు గ్రామాలలో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను అధికారులు సమన్వయంతో వ్యవహరించి పరిష్కరించాలని ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్ అన్నారు. పెంబి, కడెం మండలాలలో ఇందిరమ్మ ఇండ్లు, రోడ్లు, వంతెనలు, సెల్ టవర్లు, తదితర మౌలిక సదుపాయాల కల్పన పనుల్లో అటవీ నిబంధనల కారణంగా ఆలస్యం జరుగుతుందని అన్నారు. ఇప్పటికే పలుమార్లు సమస్యల పరిష్కారం పై అధికారులతో సమావేశాలు నిర్వహించడంతోపాటు, రెవెన్యూ శాఖ మంత్రి తో కూడా సమస్యల ప్రస్తావన జరిగిందని అన్నారు. త్వరలోనే మరోసారి మంత్రిని కలిసి, అటవీ అనుమతుల కారణంగా ఆగిపోయిన ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారుల వివరాలు వెల్లడిస్తామని పేర్కొన్నారు. అటవీ అధికారులు తమ పరిధిలో ఉన్న అంశాల పరిష్కారంలో ఆలస్యం చేయకూడదని వివరించారు. అటవీ ప్రాంతాల్లో నివసించే ప్రజలందరికీ మెరుగైన సౌకర్యాలు కల్పిస్తామని తెలిపారు. ఇస్లాంపూర్ గ్రామంలో గ్రామపంచాయితీ, అంగన్వాడి భవనాలు ప్రారంభించారు. ఈ పర్యటనలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ బి. వెంకటేశ్వర్లు, అటవీ అధికారి సుశాంత్ సుఖదేవ్ బోబడే, డిఆర్డిఓ విజయలక్ష్మి., డిపివో శ్రీనివాస్, డిఎంహెచ్ఓ రాజేందర్, వివిధ శాఖల అధికారులు స్థానిక గ్రామాల ప్రజాప్రతినిధులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.



## పైడిమడుగులో శ్రీ శుక్రవారం దేవి ఆలయ వార్షికోత్సవాలు ఘనంగా ప్రారంభం

**కోరుట్ల జూన్ 11 ప్రజాతీర్పు**

జగిత్యాల జిల్లా కోరుట్ల మండలంలోని పైడిమడుగు గ్రామంలో శ్రీ శుక్రవారం దేవి ఆలయ 14వ వార్షికోత్సవ వేడుకలు గురువారం భక్తిశ్రద్ధల మధ్య ఘనంగా ప్రారంభమయ్యాయి. ఉత్సవాల్లో భాగంగా ఉదయం అమ్మవారికి ప్రత్యేక అభిషేకాలు నిర్వహించారు. అనంతరం దేవతా మండపారాధన, యాగశాల ప్రవేశం, అగ్నిప్రతిష్ట కార్యక్రమాలను వేద పండితులు శాస్త్రోక్తంగా నిర్వహించారు. అలాగే దుర్గామాత చండి హోమంతో పాటు పలు ప్రత్యేక హోమాలు నిర్వహించి లోకక్షేమం, గ్రామాభివృద్ధి కోసం ప్రార్థనలు చేశారు. ఆలయ ప్రాంగణం భక్తులతో కిక్కిరిసిపోగా, ప్రత్యేక పూజలు, ఆధ్యాత్మిక కార్యక్రమాల్లో మహిళలు, యువకులు, వృద్ధులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. భక్తులు అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించి ఆశీర్వాదాలు పొందారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ అధ్యక్షుడు గడికొప్పుల గోపాల్ మాట్లాడుతూ, ప్రతి సంవత్సరం నిర్వహిస్తున్న వార్షికోత్సవాలను ఈసారి మరింత వైభవంగా నిర్వహిస్తున్నామని తెలిపారు. ఉత్సవాలు మరికొన్ని రోజుల పాటు కొనసాగనున్నాయని, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని అమ్మవారి కృప పొందాలని కోరారు.ఈ కార్యక్రమంలో దేవాదాయ కమిటీ సభ్యులు, గ్రామ పెద్దలు, గ్రామస్తులు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.




## ప్రతిభవంతులైన విద్యార్థులకు జీడిఆర్ మెమోరియల్ ట్రస్ట్ పురస్కారం అందజేత

### జిడిఆర్ మెమోరియల్ ట్రస్ట్ చైర్మన్ డాక్టర్ అనిల్ జాదవ్

**(కపిల్ వాగ్మారే సీఆర్ కే,ప్రజా తీర్పు భైంసా) జూన్ 11**

ప్రభుత్వ పాఠశాలల్లో విద్యనభ్యసిస్తూ, పదో తరగతి పరీక్షల్లో అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు జీడిఆర్ మెమోరియల్ ట్రస్ట్ నగదు పురస్కారాలను అందజేసి, ఘనంగా సన్మానించింది. గురువారం బైంసాలోని జిడిఆర్ కృష్ణ మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ లోని ట్రస్ట్ కార్యాలయంలో ఈ సన్మాన కార్యక్రమం జరిగింది.ఈ కార్యక్రమంలో పార్టీకే గ్రామానికి చెందిన ఎస్. కిరణ్య, మెదన్ పూర్ గ్రామానికి చెందిన కే.వైష్ణవి లను ట్రస్ట్ చైర్మన్ డాక్టర్ అనిల్ కుమార్ జాదవ్ సన్మానించి, నగదు పురస్కారాలను అందించారు. విద్యార్థుల అభినందన సభలో డాక్టర్ అనిల్ కుమార్ జాదవ్ మాట్లాడుతూ,విద్యార్థులు తమ లక్ష్యాలను చేరుకోవడానికి కష్టపడి చదవడం అవసరమని నొక్కి చెప్పారు.భవిష్యత్తులో కూడా ఇదే స్ఫూర్తితో ఉన్నత విద్యలో రాణించి, తోటి విద్యార్థులకు ఆదర్శంగా నిలవాలని ఆయన ఆకాంక్షించారు. అటువంటి ప్రతిభావంతులను జీడిఆర్ ట్రస్ట్ ఎల్లప్పుడూ ప్రోత్సహిస్తుందని ఆయన హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో డాక్టర్ వై. సుప్రియ, ట్రస్టు విద్యావిభాగం కార్యదర్శి జాధవ్ పుండలిక్ రావు పాటిల్, పిఆర్ఓ కంఠాళే రఘువీర్ పాటిల్, పిఏ అక్షయ్,విద్యార్థుల తల్లిదండ్రులు, ఆసుపత్రి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లోని ప్రతిభను వెలికితీయడంలో ఈ కార్యక్రమం ఒక ముఖ్యమైన ముందడుగు.జీడిఆర్ మెమోరియల్ ట్రస్ట్, విద్యార్థుల విద్యాభివృద్ధికి నిరంతరం కృషి చేస్తూ, వారిని ప్రోత్సహించడంలో ముందుంటుంది.ఈసన్మాన కార్యక్రమం విద్యార్థులకు మరింత స్ఫూర్తినిచ్చింది.



## చిన్నమెట్‌పల్లిలో ఘనంగా పోచమ్మ బోనాల వేడుకలు


**కోరుట్ల, జూన్ 11 (ప్రజాతీర్పు)**

జగిత్యాల జిల్లా కోరుట్ల మండలంలోని చిన్నమెట్‌పల్లి గ్రామంలో పోచమ్మ బోనాల పండుగలను గ్రామస్తులు అంగరంగ వైభవంగా నిర్వహించారు. గ్రామంలో భక్తిశ్రద్ధలతో జరిగిన ఈ వేడుకల్లో మహిళలు సంప్రదాయ వస్త్రధారణలో బోనాలు ఎత్తుకుని ప్రధాన వీధుల గుండా ఊరేగింపుగా వెళ్లి పోచమ్మ ఆలయానికి చేరుకున్నారు.ఈ సందర్భంగా అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించి, బోనాలు సమర్పిస్తూ నైవేద్యాలు అర్పించారు. గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని అమ్మవారి ఆశీస్సులు పొందారు. డప్పు వాయిద్యాలు, మంగళ వాయిద్యాల నడుమ జరిగిన బోనాల ఊరేగింపు భక్తులను ఆకట్టుకుంది.ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ ఎం.డి. రహీం, ఉప సర్పంచ్ మంజుల ఏకాంబర్, వార్డు సభ్యులు, వివిధ కుల సంఘాల పెద్దలు, గ్రామ ప్రముఖులు, భక్తులు పాల్గొని పండుగను విజయవంతం చేశారు.గ్రామంలో శాంతి, సౌభాగ్యాలు నెలకొనాలని కోరుతూ భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. పోచమ్మ బోనాల వేడుకలతో చిన్నమెట్‌పల్లి గ్రామం పండుగ వాతావరణాన్ని సంతరించుకుంది.

## స్టేషన్ మాసాయిపేటలో ఘోర రైలు ప్రమాదం

- రైలు ఎక్కుతుండగా అదుపుతప్పి కింద పడటంతో రెండు ముక్కలైన శరీరం
- తూప్రాన్ మండలం ఇస్లాంపూర్ వాసిగా గుర్తింపు.

**(వంజరపు) ఎల్లం ప్రజా తీర్పు ప్రతినిధి మాసాయిపేట్ )జూన్ 11.**



మెదక్ జిల్లా మాసాయిపేట్ మండల పరిధిలోని స్టేషన్ , రైల్వే స్టేషన్లో గురువారం తెల్లవారుజామున ఇస్లాంపూర్ గ్రామానికి చెందిన దుందిగొల్ల నిరంజన్ దాస్( 35) తండ్రి ఆంజనేయులు రైలు ఎక్కుతుండగాన కాలు జారీ పట్టాల మధ్యలో పడి శరీరం రెండు ముక్కలై మృతి చెందినట్లు ప్రత్యక్ష సాక్షులు తెలిపారు, ఇతనికి, భార్య కళ్యాణి ఇద్దరు పిల్లలు మొదటి బాబు 2 సం, రెండవ బాబు నెలనర బాబు ఉన్నారని గ్రామస్తులు తెలిపారు, ఘటనపై స్టేషన్ మాస్టర్,కామారెడ్డి రైల్వే పోలీసులకు సమాచారం అందించారు. సమాచారం మేరకు కామారెడ్డి రైల్వే పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు.

# ప్రైవేట్, కార్పొరేట్ విద్యాసంస్థల్లో అధిక ఫీజుల వసూళ్లను నియంత్రించాలి

## ఏఐఎస్ఎఫ్ జిల్లా సహాయ కార్యదర్శి వేల్పుల ప్రసన్న

**హుస్నాబాద్ జూన్ 11 ప్రజా తీర్పు**



జూన్ 15 న విద్యాసంస్థల ప్రారంభం కాబోతున్న నేపథ్యంలో ప్రైవేట్, కార్పొరేట్ విద్యాసంస్థలు ఇష్టానుసారంగా ఫీజులు పెంచి విద్యార్థుల తల్లిదండ్రులపై తీవ్రమైన ఆర్థిక భారం మోపడానికి సిద్ధం అవుతున్నాయని ఏఐఎస్ఎఫ్ జిల్లా సహాయ కార్యదర్శి వేల్పుల ప్రసన్న కుమార్ ఆందోళన వ్యక్తం చేశారు. గురువారం రోజున ఆయన హుస్నాబాద్ లో ఒక పత్రికా ప్రకటన విడుదల చేసారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... విద్యను సేవగా కాకుండా వ్యాపారంగా మార్చడం వల్ల మధ్యతరగతి, పేద కుటుంబాలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నాయని అన్నారు. విద్యాసంస్థలు ప్రభుత్వం నిర్దేశించిన నిబంధనలకు విరుద్ధంగా అడ్మిషన్ ఫీజులు, ప్రత్యేక ఫీజులు, రవాణా ఫీజులు, ఇతర పేర్లతో అదనపు వసూళ్లు చేస్తున్నాయని ఆరోపించారు. ఫీజుల నియంత్రణకు సంబంధించిన తెలంగాణ విద్యాశాఖ మార్గదర్శకాలను కఠినంగా అమలు చేసి, అధిక ఫీజులు వసూలు చేస్తున్న విద్యాసంస్థలపై చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అదేవిధంగా రాష్ట్రంలోని అనేక ప్రభుత్వ పాఠశాలల్లో ఉపాధ్యాయుల కొరత, తరగతి గదుల సమస్య, తాగునీరు,మరుగుదొడ్లు, క్రీడా మైదానాలు, డిజిటల్ విద్యా సదుపాయాల లేమి కొనసాగుతోందని పేర్కొన్నారు. ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేసి నాణ్యమైన విద్య అందించే దిశగా ప్రభుత్వం ప్రత్యేక చర్యలు చేపట్టాలని కోరారు. ప్రైవేట్ విద్యాసంస్థలు తమ పాఠశాలలో లేక నిర్దిష్ట దుకాణాల నుంచే పాఠ్యపుస్తకాలు, నోట్‌బుక్స్, యూనిఫాంలు కొనుగోలు చేయాలని విద్యార్థుల తల్లిదండ్రులపై ఒత్తిడి తీసుకురావడం అన్యాయమని, పాఠ్యపుస్తకాల విక్రయాన్ని వ్యాపారంగా మార్చి తల్లిదండ్రుల నుంచి వేల రూపాయలు అదనంగా వసూలు చేయడాన్ని వెంటనే అరికట్టాలని డిమాండ్ చేశారు...కొన్ని విద్యాసంస్థలు ఇప్పటికే దొంగ చాటున సెలవులలోనే విద్యార్థులకు పుస్తకాలు విక్రయిస్తున్నాయని,జిల్లా విద్యాశాఖ అధికారులు దృష్టి సారించాలని,జిల్లా వ్యాప్తంగా ప్రతి మండలంలో మండల విద్యాశాఖ అధికారి ప్రైవేటు విద్యా సంస్థల ఆగడాలను అరికట్టాలని,ప్రయివేటు విద్యాసంస్థలు దోపిడీ చేస్తుంటే మండల విద్యాశాఖ అధికారుల నిర్లక్ష్యంగా భావిస్థామని,నూతనంగా వచ్చిన జిల్లా విద్య శాఖ అధికారి ప్రత్యేక దృష్టి పెట్టి జిల్లాలో నిబంధనలకు విరుద్ధంగా నడిచే విద్యాసంస్థల గుర్తింపు ను రద్దు చేయాలని అన్నారు.ఏఐఎస్ఎఫ్ గా జూన్ 15 నుండి ఫీజుల దోపిడీపై దశల వారి ఉద్యమ రూపకల్పన చేస్తామని తెలియజేశారు.



# పుట్ట మధు వ్యాఖ్యలను ఖండించిన.. ఐఎన్‌టియుసి ఆర్జీ-3 వైస్ ప్రెసిడెంట్ కోట రవీందర్ రెడ్డి

**రామగిరి, జూన్-11(ప్రజాతీర్పు)**

మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధు రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబుపై చేసిన అనుచిత, అవమానకర వ్యాఖ్యలను ఐఎన్‌టియుసి తరఫున తీవ్రంగా ఖండిస్తున్నట్లు ఐఎన్‌టియుసి ఆర్జీ-3 వైస్ ప్రెసిడెంట్ కోట రవీందర్ రెడ్డి తెలిపారు. ఉద్యమ సమయంలో ప్రజల మధ్య కనిపించని వ్యక్తికి ఉద్యమ పార్టీ ఒకసారి అవకాశం ఇస్తే, ఆ అవకాశాన్ని ప్రజల అభివృద్ధికి కాకుండా వ్యక్తిగత ప్రయోజనాలకు ఉపయోగించారని అన్నారు. అందుకే మంథని ప్రజలు వరుసగా తిరస్కరిస్తూ వస్తున్నారని పేర్కొన్నారు. కులం కన్నా గుణం ముఖ్యమని, బహుజన బిడ్డల పేరుతో కపట రాజకీయాలు, సానుభూతి నాటకాలు చేస్తే ప్రజలు నమ్మే పరిస్థితి లేదన్నారు. అభివృద్ధి, అందుబాటు, ప్రజాసేవను చూసే మంథని ప్రజలు శ్రీధర్ బాబును ఐదుసార్లు గెలిపించారని తెలిపారు. సింగరేణి బకాయిలు, ఆర్థిక సమస్యలకు కారణం గత బిఆర్ఎస్ ప్రభుత్వ విధానాలేనని పేర్కొన్నారు. అధికారం ఉన్నప్పుడు సింగరేణిని నిర్వీర్యం చేసి, ఇప్పుడు సింగరేణి పరిరక్షణ పేరుతో ప్రజలను రెచ్చగొట్టే ప్రయత్నాలు చేస్తున్నారని విమర్శించారు. అధికారం కోల్పోయిన తర్వాత సింగరేణి కార్యాలయాలను తగలబెట్టాలని బహిరంగ సభల్లో మాట్లాడిన వారు, నేడు సింగరేణి రక్షకులమంటు మాట్లాడటం హాస్యాస్పదమని అన్నారు. ప్రజలు ఇవన్నీ గమనిస్తున్నారని చెప్పారు. రాబోయే ఎన్నికల్లో గెలిచే పరిస్థితి లేకపోవడంతోనే చౌకబారు ఆరోపణలు, రాజకీయ డ్రామాలు చేస్తున్నారని ప్రజలు గుర్తించారని పేర్కొన్నారు. ప్రజాస్వామ్యంలో ప్రజలే అంతిమ న్యాయనిర్ణేతలని, తగిన సమయంలో ఓట్ల రూపంలో సమాధానం చెబుతారని అన్నారు. గౌరవప్రదమైన పదవులు చేపట్టిన వ్యక్తులు హుందాగా మాట్లాడాలని, వ్యక్తిగత దూషణలు, చిల్లర రాజకీయాలు, అనుచిత భాషను ఇప్పటికైనా మానుకోవాలని సూచించారు. మాట్లాడే మాటల్లో, ప్రవర్తనలో మార్పు తీసుకురావాలని, లేకపోతే ప్రజలే తగిన గుణపాఠం చెబుతారని కోట రవీందర్ రెడ్డి స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో ఐఎన్‌టియుసి సెంట్రల్ కమిటీ నాయకులు, బ్రాంచ్ కమిటీ సభ్యులు, పిట్ సెక్రటరీలు, వివిధ ఏరియా, మైన్, డిపార్ట్‌మెంట్ కమిటీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



# శివరాం మొసళ్ల అభయారణ్యంలో 'వనదర్శిని' కార్యక్రమం

- ప్రకృతి పరిరక్షణలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలి... అటవీ రేంజ్ అధికారి వినయ్ నాయక్

**మంథని, జూన్ 11 (ప్రజాతీర్పు)**

పెద్దపల్లి జిల్లా అటవీ శాఖ ఆధ్వర్యంలో పర్యావరణ పరిరక్షణపై విద్యార్థుల్లో అవగాహన పెంపొందించేందుకు నిర్వహిస్తున్న 'ఎన్విరాన్‌మెంట్ థీమ్ ప్రోగ్రామ్స్'లో భాగంగా గురువారం శివరాం మొసళ్ల అభయారణ్యంలో 'వనదర్శిని' కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా మంథని అటవీ రేంజ్ అధికారి ఎం. వినయ్ నాయక్ మాట్లాడుతూ.. ప్రకృతిని కాపాడుకోవడం ప్రతి ఒక్కరి బాధ్యత అని అన్నారు. కార్యక్రమంలో భాగంగా మంథని జెడ్పీహెచ్ఎస్ బాలికల ఉన్నత పాఠశాలకు చెందిన 42 మంది విద్యార్థినులను పి ఇ టి శ్రీనివాస్, ఇద్దరు ఉపాధ్యాయుల పర్యవేక్షణలో ఖానాపూర్ బ్లాక్-268 పరిధిలోని శివరాం మొసళ్ల అభయారణ్యాన్ని సందర్శింపజేశారు. ఈ సందర్భంగా విద్యార్థులకు అడవుల ప్రాముఖ్యత, వన్యప్రాణుల సంరక్షణ అవసరం, పర్యావరణ సమతుల్యతలో అడవులు పోషిస్తున్న కీలక పాత్రపై అటవీ శాఖ అధికారులు, సిబ్బంది వివరించారు. ప్రకృతిని చిన్నతనం నుంచే ప్రేమించాలని, అడవుల సంరక్షణలో ప్రతి ఒక్కరు భాగస్వాములు కావాలని విద్యార్థులకు సూచించారు. పర్యావరణ పరిరక్షణకు సంబంధించిన పలు అంశాలపై అవగాహన కల్పించి, వన్యప్రాణుల సంరక్షణ పట్ల బాధ్యతాయుత దృక్పథాన్ని పెంపొందించేలా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పెద్దపల్లి ఎఫ్ఆర్ఓ టి. సతీష్ కుమార్, ఖానాపూర్ సర్పంచ్ ఎస్. అరుణ, వార్డు సభ్యులు జె. తిరుపతి, జి. కొమురయ్య, పి. దేవదాస్, ఎఫ్ఎస్ఓలు ఎం. నర్సయ్య, హెచ్. మంగిలాల్, రహమతుల్లా, ఎండి. అమీరుద్దీన్, ఎస్. కె. నహీదా పర్వీన్, ఎం. శ్రీకాంత్, ఏ. మాధురి, పి. రజిత, మేహరాజ్, ఎస్. ప్రదీప్, అక్తర్ పాషా, టి. రామ్ సింగ్ తదితర అటవీ శాఖ సిబ్బంది పాల్గొన్నారు.

# మొక్కలు నాటడంలో హుస్నాబాద్‌ను రాష్ట్రంలోనే అగ్రగామిగా నిలపాలి

- అధికారులతో సమీక్షా సమావేశంలో మంత్రి పొన్నం ప్రభాకర్

**హుస్నాబాద్, జూన్ 11 ప్రజా తీర్పు**



వన మహోత్సవం సందర్భంగా మొక్కలు నాటే కార్యక్రమంలో హుస్నాబాద్ నియోజకవర్గం రాష్ట్రంలోనే అగ్రగామిగా నిలవాలని రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ అధికారులను ఆదేశించారు. హుస్నాబాద్ ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో వన మహోత్సవం,ఇంకుడు గుంతలు తదితర అభివృద్ధి కార్యక్రమాలపై అధికారులతో నిర్వహించిన సమీక్షా సమావేశంలో మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడారు. నియోజకవర్గంలోని ఏడు మండలాలకు ప్రత్యేక ప్లాన్ ఆఫ్ యాక్షన్ రూపొందించి మొక్కల నాటకం, సంరక్షణ కార్యక్రమాలను సమర్థవంతంగా అమలు చేయాలని సూచించారు. హుస్నాబాద్, అక్కన్నపేట, కోహెడ మండలాల్లో కలిపి 2.5 లక్షల మొక్కలు నాటే లక్ష్యాన్ని నిర్దేశించినట్లు తెలిపారు. మండల కేంద్రాల నుంచి గ్రామాలకు నూతనంగా నిర్మించిన రహదారుల ఇరువైపులా విస్తృతంగా అవెన్యూ ప్లాంటేషన్ చేపట్టాలని ఆదేశించారు. ముఖ్యంగా హుస్నాబాద్--రామవరం, హుస్నాబాద్--ఎల్కతుర్తి, హుస్నాబాద్--ఆరేపల్లి, కొండాపూర్, నవాబ్‌పేట, ఇందుర్తి, సముద్రాల, కోహెడ, తంగళ్లపల్లి, ముల్కనూరు తదితర గ్రామాల మధ్య నిర్మించిన రహదారుల వెంట మొక్కలు నాటాలని సూచించారు. హుస్నాబాద్--ఎల్కతుర్తి జాతీయ రహదారి ఇరువైపులా కూడా పెద్ద ఎత్తున మొక్కలు నాటి వాటి సంరక్షణకు చర్యలు తీసుకోవాలని చెప్పారు. గత ఏడాది సిద్ధిపేట జిల్లాలో ఆశా వర్కర్ నుంచి జిల్లా కలెక్టర్ వరకు ఒకే రోజు మొక్కలు నాటిన విధానాన్ని ఈసారి కూడా అమలు చేయాలని, కింది స్థాయి ఉద్యోగి నుంచి జిల్లా కలెక్టర్ వరకు అందరూ భాగస్వాములు అయ్యేలా కార్యాచరణ రూపొందించాలని సూచించారు. ఈసారి ఆర్టీసీ ఉద్యోగులు, వారి కుటుంబ సభ్యులతో కలిసి లక్ష మొక్కలు నాటే లక్ష్యాన్ని నిర్దేశించినట్లు మంత్రి తెలిపారు. ప్రతి గ్రామంలో మొక్కల నాటకం, సంరక్షణ కోసం ఐదుగురు సభ్యులతో కమిటీలు ఏర్పాటు చేసినట్లు పేర్కొన్నారు. ఈ కమిటీలను "వన సంరక్షక్"లుగా తీర్చిదిద్దేందుకు అటవీశాఖ అధికారులు ప్రత్యేక అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని ఆదేశించారు. అటవీ భూములు, ప్రభుత్వ స్థలాలు, రహదారుల పక్కన విస్తృతంగా మొక్కలు నాటాలని సూచించిన మంత్రి, ఈత, తాటి మొక్కల పెంపకంపై ప్రత్యేక దృష్టి సారించాలని చెప్పారు. గౌడ సంఘాలు, ఎక్సైజ్ శాఖ అధికారులతో సమన్వయం చేసుకుని ఈత, తాటి మొక్కల లక్ష్యాలను పూర్తి చేయాలని సూచించారు. కరీంనగర్ జిల్లా పరిధిలో లక్ష్యంగా పెట్టుకున్న 8 లక్షల మొక్కల నాటకంలో హుస్నాబాద్ నియోజకవర్గంలోని చిగురుమామిడి, సైదాపూర్ మండలాల్లో కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని తెలిపారు. అలాగే హనుమకొండ జిల్లా పరిధిలోని భీమదేవరపల్లి మండలంలో 1.20 లక్షల మొక్కలు, 6,500 ఈత తాటి మొక్కలు, ఎల్కతుర్తి మండలంలో 83 వేల మొక్కలు, 2,500 ఈత తాటి మొక్కలు నాటాలని ఆదేశించారు. వర్షాకాలం ప్రారంభం కాగానే తాను స్వయంగా మొక్కల నాటే కార్యక్రమంలో పాల్గొంటానని మంత్రి స్పష్టం చేశారు. ప్రతి పాఠశాల విద్యార్థి, స్వయం సహాయక మహిళా సంఘాల సభ్యులు మొక్కల నాటకంలో భాగస్వాములు కావాలని కోరారు. ప్రభుత్వం నిర్మిస్తున్న ఇందిరమ్మ ఇళ్లలో ప్రతి ఇంటికి ఐదు మొక్కలు నాటేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. కరివేపాకు, మునగ, జామ తదితర పండ్ల చెట్లను ప్రోత్సహించాలని సూచించారు. ప్రతి ఇంటి వద్ద, అటవీ ప్రాంతాల్లో ఇంకుడు గుంతలు ఏర్పాటు చేయాలని, నీటి సంరక్షణకు ప్రాధాన్యత ఇవ్వాలని తెలిపారు. ఇంకుడు గుంతలు, మొక్కల పెంపకంలో ఉత్తమ పనితీరు కనబరిచిన గ్రామాలను ప్రత్యేకంగా గుర్తించి అభినందిస్తామని చెప్పారు. హుస్నాబాద్‌లో నిర్మితమవుతున్న అర్బన్ ఫారెస్ట్ పార్కో చిన్నారుల కోసం ఆట స్థలాలు, ఓపెన్ జిమ్‌లు ఏర్పాటు చేస్తున్నట్లు మంత్రి తెలిపారు. అర్బన్ ఫారెస్ట్ పార్క్‌కు అనుసంధానంగా ఉన్న మహాసముద్రం గండి, రాయికల్ వాటర్ ఫాల్స్, సర్వాయి పాపన్న కోట, భైరవస్వామి ఆలయం వంటి పర్యాటక ప్రాంతాలను అధికారులు సందర్శించి పర్యాటక అభివృద్ధికి చర్యలు చేపట్టాలని ఆదేశించారు. హరితహారం లక్ష్యాలను మించి సాధించి, హుస్నాబాద్ నియోజకవర్గాన్ని రాష్ట్రంలోనే ఆదర్శంగా నిలిపేందుకు అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని మంత్రి పొన్నం ప్రభాకర్ పిలుపునిచ్చారు. సమీక్షా సమావేశంలో మూడు జిల్లాలో డిఎఫ్ఓ లు , పిడి డీఆర్డీఏ లు , ఎస్సీ పంచాయతీ రాజ్ లు అధికారులు పాల్గొన్నారు.




# బయ్యారం బాలుర పాఠశాల ఉపాధ్యాయుల

## ప్రొఫెసర్ జయశంకర్ బడిబాట కార్యక్రమము

**(పగడాల రామారావు ప్రజా తీర్పు బయ్యారం మండల ప్రతినిధి.) జూన్ 11**

బయ్యారం. జయశంకర్ బడిబాటలో భాగంగా జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల (బి) స్థానిక ఉపాధ్యాయులు గురువారం ఇంటింటికి తిరిగి కరపత్రాలను అందిస్తూ ప్రభుత్వ పాఠశాల యొక్క గొప్పతనాన్ని వివరిస్తూ ప్రభుత్వ బడుల్లో పిల్లలను చేర్పించాలని చెప్పారు. అలాగే "నాణ్యమైన విద్య కోసం ప్రభుత్వ పాఠశాలలోనే చేర్పించండి" నాణ్యమైన విద్య ప్రభుత్వ పాఠశాలల్లోనే లభిస్తుందని, తల్లిదండ్రులు తమ పిల్లలను ప్రభుత్వ బడుల్లోనే చేర్పించాలని జగ్గుతండా సర్పంచ్ శ్రీమతి బి.జయంతి వెంకట కృష్ణ, ప్రధానోపాధ్యాయులు ధనంజయ పిలుపునిచ్చారు. " జయశంకర్ బడిబాట" లో భాగంగా గురువారం జగ్గుతండా లో తల్లిదండ్రులను విద్యార్థులను కలిసి ప్రభుత్వం పాఠశాలల్లో ప్రవేశ పెడుతున్న పథకాలను వివరించారు. ప్రభుత్వ పాఠశాలల బలోపేతం చేయడం కోసం ప్రభుత్వం బ్రేక్ ఫాస్ట్, పాఠశాలలో చేరిన మొదటి రోజే ఉచిత పుస్తకాలు, నోట్ బుక్స్, అందిస్తామన్నారు. ఉచిత దుస్తులు, మధ్యాహ్న భోజన,డిజిటల్ క్లాసులు, యోగ,ఆటలు, ప్రత్యేక తరగతులు నిర్వహిస్తారు అని అన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు ఇర్పా లక్ష్మీ నారాయణ, గలిగి దస్తగిరి, బానోతు రవీందర్, కొలిపాక శ్రీనివాస్, బెల్లి లక్ష్మయ్య, హాథిరామ్, ఆర్. వెంకటేశ్వర్లు, దేగం శ్రీనివాస రావు, జూనియర్ అసిస్టెంట్ కళావతి తదితరులు పాల్గొని, ప్రొఫెసర్ జయశంకర్ బడిబాట కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.



# ఎమ్మార్పీఎస్ నూతన గ్రామ శాఖ కమిటీ నియామకం

- గో టు విలేజ్ -40 డేస్ కార్యక్రమంలో భాగంగా బాధ్యతల అప్పగింత
- ఆవిర్భావ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించాలని పిలుపు

**(కుమారస్వామి ప్రజా తీర్పు జగిత్యాల రూరల్) జూన్ 11**

జగిత్యాల జిల్లా గొల్లపెల్లి మండల పరిధిలోని తిరుమలాపూర్ (పి.డి) గ్రామానికి లో గురువారం ఎమ్మార్పీఎస్ నూతన గ్రామ శాఖ కమిటీ ని నియమించారు. ఈ మేరకు ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు చెవులమద్ది రమేష్, ఆధ్వర్యంలో నియామక పత్రాన్ని అందజేశారు. గ్రామ శాఖ అధ్యక్షుడిగా ఆరెల్లి రవీందర్, ఉపాధ్యక్షుడిగా బరిగెల మహేష్, బరిగెల నరేష్, కొత్తూరి మహేష్, ప్రధాన కార్యదర్శిగా లింగంపల్లి అంజయ్య, కార్యదర్శులుగా నేరెళ్ల ఆశయ్య, చంటి వంశీ,లను నియమించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ,పద్మశ్రీ మందకృష్ణ మాదిగ ఆదేశాల మేరకు నిర్వహిస్తున్న "గో టు విలేజ్ -- 40 డేస్" కార్యక్రమంలో భాగంగా గ్రామ శాఖ కమిటీని నియమించినట్లు తెలిపారు. గ్రామ స్థాయిలో ఎమ్మార్పీఎస్ బలోపేతానికి కృషి చేయాలని, మాదిగల హక్కులు, అభ్యున్నతి కోసం ఉద్యమ స్ఫూర్తితో పనిచేయాలని సూచించారు. అదేవిధంగా త్వరలో జరగనున్న ఎమ్మార్పీఎస్ ఆవిర్భావ దినోత్సవాన్ని మండల వ్యాప్తంగా ఘనంగా నిర్వహించాలని నాయకులు పిలుపునిచ్చారు. అనంతరం గ్రామంలోని కూడలి వద్ద ఎమ్మార్పీఎస్ జెండా గద్దె కు మగ్గు పోయడం జరిగింది. కార్యక్రమంలో మండల ఉపాధ్యక్షులు రేగుంట బాబు మాదిగ, ప్రధాన కార్యదర్శి మనల నరేష్, మండల సోషల్ మీడియా ఇన్చార్జి గంగాధర మధుసూదన్,సంఘాల సభ్యులు తదితరులు ఎమ్మార్పీఎస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# హుస్నాబాద్ బస్ స్టేషన్ అభివృద్ధికి ప్రత్యేక కార్యాచరణ

- ప్రయాణికులు పడుతున్న ఇబ్బందులు నివారిస్తాం
- మంత్రి పొన్నం ప్రభాకర్

**హుస్నాబాద్ జూన్ 11 ప్రజా తీర్పు**



హుస్నాబాద్ బస్ స్టేషన్‌లో వర్షాకాలంలో ఏర్పడుతున్న ముంపు సమస్యకు శాశ్వత పరిష్కారం చూపేందుకు ప్రత్యేక ప్రణాళిక రూపొందించాలని రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ ఆర్టీసీ అధికారులను ఆదేశించారు. గురువారం ఆర్టీసీ ఎండీ నాగిరెడ్డితో కలిసి హుస్నాబాద్ బస్ స్టేషన్‌ను మంత్రి పరిశీలించారు. ఈ సందర్భంగా బస్ స్టేషన్‌లోని ప్రయాణికులతో నేరుగా మాట్లాడిన మంత్రి, బస్సుల రాకపోకలు, మౌలిక సదుపాయాలు, ప్రయాణికులు ఎదుర్కొంటున్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు. భారీ వర్షాల సమయంలో వరద ప్రభావంతో బస్ స్టేషన్‌లో నీరు నిల్వ ఉండడం వల్ల ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని గుర్తించి, వెంటనే తగిన చర్యలు చేపట్టాలని సూచించారు. బస్ స్టేషన్ వెనుక భాగంలో ఉన్న నాలాను ప్రధాన డ్రైనేజీ వ్యవస్థకు అనుసంధానం చేసేలా అండర్‌గ్రౌండ్ డ్రైనేజీ నిర్మాణంపై ప్రణాళికలు సిద్ధం చేయాలని ఇంజినీర్లు, ఆర్టీసీ అధికారులకు మంత్రి ఆదేశించారు. వర్షపు నీరు నిల్వ లేకుండా చేసి ప్రయాణికుల కు మెరుగైన వాతావరణం కల్పించడమే లక్ష్యమని పేర్కొన్నారు. మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ.. హుస్నాబాద్ ప్రజలు వర్షాకాలంలో బస్ స్టేషన్ సమస్యలపై తన దృష్టికి తీసుకురావడంతో వెంటనే ఆర్టీసీ ఎండీ, అధికారులతో కలిసి పరిశీలన చేపట్టినట్లు తెలిపారు. రోజుకు సుమారు 35 వేల మంది ప్రయాణికులు ఈ బస్ స్టేషన్‌ను వినియోగిస్తున్నారని, రెవెన్యూ పరంగా రాష్ట్రంలో ప్రముఖ బస్ స్టేషన్లలో ఇది ఒకటని చెప్పారు. పెరుగుతున్న పట్టణ అవసరాలకు అనుగుణంగా ఇంజినీరింగ్ కళాశాలలు, పర్యాటక రంగం, మెడికల్ కళాశాలలు, పారిశ్రామిక కారిడార్ అభివృద్ధితో హుస్నాబాద్ ప్రాధాన్యం మరింత పెరుగుతోందన్నారు. నాలుగు జిల్లా కేంద్రాలకు ఫోర్‌లేన్ రహదారులతో అనుసంధానం కలిగిన హుస్నాబాద్‌ను అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తున్నామని చెప్పారు. 2027 గోదావరి పుష్కరాలను దృష్టిలో ఉంచుకుని ప్రత్యేక ప్రణాళికతో ముందుకు సాగుతున్నామని, ప్రయాణికులకు ఇబ్బందులు లేకుండా శాశ్వత పరిష్కారాలతో అభివృద్ధి పనులు చేపడతామని మంత్రి తెలిపారు. ప్రజాధనం వృథా కాకుండా సమర్థవంతమైన ప్రణాళికలతో పనులు నిర్వహిస్తామని స్పష్టం చేశారు. ఆర్టీసీ ఎండీ నాగిరెడ్డి మాట్లాడుతూ, హుస్నాబాద్ బస్ స్టేషన్‌లో ప్రధాన సమస్య వర్షాకాలంలో నీరు చేరడమేనని అన్నారు. మంత్రి సూచనల మేరకు సమస్య పరిష్కారానికి అవసరమైన చర్యలు చేపడతామని తెలిపారు. ఖాళీ స్థలాలు, వ్యాపార వర్గాల సహకారం లభిస్తే బస్ స్టేషన్‌ను ఆధునికీకరించి, పెద్ద షాపింగ్ మాల్‌ను తలపించే విధంగా అభివృద్ధి చేస్తామని చెప్పారు. రెవెన్యూ పరంగా అత్యధిక ఆదాయం వచ్చే ఏ-క్లాస్ కమర్షియల్ బస్ స్టేషన్లలో హుస్నాబాద్ ఒకటని పేర్కొన్న ఆయన, రోజుకు 35 వేల మందికి పైగా ప్రయాణికులు ఈ కేంద్రాన్ని వినియోగిస్తున్నారని తెలిపారు. ప్రయాణికులకు మెరుగైన మౌలిక సదుపాయాలు కల్పించడంతో పాటు బస్ స్టేషన్‌ను ఆధునిక వసతులతో అభివృద్ధి చేస్తామని చెప్పారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ దండి లక్ష్మి, వైస్ చైర్‌పర్సన్ చిత్తరి పద్మ, కౌన్సిలర్లు, ఆర్టీసీ అధికారులు, ప్రజాప్రతినిధులు, స్థానిక నాయకులు పాల్గొన్నారు.

# వర్గ రాజకీయాలు వీడండి.. పార్టీని కాపాడండి!

- అశ్వారావుపేట బీఆర్ఎస్ నాయకత్వానికి కార్యకర్తల ఘాటు హెచ్చరిక
- సమన్వయ లోపమే ఓటమికి కారణం.. ఇప్పటికైనా మేల్కొనకపోతే మనుగడకే ముప్పు!




**భద్రాద్రి కొత్తగూడెం రూరల్, జూన్ 11,(ప్రజా తీర్పు )**

మాకు వర్గాలకు అతీతంగా పార్టీని నడిపించే నాయుకులు కావాలి.. గ్రూపు రాజకీయాలతో పార్టీని బలహీనపరిచే నాయకులు కాదు అంటూ అశ్వారావుపేట నియోజకవర్గ బీఆర్ఎస్ శ్రేణులు ఆవేదన వ్యక్తం చేస్తున్నాయి. గత అసెంబ్లీ ఎన్నికల ఓటమి తర్వాత కూడా స్థానిక నాయకత్వంలో ఆశించిన మార్పులు కనిపించకపోవడం, వర్గ విభేదాలు కొనసాగుతుండటంపై క్షేత్రస్థాయి కార్యకర్తలు తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. పదవులు అనుభవించి.. ఓటమి తర్వాత పార్టీని వీడారు! గత ఎన్నికల్లో మండల స్థాయి నుంచి గ్రామ స్థాయి వరకు నాయకుల మధ్య సమన్వయం లేకపోవడం, అందరూ కలిసికట్టుగా పనిచేయకపోవడం వల్లే పార్టీకి తీవ్ర నష్టం జరిగిందని కార్యకర్తలు గుర్తు చేస్తున్నారు. పార్టీ అధికారంలో ఉన్న సమయంలో పదవులు, ప్రాధాన్యతలు పొందిన కొందరు నాయకులు.. ఎన్నికల్లో ఓటమి చవిచూడగానే అధికార పార్టీలో చేరిపోయారని విమర్శిస్తున్నారు.

### ఇంకెంతకాలం ఈ 'మిలాఖత్' రాజకీయాలు?

పార్టీని వీడి వెళ్లిన నాయకులతో ఇప్పటికీ కొందరు కీలక నేతలు లోపాయికారీ సంబంధాలు కొనసాగిస్తున్నారనే ప్రచారం కార్యకర్తల్లో అసహనాన్ని పెంచుతోంది. భవిష్యత్తులో వారిని తిరిగి పార్టీలోకి తీసుకురావడానికి కొందరు ప్రయత్నాలు చేస్తున్నారనే చర్చలు కూడా జరుగుతున్నాయని పేర్కొంటున్నారు. వ్యక్తిగత ప్రయోజనాల కోసం పార్టీ ప్రయోజనాలను పణంగా పెట్టే రాజకీయాలను తాము సహించబోమని కార్యకర్తలు స్పష్టం చేస్తున్నారు.

### కార్యకర్తల కష్టానికి నాయకత్వం తోడవ్వాలి

పార్టీని గ్రామ స్థాయి నుంచి బలోపేతం చేయాలని కార్యకర్తలు నిరంతరం శ్రమిస్తుంటే, నాయకత్వం మాత్రం ఇంకా అంతర్గత విభేదాలకే పరిమితమవుతోందని వారు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. పార్టీ పునర్నిర్మాణం కోసం అందరూ కలిసికట్టుగా ముందుకు రావాల్సిన అవసరం ఉందని సూచిస్తున్నారు.

### మేమంతా ఒక్కటే' అనే సందేశం ప్రజల్లోకి వెళ్లాలి

ఇప్పటికైనా నియోజకవర్గ, మండల స్థాయి నాయకులు చొరవ తీసుకుని మండల, గ్రామ స్థాయిలో విస్తృత సమావేశాలు నిర్వహించాలని కార్యకర్తలు డిమాండ్ చేస్తున్నారు. వ్యక్తిగత భేదాభిప్రాయాలను పక్కనబెట్టి, పార్టీ శ్రేణులందరూ ఒక్కటే అనే బలమైన సందేశాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లాల్సిన అవసరం ఉందని పేర్కొంటున్నారు. లేకపోతే రాబోయే రోజుల్లో కూడా గత ఫలితాలే పునరావృతమయ్యే ప్రమాదం ఉందని హెచ్చరిస్తున్నారు.

### వర్గాలు కాదు.. కార్యకర్తలే పార్టీకి బలం

పార్టీ భవిష్యత్తు కోసం నాయకత్వం ఆత్మపరిశీలన చేసుకుని, కార్యకర్తల మనోభావాలకు ప్రాధాన్యత ఇవ్వాలని శ్రేణులు కోరుతున్నాయి. వర్గ రాజకీయాలకు స్వస్తి పలికి, సమిష్టి నాయకత్వంతో ముందుకు సాగితేనే అశ్వారావుపేటలో బీఆర్ఎస్‌కు మళ్లీ పూర్వ వైభవం వస్తుందని కార్యకర్తలు అభిప్రాయపడుతున్నారు.



# బంగారు ఆభరణాలు, మొబైల్ ఫోన్ దోపిడీ

- కేసును ఛేదించిన వేములవాడ టౌన్ పోలీసులు –
- ఇద్దరు నిందితుల అరెస్టు

**(నారుకట్ల మధు ప్రజా తీర్పు రాజన్న సిరిసిల్ల జిల్లా) జూన్ 11**

వేములవాడ టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగిన బంగారు ఆభరణాలు మరియు మొబైల్ ఫోన్ దోపిడీ కేసును వేములవాడ టౌన్ పోలీసులు ఛేదించి ఇద్దరు నిందితులను అరెస్ట్ చేసి వారి వద్ద నుండి బంగారు ముద్ద (గోల్డ్ శ్రీబఎజూ ) మరియు మొబైల్ ఫోన్‌ను స్వాధీనం చేసుకున్నారు. తేదీ 07-06-2026 న బాధితురాలు శ్రీమతి వొల్లెపు జ్యోతి, నివాసం అడ్డగుట్ట, తుకారాంగేట్, సికింద్రాబాద్, వేములవాడ టౌన్ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేసింది. కొద్ది నెలల క్రితం పరిచయమైన వ్యక్తి తన ఇంట్లో జరుగుతున్న ఫంక్షన్ (పట్నం) కార్యక్రమానికి రావాలని ఆహ్వానించడంతో ఆమె 06-06-2026 న వేములవాడకు వచ్చింది. రాత్రి సమయంలో నందికమాన్ వద్దకు చేరుకున్న అనంతరం ఇద్దరు వ్యక్తులు ఆటోలో ఆమెను సమీపంలోని కొండ ప్రాంతానికి తీసుకెళ్లి బలవంతంగా మద్యం తాగించి, ఆమె మెడలో ఉన్న బంగారు పుస్తెలు, గుండ్లు మరియు రెడ్‌మీ మొబైల్ ఫోన్‌ను అపహరించి పరారయ్యారు. ఈ మేరకు వేములవాడ టౌన్ పోలీస్ స్టేషన్‌లో క్రైమ్ నెం. 305/2026 కింద కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. దర్యాప్తు సందర్భంగా సాంకేతిక ఆధారాలు, సమాచార సేకరణ మరియు క్షేత్ర స్థాయి విచారణల ఆధారంగా తేదీ 10-06-2026 న వేములవాడ ఎస్ఆర్ఆర్ జాతర గ్రౌండ్ వద్ద నిందితులు బొడసు అశోక్ (ఌా1) మరియు దండగుల ప్రవీణ్ (ఌా2)లను అదుపులోకి తీసుకొని విచారించగా నేరాన్ని అంగీకరించారు. నిందితులు దోపిడీ చేసిన బంగారు పుస్తెల తాడును కరిగించి తయారు చేసిన బంగారు గడ్డను (షవఅస్త్రష్ట్ర శీట 3.6 స్త్రతీఋఎం) మరియు నేరానికి సంబంధించిన మొబైల్ ఫోన్‌ను స్వాధీనం చేసుకున్నారు. నిందితులు బాధితురాలిని దోచుకోవడమే కాకుండా, ప్రతిఘటిస్తే గొంతు నులిమి హత్య చేయాలనే ఉద్దేశంతో ముందస్తు ప్రణాళికతో వ్యవహరించినట్లు దర్యాప్తులో వెల్లడైంది. జిల్లా పోలీసు అధికారి గారి మార్గదర్శకత్వంలో ఈ కేసును త్వరితగతిన ఛేదించిన ఎస్ఐ శ్రీ రామ్మోహన్, పీసీ గోపాల్, పీసీ ఇమ్రాన్ మరియు కేసు దర్యాప్తులో పాల్గొన్న పోలీసు సిబ్బందిని ఇన్‌స్పెక్టర్ ఆఫ్ పోలీస్, వేములవాడ టౌన్ గారి ఆధ్వర్యంలో శ్రీనివాసులు డిఎస్పి వేములవాడ గారు అభినందించారు. వారి చొరవ, నిబద్ధత మరియు సమర్థవంతమైన పోలీసింగ్ కారణంగా నిందితులను త్వరగా గుర్తించి అరెస్ట్ చేయడం సాధ్యమైందని ప్రశంసించారు.

# 24 రాజ్యసభ స్థానాలు ఏకగ్రీవం

వివిధ రాష్ట్రాల్లోని నిర్వహించిన రాజ్యసభ ఎన్నికల్లో 24 మంది అభ్యర్థులు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. దేశవ్యాప్తంగా చర్చనీయాంశమైన మధ్యప్రదేశ్ రాజ్యసభ ఎన్నికలకు సంబంధించి మొత్తం మూడు స్థానాల్లో బీజేపీ అభ్యర్థులే ఏకగ్రీవంగా ఎన్నికైనట్టు రిటర్నింగ్ అధికారులు గురువారం ప్రకటించారు. మీనాక్షీ నటరాజన్ నామినేషన్ తిరస్కరణపై వివాదం సుప్రీంకోర్టు ముంగిటకు చేరినప్పటకీ, ఇక్కడి ఫలితాన్ని రిటర్నింగ్ అధికారులు ప్రకటించి అభ్యర్థులకు ధ్రువపత్రాలు అందజేశారు. మీనాక్షీ నటరాజన్ పిటిషన్‌పై సుప్రీంకోర్టు శు క్రవారం విచారణ చేపట్టనున్నది. కాగా, పది రాష్ట్రాల్లో 27 రాజ్యసభ స్థానాలకు చేపట్టిన ఎన్నికలకు సంబంధించి 24 చోట్ల అభ్యర్థులు ఏకగ్రీవంగా ఎన్నికైనట్టు రిటర్నింగ్ అధికారులు ప్రకటించారు.



# తుంగూరులో రికార్డు స్థాయిలో ముగిసిన వడ్ల కొనుగోళ్లు

## జిల్లాకే ఆదర్శంగా నిలచిన తుంగూరు సర్పంచ్ రాజగోపాల్ రావు!

**చంద్రశేఖర్ బీర్ పూర్ జూన్11 (ప్రజా తీర్పు )**

జగిత్యాల జిల్లా బీర్‌పూర్ మండలంలోని అతిపెద్ద గ్రామపంచాయతీ అయిన తుంగూరు గ్రామంలో ఈ సంవత్సరం వడ్ల కొనుగోలు ప్రక్రియ అత్యంత వేగవంతంగా, విజయవంతంగా పూర్తయింది. గత ఏడాది కంటే భిన్నంగా, ఈసారి రికార్డు స్థాయిలో కొనుగోళ్లు ముగియడం వెనుక గ్రామ సర్పంచ్ రాజగోపాల్ రావు గారు చూపిన చొరవ, నాయకత్వ పటిమపై రైతాంగం హర్షం వ్యక్తం చేస్తోంది.వడ్ల కొనుగోలు సెంటర్ ప్రారంభంలో తీవ్ర ఇబ్బందులు, రవాణా సమస్యలు ఎదురైనప్పటికీ, సర్పంచ్ రాజగోపాల్ రావు వెనకడుగు వేయలేదు. నిత్యం అధికారులతో చర్చిస్తూ,అడ్డంకులను అధిగమించి చాణక్య వ్యూహం తో వడ్లను మిల్లులకు తరలించడానికి కావలసిన లారీలను సమకూర్చారు. లారీల కొరత ఉన్న సమయంలో ప్రత్యామ్నాయంగా ట్రాక్టర్ల ద్వారా కూడా సంచులను వేగంగా తరలించేలా ప్రత్యేక ఏర్పాట్లు చేశారు.ఈ సీజన్‌లో అకాల వర్షాలు ముంచెత్తడం, ఎన్నో విమర్శలు, ఆరోపణలు ఎదురైనప్పటికీ వాటన్నిటినీ తట్టుకుంటూ. విమర్శకుల నోరు ముయిస్తు రైతుల సంక్షేమమే ధ్యేయంగా ఆయన ముందుకు సాగారు. తన స్పష్టమైన మార్క్ పాలనతో, విమర్శకులకు తన పనితీరుతోనే సమాధానమిస్తూ "గ్రామ చాణక్యుడు" రైతు నాయకుడు రాజగోపాల్ రావు అనిపించుకున్నారు.వడ్ల కొనుగోలు ప్రక్రియ ముగిసిన సందర్భంగా తుంగూరులో ఒక అరుదైన, అభినందనీయమైన ఘట్టం చోటుచేసుకుంది. ఎక్కడా లేని విధంగా, ధాన్యం తరలింపులో రాత్రింబవళ్లు నిరంతరం శ్రమించిన హమాలీలను కొనుగోలు కేంద్రం చివరి రోజున సర్పంచ్ రాజగోపాల్ రావు ఘనంగా సత్కరించారు. వారికి మిఠాయిలు తినిపించి, శాలువాలతో సన్మానించి కృతజ్ఞతలు తెలిపారు. హమాలీల నిరంతర సహకారం వల్లే ఇంత వేగంగా వడ్ల తరలింపు సాధ్యమైందని ఈ సందర్భంగా ఆయన కొనియాడారు. ఒక రైతు బిడ్డగా సాటి రైతులను, కష్టపడే హమాలీలను ఇంతలా గౌరవించి సన్మానించడంతో రాజగోపాల్ రావు జిల్లాలోనే ఇతర గ్రామ సర్పంచ్లకు ఆదర్శంగా నిలిచారు. తమ కష్టాన్ని గుర్తించి, ధాన్యం త్వరగా కొనుగోలు అయ్యేలా చూసిన సర్పంచ్ రాజగోపాల్ రావు నాయకత్వాన్ని గ్రామ రైతులు వేనోళ్ల పొగుడుతున్నారు. "మా గ్రామ నాయకుడు.. రైతుల సంక్షేమం కోరే రాజగోపాలుడు" అంటూ రైతులు ఆయనపై అభినందనల వర్షం కురిపించారు. ఈ కార్యక్రమంలో పిఎసిఎస్ చైర్మన్ ముప్పాల రామచంద్రారావు, ఉప సర్పంచ్ లింగన్న, కందనకుంట గ్రామ సర్పంచ్ నర్సయ్య, మరియు గ్రామ వార్డు మెంబర్లు రాజశేఖర్, తిరుపతి, లక్ష్మణ్, శ్రీనివాస్ , మహేష్, శ్రీనివాస్ గ్రామ కార్యదర్శి మల్లికార్జున్, జిపిఓ రఫిక్ , సీఈఓ తిరుపతి, దోసరపు బుచ్చన్న, కిషన్, రాజు పెద్ద సంఖ్యలో రైతులు పాల్గొన్నారు.

# ఆటో కార్మికుల సమస్యలపై ప్రభుత్వానికి వినతిపత్రం

**(దండే భూమన్న ప్రజా తీర్పు మంచిర్యాల జిల్లా ప్రతినిధి) జూన్ 11**



ఆటో కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలపై ప్రభుత్వం తక్షణమే స్పందించి పరిష్కార చర్యలు చేపట్టాలని బిఆర్‌టియు మంచిర్యాల జిల్లా అధ్యక్షుడు మహమ్మద్ హబీబ్ పాషా కోరారు. ప్రజా పాలన 99 రోజుల కార్యక్రమంలో భాగంగా ఎంఎన్ఆర్ గార్డెన్‌లో నిర్వహించిన బూత్ లెవల్ ఏజెంట్ ట్రైనింగ్ ప్రోగ్రామ్, స్కిల్ డెవలప్‌మెంట్ కార్యక్రమం మరియు యువతకు ఉపాధి అవకాశాలపై అవగాహన సదస్సులో పాల్గొన్న కార్మిక శాఖ మంత్రి వివేక్ వెంకటస్వామిను మహమ్మద్ హబీబ్ పాషా కలిసి ఆటో కార్మికుల సమస్యలను వివరించారు. ఈ సందర్భంగా ఆటో కార్మికుల పలు డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని మంత్రికి అందజేశారు. వినతిపత్రాన్ని స్వీకరించిన మంత్రి సానుకూలంగా స్పందిస్తూ ఆటో కార్మికుల సమస్యలను ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో బిఆర్‌టియు జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ రత్నం శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రైవేట్ పాఠశాలల ఫీజులపై తల్లిదండ్రుల ఆందోళన

## పెరుగుతున్న విద్యా ఖర్చులతో కుటుంబాలపై భారం

- ఫీజుల నిర్మాణంలో పారదర్శకత, సౌకర్యాల మెరుగుదలకు అధికారుల జోక్యం కోరుతున్న స్థానికులు

**భద్రాద్రి కొత్తగూడెం రూరల్, జూన్ 11(ప్రజా తీర్పు )**


నూతన విద్యా సంవత్సరం ప్రారంభమైన నేపథ్యంలో అశ్వారావుపేట మండల కేంద్రంతో పాటు పరిసర ప్రాంతాల్లోని కొన్ని ప్రైవేట్ విద్యాసంస్థల ఫీజులు, పుస్తకాలు, యూనిఫారాలు మరియు ఇతర విద్యా సంబంధిత ఖర్చులపై పలువురు తల్లిదండ్రులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించాలనే ఉద్దేశంతో ప్రైవేట్ పాఠశాలలను ఆశ్రయిస్తున్నప్పటికీ, పెరుగుతున్న ఖర్చులు కుటుంబాలపై అదనపు ఆర్థిక భారం మోపుతున్నాయని వారు పేర్కొంటున్నారు.

### విద్యా సంవత్సరం ప్రారంభంతో పెరిగిన ఖర్చులు

అడ్మిషన్ ఫీజులు, ట్యూషన్ ఫీజులు, పుస్తకాలు, నోట్‌బుక్స్, యూనిఫారాలు మరియు ఇతర విద్యా సామగ్రి కోసం గణనీయమైన మొత్తాలు ఖర్చు చేయాల్సి వస్తోందని కొందరు తల్లిదండ్రులు చెబుతున్నారు. ముఖ్యంగా చిన్న తరగతుల్లో చదువుతున్న విద్యార్థుల విషయంలో కూడా ఖర్చులు పెరుగుతున్నాయని, దీంతో మధ్యతరగతి మరియు సాధారణ కుటుంబాలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నాయని అభిప్రాయపడుతున్నారు.

### సౌకర్యాలపై మరింత దృష్టి అవసరమన్న అభిప్రాయం

ఫీజులకు అనుగుణంగా విద్యార్థులకు అందిస్తున్న సౌకర్యాల విషయంలో కూడా సంబంధిత యాజమాన్యాలు మరింత శ్రద్ధ చూపాల్సిన అవసరం ఉందని కొందరు తల్లిదండ్రులు సూచిస్తున్నారు. పరిశుభ్రమైన తరగతి గదులు, తాగునీటి వసతి, మరుగుదొడ్లు, ఆట స్థలాలు, భద్రతా ప్రమాణాలు వంటి అంశాలపై నిరంతర పర్యవేక్షణ ఉండాలని కోరుతున్నారు. విద్యార్థుల సంక్షేమం, విద్యా ప్రమాణాల పెంపు విషయంలో విద్యాసంస్థలు ప్రత్యేక చర్యలు తీసుకోవాలని అభిప్రాయపడుతున్నారు.




### ఫీజుల వివరాల్లో పారదర్శకత కోరుతున్న తల్లిదండ్రులు

విద్యాసంస్థలు ఫీజుల వివరాలను ముందుగానే స్పష్టంగా వెల్లడించాలని, ఏ అంశానికి ఎంత మొత్తాన్ని వసూలు చేస్తున్నారో తల్లిదండ్రులకు తెలియజేయాలని స్థానికులు కోరుతున్నారు. ఫీజుల నిర్మాణంలో పారదర్శకత ఉంటే తల్లిదండ్రులకు ముందస్తు ప్రణాళిక చేసుకునేందుకు అవకాశం ఉంటుందని వారు భావిస్తున్నారు.

### నిబంధనల అమలు, రవాణా సౌకర్యాలపై అభిప్రాయాలు

కొన్ని ప్రైవేట్ పాఠశాలల్లో విద్యార్థులు చదువుతున్న అదే పాఠశాల నుండి యూనిఫామ్, పుస్తకాలు తప్పనిసరిగా కొనుగోలు చేయాల్సిన పరిస్థితి ఉందని తల్లిదండ్రులు అభిప్రాయపడుతున్నారు. దీనివల్ల మార్కెట్‌లో ఇతర ప్రత్యామ్నాయాలు ఉన్నప్పటికీ ఎంపిక చేసుకునే అవకాశం లేకుండా అదనపు భారం పడుతోందని వారు చెబుతున్నారు. అలాగే, పాఠశాల బస్సులలో విద్యార్థులను సామర్థ్యానికి మించి ఎక్కిస్తున్నారనే అంశంపై కూడా కొందరు తల్లిదండ్రులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. రవాణా భద్రతా ప్రమాణాలపై సంబంధిత ఆర్టీఓ అధికారులు మరింత కఠిన నిబంధనలు అమలు చేయాలని, తరచూ తనిఖీలు నిర్వహించాలని వారు కోరుతున్నారు. విద్యార్థుల భద్రతను దృష్టిలో ఉంచుకుని రవాణా వ్యవస్థను పటిష్టం చేయాల్సిన అవసరం ఉందని అభిప్రాయపడుతున్నారు.

### అధికారుల పరిశీలనకు విజ్ఞప్తి

ప్రైవేట్ విద్యా సంస్థల్లో ఫీజుల విధానం, విద్యార్థులకు అందిస్తున్న సౌకర్యాలు, ప్రభుత్వ నిబంధనల అమలు వంటి అంశాలపై సంబంధిత అధికారులు సమీక్ష నిర్వహించాలని తల్లిదండ్రులు కోరుతున్నారు. అవసరమైతే విద్యాసంస్థలతో సమావేశాలు నిర్వహించి, తల్లిదండ్రుల అభిప్రాయాలను కూడా పరిగణనలోకి తీసుకోవాలని విజ్ఞప్తి చేస్తున్నారు.

### విద్య అందుబాటులో ఉండాలన్న ఆకాంక్ష

విద్య ప్రతి చిన్నారి హక్కు అని, ఆర్థిక పరిస్థితులతో సంబంధం లేకుండా నాణ్యమైన విద్య అందుబాటులో ఉండేలా ప్రభుత్వం, విద్యాసంస్థలు మరియు తల్లిదండ్రులు సమన్వయంతో పనిచేయాల్సిన అవసరం ఉందని స్థానికులు అభిప్రాయపడుతున్నారు. విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని ఫీజులు, సౌకర్యాలు, విద్యా ప్రమాణాల విషయంలో సమతుల్య విధానం ఉండాలని కోరుతున్నారు.



# గార్లలో వేసవి కాల టైక్వాండో కరాటే శిక్షణ శిబిరం ముగింపు

**(పగడాల రామారావు ప్రజా తీర్పు గార్ల మండల ప్రతినిధి) జూన్ 11**

గార్ల. ఆత్మరక్షణ కోసం అందరూ టైక్వాండో కరాటే విద్యలు నేర్చుకోవాలని స్థానిక మేజర్ గ్రామపంచాయతీ సర్పంచ్ బానోత్ పార్వతి హతిరామ్ నాయక్ అన్నారు,తెలంగాణ క్రీడాల విభాగం ద్వారా మహబూబాబాద్ జిల్లా డి.వై.ఎస్.ఓ.ఓ. జ్యోతి ఆదేశానుసారం స్థానికహై స్కూల్ క్రీడా ప్రాంగణంలో తైక్వాండో కరాటే మాస్టర్ గంగుల ప్రశాంత్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వేసవి కాల శిక్షణ క్రీడా శిబిరాన్ని ముగించారు ఈ కార్యక్రమానికి స్థానికమేజర్ సర్పంచ్ బానోత్ పార్వతి హతిరామ్ నాయక్, పెద్ద కిష్టాపురం సర్పంచ్ గంగావత్ రామ్ సింగ్ నాయక్ గార్ల బాలికల హైస్కూల్ ఇంచార్జ్ ప్రధానోపాధ్యాయులు మాచర్ల సుందర్ రావు డోర్నకల్ రైల్వే సీనియర్ మెడికల్ సూపర్డెంట్ సునీల్ కుమార్ ల సహకారంతో క్రీడాకారులకు బహుమతులను అందజేశారు,ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు తోడేటి శ్రీనివాస్ గార్ల కరాటే మాస్టర్ గంగుల ప్రశాంత్ గార్ల బాస్కెట్ బాల్ అసోసియేషన్ సెక్రెటరీ సూత్రపు జయశంకర్, బాస్కెట్బాల్ క్రీడాకారుడు చంద్రశేఖర్ కరాటే కోచ్ లు తాళ్లూరి రామారావు షేక్ ఏజాష్ ఏ నరేష్ ఆర్ గాబ్రియేల్ ఆల్ స్టైల్ మార్షల్ ఆర్ట్స్ క్లబ్ సభ్యులు పాల్గొన్నారు ఈ సందర్భంగా కరాటే మాస్టర్ గంగుల ప్రశాంత్ మాట్లాడుతూ ఈ కార్యక్రమానికి సహకరించిన డి వై ఎస్ ఓ జ్యోతి గార్ల ఎస్ఐ బి సాయికుమార్ డోర్నకల్ రైల్వే సీనియర్ మెడికల్ సూపర్డెంట్ డి ఎం ఓ సునీల్ కుమార్ లకు కృతజ్ఞతలు ధన్యవాదాలు తెలిపారు.

Edited Printed Published and Owned by SOYINENI MAHESH, **RNI Reg no. APTEL/2001/5268** printed at m/s Ganesh Printers Ramantapur Hyderabad, Published at m/s Bavani Publication Trust Plot No C-1/2c idl Uppal hydrabad-500039 Chieff Editor : S.Mahesh, 94946 59622, office : 8309979541, Admn office: 1-7-334 2nd floor Musherabad Hydrabad -500020